THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Eighteenth Day of the Third Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Saturday the 3rd September, 1983.

The House met at Half-past Eight of the Clock

(Mr. Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

మిష్టర్ స్పీకర్:— 658వ ప్రశ్నను [illegible] వ్యక్తి యొక్క కొశ్చన్ మీద పోస్టపోన్ చేస్తున్నాను.

Capturing of Arrack Co-operative Society belonging to Tribals in Tiryani Village, Wankidi Taluk by Non-tribals

162—

*658-Q.—Sarvasri G. Mallesh (Asifabad), B. Bupati Rao(Palair), and V. Abbaiah (Bhadrampahad):—Will the Minister for Excise be pleased to state:

(a) whether it is a fact that there is an arrack co-operative society belonging to tribals in Tiryani village of Ginnedhari circle in Wankidi taluk ;

(b) if so, the reasons for capturing the said society by the non-tribals thereby depriving of getting benefits from their society ;

(c) whether it is also a fact that 70 tribal share holders of Tiryani village of Wankidi taluk made representation to District Collector; and

(d) if so, the action taken in this regard ?

---

* An asterisk before the name indicates conformation by the member.

ఆబ్కారీ శాఖ మంత్రి (శ్రీ టి. జీవన్ రెడ్డి):—(ఎ) అవునండీ.

(బి) ఇదివానేతరుడైన అమ్మయ్య గారి కుమారుడు శ్రీ ఎ. నాగేశ్వరరావు తిర్యాని గార్ని ఆదివాసీ సాధా సహకార సంఘాన్ని నిర్వహిస్తున్నట్లు ఆదిలాబాదు ఆబ్కారీ సూపరింటెండెంటు దృష్టికి వచ్చింది.

(సి) సంఘంలో సభ్యత్వం కొరకు 70 మంది ఆదివాసులు దరఖాస్తు చేశారు.

(డి) సంఘంలో సభ్యులుగా పేర్లు నమోదు చేసుకొనటానికి (ఇ) నమూనాలో వ్యక్తిగత దరఖాస్తులు పెట్టుకోవలసిందిగా అర్జీదారులను కోరడమైంది. అర్హులైనట్లయితే దరఖాస్తు ఫారమును సభ్యులుగా తీసుకోవలసిందని సంఘం అధ్యక్షునికి సలహా ఇవ్వటం జరిగింది.

శ్రీ జి. మల్లేష్:—ఈ సొసైటీలో గిరిజనులు సభ్యత్వం కోసం దరఖాస్తు పెట్టుకున్నప్పటికి అక్కడ గిరిజనేతరులు ఎవరైతే ఆ సొసైటీని అక్రమించుకున్నారో వారు వారికి సభ్యత్వం ఇవ్వలేదు. అనాడు కాంగ్రెస్ (ఐ) ముసుగులో ఈనాడు తెలుగుదేశం పార్టీ ముసుగులో ఉన్నటువంటి గిరిజనేతరుడైన వ్యక్తి ఆ సొసైటీని నడుపుతున్నాడు ఇప్పటికైనా ఆ సొసైటీలో ఆ గిరిజనులకు సభ్యత్వం కల్పించి గిరిజనులకు సహకరించే పద్ధతిని ఈ ప్రభుత్వం చేస్తుందా?

శ్రీ టి. జీవన్ రెడ్డి:—ఇది కాంగ్రెస్—ఐ పార్టీకి కాని తెలుగు దేశం పార్టీకి కాని సంబంధించిన విషయం కాదు. ఈ 70 మంది సభ్యులు ఈ సొసైటీలో సభ్యత్వం కావాలని దరఖాస్తు చేసుకోవలసి ఉంటుంది. వారు సహకార సంఘ అధ్యక్షునికి దరఖాస్తు పెట్టిన తరువాత మెంబర్‌షిప్ ఇవ్వకపోతే సూపర్ సీడ్ చేయవలసిన పద్ధతి ఉంది. అందుకు ఆ సంఘ అధ్యక్షుని దరఖాస్తు చేసుకోమని కోరడం జరిగింది ఆ సొసైటీకి కూడా డైరక్షను ఇవ్వడం జరిగింది. వారిని సభ్యులుగా చేర్చుకోవాలని, వారికి తప్పకుండా సంఘంలో సభ్యత్వం కల్పించడం కోసం ఈ ప్రభుత్వం తగుచర్యలు తీసుకొంటుందని మనవిచేస్తున్నాము. ఈ సహకార సంఘాన్ని ఎవరైతే నాగేశ్వరరావు గారు అక్రమంగా స్వాధీనం చేసుకొని నడుపుతున్నారని ప్రభుత్వం దృష్టికి వచ్చిందో అప్పుడు వెంటనే వానిని సూపర్ సెషన్‌కు తగు నోటీసు జారీచేసి వానిని కాన్సిల్ చేయడం జరిగింది. సొసైటీలో ఉన్నటువంటి సభ్యులు అమాయకులు కనుక హైకోర్టుకుపోయి రిట్ పిటీషన్ దాఖలుచేసి స్టే తీసుకోవడం జరిగింది. మళ్ళీ హైకోర్టు డైరక్షను ప్రకారము రీఎంక్వయిరీ చేయిస్తే మళ్ళీ అది బోగస్ సొసైటీ అని తేలింది. వానిని ఏ విధంగా సక్రమంగా నడపడానికి చర్యలు తీసుకోవాలో అవి తీసుకోవడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. వి. రెడ్డయ్య (వుయ్యూరు):—కో ఆపరేటివ్ సొసైటీలు ఏవైతే ఉన్నాయో వాటిలో వారిని రిజిస్ట్రేషను చేస్తున్నారు, బాగానే ఉంది. ఆ గ్రామంలో ఉన్నటువంటి పెద్దరైతు కాని ఫార్వర్డు కులం కాని గిరిజనులను పెర్సిడెంటుగా పెట్టుకొని బోగస్ మెంబర్సును పెట్టుకొని మిగిలినవారు ఎవరైనా అప్లికేషను పెడితే రిజక్టు చేస్తున్నారు. సూపరింటెండెంటు డైరక్షను ఇచ్చినా

రిటరన్ చేస్తున్నాము. లాలో కొంచెము లీకేజెస్ ఉంది. ఎప్పుడైనా ఒకవ్యక్తి అప్లికేషను పెడతే ఇన్వెస్టిగేట్ చేసుకోవాలి. లేకపోతే సూపరింటెండెంటుకు గాని కమీషనరుకు గాని వచ్చి ఇచ్చి దానిని రద్దుచేసి సూపరింటెండెంటు కంట్రోలులో ఉంది అందరికీ సభ్యత్వం ఇచ్చే విధంగా రూల్సు తీసుకొని వస్తారా? ఉయ్యూరు సర్కిలులో చాగంటిపాడు అనే గ్రామం ఉంది. అక్కడ రెండు బ్రాంచీలు ఉన్నాయి. నేను గత 6 మాసాల నుంచి సూపరింటెండెంటు దగ్గరకు కమీషనరుగారి దగ్గరకు తిరుగుతూనే ఉన్నాను, వారు డైరక్షను ఇస్తూనే ఉన్నారు. వారు ఆర్డర్సు కత్తులతో సరుక్కున్నారు. అయినా దానిని సూపర్ సీడ్ చేయడం లేదు, కోఆపరేటివ్ ఇన్స్పెక్టరు దానికి డైరక్షను ఇవ్వడం లేదు. అటువంటి పరిస్థితి గమనిస్తే ఉంది. దానిని ఋణంగా ఆలోచించి పరిష్కార మార్గం కనుక్కుంటారా?

శ్రీ టి. జీవన్‌రెడ్డి:—సభ్యత్వం వి యం కోఆపరేటివ్ యాక్టుకు సంబంధించినది దానిని గురించి తప్పకుండా పరిశీలన చేయాలని కోఆపరేటివ్ అధికారులకు మనవిచేస్తాను.

శ్రీ ఎన్. వెంకట్రావు:—ఇది గిరిజన కోఆపరేటివ్ సొసైటీ. మంత్రిగారి సమాధానాన్ని బట్టి సాంబశివరావుగారు గిరిజనేతరుడని తెలుస్తున్నది. దీనికి ఆయన ఎట్లాగ వచ్చాడు? ఎవరైనా సూపర్ సీడ్ చేసారని చెప్పారు. ఆయన అప్పుడుడు కావడాని పైనుక అధికారుల అదృష్టవశాత్తు ఉండే ఉంటుంది లేకపోతే పీ పైలాస్ ప్రకారం గిరిజనేతరుడు అందులోకి రావడానికి వీలులేదు. ఆయన వచ్చాడు, ప్రసిడెంటు చేసాడు, రెండు సార్లు సూపర్ సీడ్ చేసారు. అసలు ఆ అధికారులను ఎవరు, వారిమీద చర్యతీసుకున్నాం?

శ్రీ టి. జీవన్ రెడ్డి:—సాంబశివరావుగారు అధికారయుతంగా అందులో సభ్యుడు కాదు, అధ్యక్షుడు కాదు. అది ట్రస్టీలు పేరుమీద ఉంటుంది. ఆ సంఘంలో ట్రస్టీలు సభ్యులుగా ఉంటారు. అధ్యక్షుడు గిరిజనుడి పేరే ఉంటుంది. కాని ఆ ట్రస్టీలు సభ్యులను, అధ్యక్షుడిని లోబరుచుకొని వారికి చిన్న మొత్తంలో డబ్బులు చెల్లించి పాలన నడుపుతున్నట్లు అధికారులు పోయి నప్పుడు చూపిస్తూ వస్తున్నారు. రికార్డులు చూస్తే ట్రస్టీలే నడుపుతున్నట్లు ఉంటుంది. కాని వాస్తవంగా వేరేవారు ఆక్రమించుకొని నడపడం జరుగుతున్నది.

Increase of Annual Income on Excise

163—

*1000-Q—Sri Vasanta Nageswara Rao (Nandigam) :—Will the Minister for Excise be pleased to state:

(a) whether there is any proposal before the Government to increase the annual income on Excise ;

(b) if so, the methods that will be adopted by the Government to increase the same; and

(c) the Excise of additional amount that is excepted to the Government ?

(శ్రీ) టి. జీవన్ రెడ్డి:—(ఎ) (బి) ఆబ్కారి ఆదాయంలో ఆబ్కారి సుంకం చెట్టువన్ను, లైసెన్సు రుసుం దుకాణాల వేలంపై అద్దెలు, చెట్టు గుజమానుల అద్దె మొదలైనటువంటి అనేక అంశాలు చేరి ఉంటాయి. వాటి పెరుగుదల మంజూరు చేసిన లైసెన్సుల సంఖ్య వేలంపాటలు, గీసే చెట్ల సంఖ్య, ఆల్కాహాలు విక్రయం మొదలగు నటువంటి అనేక విషయలపై ఆధారపడి ఉంటుంది.

(సి) అంచనా వేసిన అసనపు ఆదాయం రూపాయలు రు. 100 కోట్లు ఉంటుంది. కల్లు పాటలలో ఎంత అధికంగా వచ్చింది.

(శ్రీ) వి. నాగేశ్వర రావు:—అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు సమాధానం చెబుతూ వివిధ రకాలైన విషయాలపైనా ఆధారపడి ఉంటుందని చెప్పారు. గత సంవత్సరం వచ్చిన ఆదాయమెంత? ఈ సంవత్సరం మీరు 100 కోట్ల ఆదాయం వస్తుందని అంటున్నారు, ఈ 100 కోట్లు కలిపితే మొత్తం వచ్చే ఆదాయం ఎంత? ఎక్కువ ఆదాయం వస్తుందని దేని మీద అయితే సేల్స్ టాక్సు వేస్తున్నారో అది అధిక భారమై అది కొనడం మానేసి ఇలిసిట్ లిక్కర్ కు అలవాటు పడి వచ్చే ఆదాయం తగ్గే ప్రమాదాన్ని ప్రభుత్వం గుర్తించిందా?

(శ్రీ) టి. జీవన్ రెడ్డి: గత సంవత్సరం వచ్చిన అసనపు ఆదాయం 45 కోట్లు. గత సంవత్సరంలో వచ్చిన మొత్తం ఆదాయం 235 కోట్ల 47 లక్షలు. ఈ సంవత్సరం ఎక్స్పెక్టెడ్ టోటల్ ఎక్సయిజు రెవిన్యూ 285 కోట్ల 32 లక్షలు. ఈ సేల్స్ టాక్సు పెంచడమనేది ఏదైతే ఉందో అది కమర్షియల్ టాక్సు వారికి సంబంధించిన విషయం. దీనిపైన ఎక్సయిజు రూపేణా ఎటువంటి అదనపు భారం వేయలేదని మనవి చేస్తున్నాను.

(శ్రీ) వి. నాగేశ్వర రావు:—మద్యం అమ్మకాలపై సేల్స్ టాక్సు ఏదైతే పెంచారో అప్పటి నుంచి దానిపైన వచ్చేటటువంటి నెలవారి ఆదాయంలో తగ్గినట్లు గత 2, 3 మాసాలుగా ఈ శాఖ గమనించిందా? ఇప్పటికే రాష్ట్రంలో సారా పాటలు ఎక్కువ అయినాయి. సారా పాటలలో ఎంత అధికంగా వచ్చింది? కల్లు పాటలలో ఎంత అధికంగా వచ్చింది?

(శ్రీ) టి. జీవన్ రెడ్డి:— ఇంకా పాటలు పూర్తి కాలేదు, మధ్యలో ఉన్నాయి. పాటలు పూర్తి అయిన తరువాత ఎంత ఆదాయం వచ్చిందో తప్పకుండా తెలియజేయడం జరుగుతుంది. ఇంతకు ముందు ఈ సేల్స్ టాక్సు మొదటి పాయింటు మీద వేయడం జరుగుతూ ఉండేది. డిస్టిల్లరీస్ పాయింట్ లో వేయడం వల్ల డిస్టిలరీస్ వారు ఫస్టు పాయింటులో దానికి తక్కువ ధర చూపించి సెకండు పాయింటులో వారిది సిస్టర్ కన్సర్నకు రెండుగా హోల్ సేల్ పెట్టి కేసుకు 800, 400 రూపాయలు పెంచి సేల్స్ టాక్సు ఎవేడ్ చేయడానికి అవకాశం తీసుకొని ఆ విధంగా చేస్తున్నారు. ఆ విధంగా చేయడానికి వీలులేకుండా మల్టిపుల్ పాయింటు సిస్టమ్ అని పెట్టాము. ఫస్టు పాయింటు టు హోల్ సేల్ పాయింటు—ప్రతి పాయింటులో ఈ విధంగా సేల్స్ టాక్సు కట్టడానికి చేశాము. ఇంతకు ముందు కట్టిన పన్నులో ఎంత సేల్స్ టాక్సు కడతారో దానిని తీసివేసి పెంచిన మొత్తానికి సేల్స్ టాక్సు

విధించడం జరుగుతున్నది. ఈ సారి గవర్నమెంటు మల్టిపుల్ పాయింటు నిష్టమును ఇంట్రొడ్యూస్ చేయడం జరిగింది. ఇంతకు ముందు పన్ను ఎగవేత దారులు ఎవరైతే ఉన్నారో వారికి నష్టం, కాని నిజంగా పన్ను కట్టేవారికి ఎటువంటి నష్టం లేదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నాగార్జునసాగర్):—మినిష్టరుగారు ఈ చెట్లమీద అటువంటి వారి మీద పన్ను వేస్తాము ఆనేటటువంటి అర్థము వచ్చేటట్లుగా చెప్పారు. అసలు గీత కార్మికులకు ఇచ్చిన హామీతో తాడి చెట్ల మీద అసొసైటీల మీద టి.ఎక్స్. టిల మీద ఎలాంటి పన్ను వేయబోమని గత సంవత్సరం కంసే అని చెప్పారు. అసలు ఆ హామీ అంతా పోయింది?

శ్రీ టి. జీవన్ రెడ్డి :—అధ్యక్షా, నేను ఇప్పుడు కూడా చెట్లపై పన్ను వేయడం జరగుతుందని మనవి చేయలేదు. అధికాయం అనేది ఏదైతే ఉన్నదో చెట్టుకి వచ్చే పన్ను పై అధికారం ఉంటుంది అని మనవి చేయడం జరిగింది. గౌరవ సభ్యులు రాఘవరెడ్డిగారికి కూడా తెలుసు. చెట్టుపై కూడా తాటి చెట్టుకి 10రూపాలు. ఈతచెట్టుకి 5రూ పాయలు చొప్పున వాళ్ళు పన్ను కట్టవలసిఉంటుంది. దాన్నిఇమ చేసుకోవడమే, దానిని ఉంచులో చేకూర్చడం జరిగిందని మనవిచేస్తున్నాను. పన్నును గాని దేనిని గాని వేయడం అనేది జరగదని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపల్లి):—అధ్యక్షా, ఈ సారా ఎక్సయిజు మీద వంద కోట్లు వెయ్యడానికి అని చెప్పి మంత్రివర్యులు అంటున్నారు. ఈ సారా పాటలు డిస్టిలిక్టువైజు గ్రూపు వైజు, జరుగుతున్నాయి. ప్రభుత్వం దృష్టిలో వీటిని చీల్చి ఏజెన్సీ వైజు ఫిక్చ్డ్ వైజు పెట్టే యోచన ఏమైనా ఉందా? రెండవది, కల్లు గీత దుకాణాలు ప్రభుత్వం యొక్క పాలసీ ప్రకారం ఏజెన్సీ వైజు స్టిప్లేటప్ చేయడం జరిగింది. కాని ప్లిప్లేట్ చేయడంలో పేరెంటు షాపుకి ఏ రెంటల్ అయితే ఉందో అప్పుడు విడదీసిన గ్రామాలకు కూడా ప్రతి గ్రామానికి అదే రెంటల్ ఫిక్స్ చేశారు. దాని మూలాన ఈ కల్లు గీత సంఘము వాళ్ళు మేము అంత ఇచ్చుకోలేము అని డిపార్టుమెంటుకి రిప్రజెంటేషను ఇస్తే, మీరు కనుక అంగీకరించకపోతే మేము కేన్సిల్ చేసి పబ్లిక్ ఆక్షను చేస్తామని చెప్పి వారిని బెదిరిస్తున్నారు. దీనిని గురించి ప్రభుత్వం ఏమైనా యోచిస్తుందా?

శ్రీ టి. జీవన్ రెడ్డి :—అధ్యక్షా, సారా దుకాణం వేలంలో ఇదివరకే ఉన్న పద్ధతి ప్రకారంగా షెడ్యూలు ఎ-లో చిన్న గ్రామాలను పెట్టి ఆక్షను పెట్టి ఆక్షను చేయడం జరుగుతుంది, షెడ్యూలు బి-లో మొదట అన్ని గ్రామాలను కలిపి తాలూకా వారీగా ఆక్షను పెట్టడం జరుగుతుంది. అప్పుడు ఈ షెడ్యూలు ఎ లో పెట్టినటువంటి గ్రామాలు మొత్తం ని ఏవరేజిని కలిపి షెడ్యూలు బి. ని కలిపి వీది ఎక్కువ వస్తుందో దానిని వాళ్లకి ఈ పాట అధికంగా పెట్టారు అని చెప్పి వారికి అక్కడ దుకాణం ఇవ్వడం జరుగుతుంది. ఇది వరకు ఉన్న పద్ధతిలో కూడా గ్రామాల వారి ఎక్కువ పాడతారో వాళ్ళకి ఉండేటటువంటి అవకాశం ఉన్నది, గౌరవ సభ్యులు ఇంతో సూచన చేశారు. గ్రామాలను విడదీసి చేసినప్పుడు సొసైటీల లోపల దానిపై వచ్చేటటువంటి రెంటల్ ను డివైడు చేసి

అన్ని దుకాణాలకు పంచడం జరుగుతుంది ఇంకవేళ ఎక్కడైనా పొరబాట్లు జరిగి అదే మొత్తాన్ని అదే దుకాణంలో మళ్ళీ అంతా వేసుకొచ్చుకున్నట్లయితే దానిని సరిదిద్దడానికి కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. పి. రెడ్డయ్య:—ఇప్పుడు మెయిన్ సోర్సు ఆఫ్ ఇన్ కం పరక్ ఆక్షన్సు అని చెబుతున్నారు. పరక్ కాస్టు ఆఫ్ ప్రొడక్షను ఎంత? లీటరుకి, కాంట్రాక్టరు ఎంతకి పాయిస్తున్నాడు? కాంట్రాక్టరు ఎంతకి అమ్ముతున్నాడు? ఆ అమ్మే దాని మీద ప్రభుత్వానికి కంట్రోలు ఏమైనా ఉందా? వీరందరు కలిసి, ఇప్పుడు రు. 3౮0 కోట్లు తయారికి వస్తుంది, తరువాత పరక్ కంట్రాక్టు ఎట్ ది సెల్లింగు ఎండు అప్పుడు ఎంత అవుతుంది, దీని మీద కంట్రోలు లేకపోతే ఎంతైనా దోచుకుంటానికి ఈ ప్రభుత్వం అవకాశం ఇస్తుందా? లేకపోతే ఏదైనా వేరే మార్గం ఉందా? అసలు ఫుడ్ అంతా కూడా ఏదో కొన్ని కులాలుగా విభజించి వృత్తులుగా ఇచ్చేశారు ఇముపంటి వ్యాపారాలు. ఆ వ్యాపారాలు కూడా ఈ వృత్తులుగానే ప్రతిపాదిస్తూ ఉన్నప్పుడు ఈ ప్రభుత్వం లాభదాయకం అని లాగేస్తుంటే వారి పరిస్థితి ఏమిటి? వృత్తులు కూడా లాగేటటువంటి ప్రభుత్వం యొక్క ఉద్దేశము ఏమిటి? దీనిని ఏమైనా పునరాలోచించి వారికే ఇస్తారా?

శ్రీ టి. జీవక్ రెడ్డి:—అధ్యక్షా, సారా అమ్మకం అనేది పర్మిట్‌గా మాత్రం ఎప్పుడూ లేదు. మొదటి నుంచి కూడా వేలము వేసిన తరువాత ఎవరు అధికంగా పాడుతుంటే వారికి ఇవ్వడం జరుగుతుంది. ఈ లాస్టు పేజ్ పాయింటు ఏదైతే ఉందో ప్రభుత్వ కంట్రోలు అనే విషయం మొదటి నుంచి కూడా ఎవరైతే అధికంగా పాడకారో వాళ్ళ ఇష్టము ఉన్నట్లుగా వాళ్ళే తరువాత విక్రయించుకోవడానికి అధికారం వారికి ఉంటుంది. అప్పుడే వాళ్ళు పాడేటటువంటి అవకాశం ఉంటుంది కాబట్టి వాళ్లు పాడడం జరుగుతుంది. అందువల్ల దీనిని ప్రభుత్వ కంట్రోలు లాస్టు పాయింటు అనేది ఏదైతే ఉందో చాలా ఇవ్వటి పరిస్థితులలో మనము చేయలేము అని మనవి చేస్తున్నాను. బోతే పరక్ మినిమమ్ గ్యారంటీ కోటా అని చెప్పి ప్రభుత్వం ఫిక్సు చేస్తుంది. ఆ మినిమమ్ గ్యారంటీ కోటాని ఫిక్సు చేసినప్పుడు దానిపై ఎంత డ్యూటీ వస్తుందో అది మాకు ఎక్కువుంటు ఉంటుంది. అదే మినిమమ్ గ్యారంటీ కోట పాటదారు తప్పకుండా లిఫ్టు చేయవలసి ఉంటుంది. అది సరిపోని పరిస్థితి లోపల అతను ఎడిషనల్ క్వాంటిటీని కొరకు అతను మళ్లీ దరఖాస్తు చేసుకుంటే అతనికి ఇవ్వడం జరుగుతుంది. ఇక కల్లు దుకాణాల గురించి గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఎక్సైజు గ్రేడు వన్ ఇంటు మున్సిపాలిటీస్ తప్పితే ఎక్కడా కూడా ఈ ప్రభుత్వం నాన్ టేలను స్వాధీనపరచుకోడానికి ప్రయత్నం చేయలేదు. చేయడం లేదు అని చెప్పి నేను మనవిచేస్తున్నాను. గ్రేడు వన్ ఇంటు మున్సిపాలిటీస్ లోపల కూడా ఇంత ప్రీతము కూడా ఇది లేకుండా. ఆక్షన్ పద్ధతి ఉండే. ఎక్సైజు ఓన్లీ ౬ శాతమువరకు ఎక్సపర్ మెంటల్ బేసిస్ మీద ఇవ్వడం జరిగింది. అదికూడా సక్సెస్‌ఫుల్ కాలేదు అనే ఉద్దేశ్యంతో ఆ ౬ దుకాణాలను కూడా స్వాధీన పరచుకొని ఆక్షన్ పెట్టడానికి ప్రభుత్వం నిర్ణయించిందని మనవిచేస్తున్నాను.

శ్రీ [illegible] (చంద్రగిరి) :—అధ్యక్షా, రాష్ట్రంలో ఉన్నటు వంటి ఆర్ట్స్ [illegible] ప్రమోట్ చేయడానికి అవకాశం ఉన్న ఇల్లీల్ గా ఉంది [illegible] అనేటటువంటిది వాస్తవం ఉంది. [illegible] ఏమైనా ప్రపోజల్స్ పంపించారా? ఒకవేళ తీసుకుని ఉన్నట్లయితే [illegible] ప్రతిపాదన ఉండబట్టే ఉంటున్నది అని అనుకుంటున్నాము. ఒకవేళ ఉన్నట్లయితే అటువంటి అవకాశాలను ఏమైనా చర్య తీసుకుని ఆదాయాన్ని పెంచడానికి ప్రయత్నం చేస్తున్నారా?

శ్రీ టి. జీవన్‌రెడ్డి :—అధ్యక్షా, కొన్ని ప్రదేశాలు లోపల లైసెన్సుడు ఫొటోస్ తీయడానికి అవ్ లైసెన్సుడు కొన్ని పాయింట్లు పెట్టడం జరుగుతుంది, ప్రజలకు ఇబ్బంది కలగకుండా. అటువంటి పరిస్థితులు ఆర్కియాలజీ అధికారులు కానివ్వండి పోలీసు అధికారులు కానివ్వండి అప్పటికప్పుడు [illegible] ఇవ్వడం కూడా చాలా వరకు తీసివేసినప్పటికి కూడా మళ్ళీ దినాలలో తీసుకునచ్చి పెట్టడం జరుగుతుంది. అయినప్పటికీ కూడా వాటిని కంట్రోలు చేయడానికి [illegible] ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది అని చెప్పి మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. మహ్మద్ మోహన్ (సిద్ధిపేట) :—అధ్యక్షా, మీరు ఫస్టు సెకండు గ్రేడు మున్సిపాలిటీల విషయం లో లివింగ్ కన్వెన్సీస్ లేకుండా మీరు వాటిని కేన్సిల్ చేయడం జరిగింది అని చెప్పారు. మీ దగ్గర అటువంటి [illegible] ఉందా? మునిసిపాలిటీలో వాళ్ళు పంపించి ఉన్నారా? వాళ్ళు పంపించి మీరు [illegible] చేసినారా? అటువంటి రిపోర్టు [illegible] ఉంటే సభకు సమర్పించగలరా?

శ్రీ టి. జీవన్‌రెడ్డి :—తప్పకుండా అధ్యక్షా. ఉదాహరణగా కర్నూలు నాన్‌టెటి గురించి కూడా ఎంక్వయిరీ [illegible] జరిగింది. వాటిపై ఎన్నో కంప్లయింట్స్ రావడం జరిగింది. సొంతటి పరిపాలనగా జరగడంలేదని. అదే ప్రకారంగా మిగతా సొసైటీస్ కూడా కొన్ని కంప్లయింట్స్ రావడం జరిగింది. అప్పుడే అటువంటి నిర్ణయం తీసుకోవడం జరిగింది అని చెప్పి మనవి చేస్తున్నాను.

DEVELOPMENT OF HORSLI HILLS AND ARAKU VALLEY AS INTERNATIONAL TOURIST CENTRES

164—

*1394 Q. Sri G. Madda Kishtappa and Sri Ilia (Paderu) :—Will the Minister for Tourism be pleased to state :

(a) whether it is a fact that in Chittoor district Horsli Hills and Araku Valley in Srikakulam district can be developed as International Tourist Centres,

(b) if so, the steps taken by the Government to improve them; and

(c) whether the Central Government is giving any financial help to these centres to develop them as Tourist Centres?

శ్రీ మహమ్మద్ షకీర్:— (ఎ) చిత్తూరు జిల్లాలోని హార్సిలీహిల్సును హిల్‌స్టేషనుగా అభివృద్ధి చేయవచ్చును లేదా హిల్ స్టేషను మాత్రమే అయినందున అంతర్జాతీయ వాణిజ్యానికి వుపకరిం.

విశాఖపట్టణం జిల్లాలోని అరకూ లోయలు అనేక సుందరమైన పరిసరాల మధ్య రంగు రంగుల ఉడుపులు ధరించే ఆదివాసి ప్రజల మధ్య ఆహ్లాదకరమైన వాతావరణంలో నెలకొని వున్నందున దానిని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయవచ్చును.

(బి) హార్సిలీ హిల్సులోని సర్క్యూట్ హౌసు, ఇతర భవనాలను కలెక్టరు ఆఫీసు నుండి పర్యాటక శాఖ వేసుకొని ఇటీవల టూరిస్టు గెస్టు హౌసుల క్రింద మార్చింది.

పర్యాటకుల సౌకర్యార్థం ఒక్కొండు మూడు గల ఒక పర్యాటక విశ్రాంతి గృహాన్ని అరకులో నిర్మించారు.

(సి) ఈ రెండు స్థలాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయటానికి కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఆర్థిక సహాయం ఏమి చేయలేదు.

శ్రీ ఎం. కిషన్ రావు (సికింద్రాబాదు):—అధ్యక్షా, ఈ హార్సిలీ హిల్సు అనేటటువంటిది మన రాష్ట్రంలో ప్రత్యేకంగా చల్లదనం కలిగి ఉండటం వల్ల చలికాలంలో ఉపయోగించుకోవడానికి ఇది ఒకటే స్థలం. దీనిని అభివృద్ధిచేయడానికి ఇంతవరకూ మీరు ఎలాంటి చర్యలు తీసుకోలేదని మనవి చేస్తున్నాను. ఒక్కడ ఉండేటువంటి స్థలాన్ని అంతా కూడా ఆక్రమించుకొని నాగార్జున రెడ్డిగారు అనే వారు అక్కడ ఒక స్కూలు పెట్టి దానిని అంతా ఆక్రమణ చేసేటటువంటి పరిస్థితి కూడా వుంది. అలాంటి కంప్లయింట్సు మాకు వచ్చినాయి. తరువాత ఫారెస్టు కొంత స్థలాన్ని కొని అక్కడ ఎకోపార్కు చేయటానికి కొన్ని సంవత్సరాల క్రితం కృషిచేశారు. కాని అక్కడ హోటల్సు గాని మిగతా వినోదకార్యక్రమాలకు సంబంధించినటువంటి ఎలాంటి వసతులు లేకపోవడం వల్ల వాళ్ళందరు విరమించుకున్నట్లు అక్కడ అర్థము అయింది. కాబట్టి దయచేసి దీన్ని పరిశీలించి నటువంటి దశలో అభివృద్ధిచేయడానికి ఎలాంటి ప్రతిపాదనలు ఈ ప్రభుత్వం ముందు ఉన్నాయి? తరువాత ఈ ఎన్‌క్రోచ్ చేసినటువంటి లాండును, మళ్ళీ తీసుకోడానికి ఏమైనా ప్రయత్నాలు చేస్తున్నారా? అక్కడ హోటల్సు గాని లేకపోతే ఇంకా ఏదైనా అభివృద్ధి కరమైన చిన్న పాటి గేమ్సు గాని ఏమీ లేనటువంటి పరిస్థితి ఉంది. ఎవరైనా వీకెండ్‌లో అక్కడికి పోతే ఉత్తి అడవులలోనికి పోయినట్లు మళ్ళీ తిరిగి వచ్చినటువంటి పరిస్థితి ఉంది. కాబట్టి దీని మీద ప్రభుత్వము అలోచన ఏమిటి?

శ్రీ మహమ్మద్ షకీర్:— అధ్యక్షా, ఇప్పటికే దీనిని ఇంప్రూవ్ చేశాము. అక్కడ హోటల్సు ముందు ఉండేవి. కాని ప్రస్తుతం లేవు హోటలువాళ్ళు హోటలు మూసివేసినారు. వేరే ప్రయివేటు వాళ్ళు ఎవరైనా హోటలు ఓపన్ చేసే దానికి వస్తే తప్పకుండా వాళ్ళకి పర్మిషన్ ఇచ్చేదానికి బిల్డింగులు వున్నాయి.

అక్కడ టీచర్స్ స్కూలు ఓపెన్ చేశారు. వారు ప్రభుత్వ స్థలం కొనుక్కున్నారు వారు ఆక్రమించినది ఏమీ లేదు. డబ్బు పరిస్థితి ఇంప్రూవ్ అయితే అక్కడ వీడియోస్ కూడా పెట్టాలని ప్రభుత్వ ఆలోచన ఉంది. అది త్వరలోనే చేస్తామని మనవి చేస్తున్నాము.

శ్రీ కళావెంకటరావు (పుసుకూరు) :—అధ్యక్షా, అరకు లోయలో కేంద్రప్రభుత్వము గార్డెంటు యున్నప్పటికి కూడా ప్రత్యేకమైన చర్యలు తీసుకొని స్టేటు గవర్నమెంటు అయినా డెవలప్ చేస్తుందా? అక్కడ ఏదైనా హోటలుగాని ఇతర చిన్న చిన్న గేమ్స్‌గాని ఇప్పుడు కృష్ణారావు గారు అడిగిన లాంటిది అరకు లోయలో కూడా అభివృద్ధి చేస్తారా, లేదా అని తమ ద్వారా మినిష్టరుగారిని అడుగుతున్నాను.

శ్రీ మహమ్మద్ షకీర్ :—తప్పకుండా పరిశీలిస్తాము.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— అధ్యక్షా, మన రాష్ట్రం మొత్తంలో హార్సిలిహిల్స్, అరకు లోయ చాలా ఇంపార్టెంటు అయినటువంటి పర్యాటన వినోద విహార యాత్రలకు సంబధించి వేసవి విడుదులకి ఉపయోగించేటటువంటిది వాస్తవంగా చూసుకుంటే ఇతర రాష్ట్రాలలో ఇట్లాంటివి ఉంటే ఇంకా సుందర నందన వనాలుగా తీర్చి దిద్దేవారేమో. అసలు మొత్తము మీ టూరిజం డిపార్టుమెంటుకి ఈ సంవత్సరం కేటాయింపులు ఎంత? వీటిలో ఈ రెండింటికి ప్రభుత్వం ఎంత కేటాయిస్తున్నారు? అసలు వీసం అరకు లోయకి పోతే హోటలు లేదు అధ్యక్షా. ఎవరో ఒక ప్రయివేటు యజమాని ఒక పాక క్రింద వెడతాడు తప్పితే అక్కడికి వెడదామని ఎంతో ఆశతో అక్కడికి వెడితే అక్కడ ఏమీ ఉండదు. భోజనం కూడా ఉండదు. కనీస అవసరాలు అయినా తీర్చడానికి మీరు ఈ సంవత్సరం అరకు లోయ మీద, హార్సిలీ హిల్సు మీద ఎంత ఖర్చు పెట్టడానికి ఈ సంవత్సరం నిర్దేశించబడ్డది, అసలు మొత్తం ఈ శాఖ బడ్జెట్ ఎంత, అందులో ఈ రెండింటికి ఎంత ఖర్చు పెడుతున్నారు?

శ్రీ మహమ్మద్ షకీర్ :—అధ్యక్షా, ఇన్‌ఫర్మేషను లేదు. సెపరేటు క్వశ్చన్ వేస్తే తప్పకుండా జవాబు చెబుతాను.

Sri E. Vasudeva Rao (Visakhapatnam) :— The Tourist Guest House at Araku Valley is in a very bad condition. Whether has it come to the notice of the Government and if so, what action is taken by the Government?

శ్రీ మహమ్మద్ షకీర్ :—అటువంటిది ఏమీ రాలేదు అధ్యక్షా? వారు తెలిపితే దానిపై తప్పకుండా చర్య తీసుకుంటాను.

శ్రీ టి. ఎన్. శ్రీనివాసరెడ్డి (తంబళ్ళపల్లి) :—ఆ హార్సిలీ కొండపైన నీటి వసతులు మెరుగుపరచేందుకు ప్రభుత్వం ఏమైనా చర్య తీసుకుంటుందా?

(శ్రీ మహమ్మద్ షకీర్ :—అధ్యక్షా, ఆర్. అండ్ బి. వారు నీరు సప్లయి చేస్తారు. అది మా డిపార్టుమెంటుకు ఏమీ సంబంధం లేదు. వాళ్ళకి మేము లెటరు వ్రాస్తాము. ఆర్. అండ్ బి. డిపార్టుమెంటువారు తప్పకుండా చర్య తీసుకుంటారు.

Including of Gold Covering Industry in the List of Cottage Industries

165—

*960 Q.—Sri S. Santosh Reddy (Armoor):— Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that thousands of men, women and children in Bandar and Chilakalapudi of Krishna district are engaged in the work of Gold covering industry, which is a cottage industry;

(b) whether there is any scheme before the Government to include it in the list of cottage industries and to provide additional facilities so as to encourage the above industry ;

(c) whether there is any scheme with the Government to provide Foreign market to the same and thereby earn Foreign exchange; and

(d) if so, the steps taken by the Government thereon?

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. టి. రామారావు) :— (ఎ) అవునండీ. ఈ వృత్తిలో సుమారు 5,000 మంది పనివారలు వున్నట్లు అంచనా.

(బి) గోల్డుకవరింగు పరిశ్రమను ఇదివరకే కుటీరపరిశ్రమగా పరిగణించడం జరిగింది.

(సి) లేదండీ.

(డి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(శ్రీ వసంత వాగేశ్వరరావు :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ ఒక 5 వేల మంది ఈ గోల్డు కవరింగు మీద ఆధారపడి ఉన్నారని అన్నారు. కృష్ణ జిల్లా బందరులో ఉన్న చిలకలపూడిలో ఇది ప్రధాన కేంద్రము. ఇది భారతదేశం మొత్తంలో అన్ని ముఖ్య పట్టణాలలో పిల్లల బ్రాంచి ఆఫీసులు పెట్టి అమ్ముతూ ఉన్నారు. దీనికి సంబంధించి రెండు ప్రధానమైనటువంటి సమస్యలు చాల ముఖ్యమైనటువంటివి. ఇది వందలాది సంవత్సరాలుగా ఈ వృత్తి మీద ఆధారపడుతున్నటువంటి వారికి ఇటీవల బంగారు నియంత్రణ పెట్టిన తరువాత ఓపెన్ మార్కెట్‌లో బంగారము కొనుక్కోవడము కష్టమయింది. ఈవేళ బంగారము లేని పరిస్థితులలో పిల్లు పడైనా చేస్తు ఉంటే పిల్ల మీద హెరాస్‌మెంటులు, దాడులు జరుగుతూ ఉన్నాయి. ఈ వేళ బంగారు నియంత్రణ పచ్చిన ఫలితంగా వీరి మీద హెరాస్‌మెంటులు జరుగుతూ ఉన్నాయి. కనుక పిల్లకు రుణ కలిగించడానికి రిజర్వుబ్యాంకు ద్వారా

కొంత గోల్డు వారికి ఎలాట్ చేయించే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? అదే రకంగా ఒక వేళ బంగారము దుర్వినియోగము చేస్తారు అనుకుంటే స్థానికి స్టేటు బ్యాంకు లోనో ఇతర బ్యాంకులోనో గోల్డు రిజర్వు చేయించి వాళ్లు చేసేటటువంటి పనిని బట్టి వాళ్లకి మంత్లీగా ఎలాట్‌మెంటు, కోటాను ఏమైనా విడుదల చేయించి వాళ్లకు రక్షణ, వాళ్లు జీవనోపాధిలేకుండా ఉండటం జరగకుండా చూసేటటువంటి ఆలోచన, చర్య ఈ ప్రభుత్వమైనా చేస్తు ఉందా?

శ్రీ ఎన్.టి. రామారావు :—అధ్యక్షా, ఈ పరిశ్రమ విషయంలో ప్రత్యేకంగా శ్రద్ధ వహించవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రభుత్వం భావించింది. ఎప్పుడో 1980 వ సంవత్సరంలో ప్రత్యేకంగా ఒకలక్ష బిల్డింగు నిర్మాణానికి ఒక లక్ష ఎనభై వేలు యంత్రాలు ఖరీదు చేయడానికి ఏర్పాటు ప్రభుత్వం చేసినప్పుడు ఇంతవరకు దీని విషయంలో పరిపూర్ణమైనటువంటి అభివృద్ధికరమైన కార్యక్రమం ఏమి జరగలేదని విచారణవల్ల తేలింది. కాబట్టి వెంటనే దీని విషయంలో సదుపాయాలు అన్నీకూడా కలుగజేసి ఆ యంత్రాలు తెప్పించేటటువంటి ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం యోచిస్తున్నదని మనవి చేస్తున్నాను. అదే బందరు పారిశ్రామిక వాడలో ఈ వ్యవస్థకి సామాన్య సదుపాయ కేంద్రం ఒక ప్లాటు ఏర్పాటు కోసం కూడా ఎలాట్‌మెంటు చేయడం జరిగింది. అక్కడ త్వరగా ఆ యంత్రాల నిర్మాణానికి తగినటువంటి శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. తరువాత ఎక్స్‌పోర్టు విధానం చూస్తే ఈ మధ్య కొంత అక్కడ వచ్చిన అంకెల వల్ల తేలింది 1977–78లో రు 1.90 లక్షలు అయితే 1978–79లో రు. 3 46 లక్షలు అయితే 1979–80లో రు 1.84లో లక్షలు అదే 1980–81లో .58 లక్షలు మాత్రము ఈ విధంగా తగ్గి పోతూ వస్తున్నది. దీనికి కారణం పరిశీలిస్తే ఇతర దేశాలలో గోల్డు కవరింగు కంటే గోల్డు ప్లేటింగు అభరణాల మీద ఎక్కువ మోజు ఉన్నట్లు తేలింది. ముఖ్యంగా మన వాళ్లు ఆ విధంగా అభివృద్ధి చెందడానికి ఏ విషయాల మీద శ్రద్ధ తీసుకోవాలో ఆ విషయం శ్రద్ధగా పరిశీలించడం జరుగుతుంది. అంతే కాకుండా రిజర్వు బ్యాంకు వారు కూడా ఇది కుటీర - పరిశ్రమగా ప్రభుత్వం అంగీకరించిన తరువాత అక్కడ ఉన్నటువంటి పారిశ్రామికులకు, కంపెనీలకు అ విధంగా రిజర్వు బ్యాంకునుంచి గోల్డు కోటా ఎంతెంత కోటా మంజూరు చేయాలి. వారికి అందజేయాలి అనే విషయంలో కూడా ప్రభుత్వం శ్రద్ధ వహిస్తుందని గౌరవ నీయులైన సభ్యులకు నేను మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. వెంకటరత్నం (గుంటూరు–II):—అధ్యక్షా, ఈ నకిలీ వస్తువులపై మోజు మన దేశం కంటే ఇతర దేశాలలో చాల ఎక్కువ. మన ప్రభుత్వం లేకుండానే ఇపుడు సింగపూరు మలేషియాలలో కూడా అక్కడ వారు షాపును కట్టించుకుని అక్కడ వారు వ్యాపారం చేసుకుంటున్నారు. ఇప్పుడు ఈ విదేశీ మార్కెట్‌లో తగ్గిపోయింది అని చెప్పి చీఫ్ మినిష్టరుగారు చదువుతున్నారు. ఎందుకని అంటే అది వాళ్లుస్వంత ప్రయత్నం మీద చేసుకుంటున్నారు కాబట్టి కర్ణాటకా అది తగ్గుతూ వస్తున్నది, పోనిచ్చాసాలి లేదు. కాబట్టి ఇది విదేశీ మార్కెట్ మనం పట్టుకోవడంలో ప్రభుత్వమే ప్రోత్సాహకరమైన విధానం

కనుక తీసుకున్నట్లయితే దాని వల్ల మనకు విదేశీ దర్శవ్యము కూడా వచ్చేటటు వంటి మార్గం ఉంది కాబట్టి అది కూడా మన రిజర్వు బ్యాంకు ద్వారా గాని లేక పోతే ఇతర సాధనాల ద్వారా గాని లేకపోతే మన ఎంబాసిడర్‌లను ఆ దేశాలలో పరిస్థితి పరిశీలించి చేయడం ద్వారాగాని ఏమైనా వారికి ప్రయోజన కరమైనటువంటి విదేశీ విధానం ఏదైనా అలోచిస్తారా ?

(శ్రీ ఎన్. టి.రామారావు:—అధ్యక్షా, ఏ పరిస్థితులకు ఏ ఆచారాలకు ఏ అలవాట్లకు అణుగుణ్యంగా అక్కడకు ఆయా వస్తువులను తయారు చేసి పంపించాలి ఇక్కడ గోల్డు కవరింగు మనకు ఎక్కువ ప్రజాదరణ పొందితే అక్కడ గోల్డు ప్లేటింగు ప్రజాదరణ పొందుతోంది. ఇది నిర్దుష్టమైనటువంటి ఒక పరిశీలనతో తేలినటువంటి విషయము. కాబట్టి అక్కడ యంత్రాలు సమకూర్చి మన పని వారికి కూడా జీవనభృతి కల్పించి ఎగుమతి విధానం మీదా ఆ గోల్డు ప్లేటింగు ఆభరణాలు ఏమైనా ఇతర దేశాలకు ఎగుమతి చేయడానికి వీలుంటుందనే విషయంపైగా ఇప్పుడు గౌరవనీయులైనటువంటి సభ్యులు వసంత నాగేశ్వరరావు గారు చెప్పారు. రిజర్వ్ బ్యాంకు నుంచి ప్రత్యేకమైనటువంటి గోల్డు కోటా ఆ పరిశ్రమకి ఏర్పరచి కూడా ప్రభుత్వం కృషి చేస్తుందని మీద్వారావారికి మనవి చేస్తున్నాను.

Supply of Soft Timber from A.P. Forest to State Manufacturing Units on Subsidisded Rates

166—

*1115-Q.—Sri V.V. Narayana Reddy (Markapur):—Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that Slate Industry at Markapur and other places of our State is importing slate wooden frames from other states like Kerala, Karnataka, etc.;

(b) whether it is not a fact that the cost of these imported wooden frame rates has abnormally increased in recent years and thereby the cost of production increased;

(c) whether it is a fact that the slate manufacturing units are in danger of closing their units due to non-supply of slate wooden frame;

(d) if so, the number of slate workers that will be rendered jobless;

(e) whether there is any proposal before the Government to allot the soft timber from the Andhra Pradesh Forests to the slate units on subsidised rates;

(f) if so, the procedure to be adopted in supplying the same; and

(g) if not, the reasons therefor?

శ్రీ. ఎన్. టి. రామారావు:— (ఎ) అవునండీ.

(బి) అవునండీ.

(సి) కాదండీ.

(డి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఇ) (ఎఫ్) లేదండీ. అయితే ఆ విషయాన్ని పరిశీలించడం జరుగుతుంది.

(జి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ వి.వి. నారాయణరెడ్డి:—ఈ పలకల తయారికి సాఫ్ట్ వుడ్ దొరకని పక్షంతో ప్లయివుడ్ లాంటి యితర వుడ్‌ను ఆర్టిఫిషియల్‌గా ఉపయోగించడానికి వీలవుతుందేమో ప్రభుత్వం పరిశీలన చేస్తుందా?

శ్రీ ఎన్. టి. రామారావు:—తప్పకుండా పరిశీలన చేస్తుందని మనవి చేస్తున్నాను.

Smuggling of Lime Stone In Piduguralla Area Palnadu Tq.

167—

*681 —Q.—Sarvasri M. Yerraya Reddy (Bhadrachalam) N. Raghava Reddy and Smt. Mallu Swarajyam (Tungathuthy) :- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that in Piduguralla area Palanadu taluk in Guntur district lime stone is being smuggled large quantities; and

(b) if so, the action taken thereon?

శ్రీ ఎన్. టి. రామారావు:— (ఎ) పిడుగు రాళ్ళలోను ఆ చుట్టు ప్రక్కల ప్రాంతాలలోను అక్రమంగా గనుల తవ్వకం జరిగినట్లు తెలియవచ్చింది. కొంత మంది మాజీ సైనికులకు పిడుగురాళ్ళ, కోణంకి గ్రామాలలో సాగు చేసుకునే నిమిత్తం కలెక్టరు పట్టాపై భూమి మంజూరు చేశారు. ఆ మాజీ సైనికులు అక్కడ అక్రమంగా సున్నపురాయి తవ్వకానికి పాల్పడ్డారు. క్వారీ కొళ్ళ మంజూరు పొందిన 12 మంది వ్యక్తులు కూడా ప్రధాన ఖనిజంగా ఈ సున్నపు రాయి అక్రమ వినియోగానికి పాల్పడుతున్నారు.

(బి) కేటాయింపు పొందివారు దుర్వినియోగం చేస్తున్న దృష్ట్యా పట్టాలను రద్దు చేయవసిందని గనులు, భూగర్భ శాఖ ఆదికార్లు గుంటురు జిల్లా కలెక్టరుకు వ్రాశారు. క్వారీ కొళ్ల విషయంలో. గుంటూరులోవున్న డిప్యూటి డైరెక్టరు రద్దు చేసిన 10 క్వారీ కొళ్లను భాయం పరూస్తూ ప్రభుత్వం ఉత్తరు వులు జారీచేసింది. 25.35 ఎకరాల విస్తీర్ణం ఈ కొళ్ల వర్తింపు క్రింద వున్నది. మిగిలిన రెండు కొళ్లకు సంబంధించి, వాటి రద్దుపై హైకోర్టు జే ఉత్తరువులు మంజూరు చేసింది. కేసు పరిష్కారం కాగానే, తదుపరి చర్య తీసుకోవడం జరుగుతుంది. అంతేగాకుండ, గనులు, భూగర్భ శాఖకు చెందిన సమర్థ అధికారి

ఇచ్చిన బిల్లు చెల్లుబడి పర్మిట్లను దాఖలు పరచిననే తప్ప ప్రైవేటు బట్టి యాజమానులకు బొగ్గుల జారీ చేయవద్దని సింగరేణి కాలరీస్ కంపెనీకి వారించారు. పిడుగు రాళ్ల తాలూకాలో అక్రమ గని తవ్వక కార్యకలాపాలను అరికట్టేందుకై శాఖ సాధ్యమైనన్ని చర్యలు తీసుకున్నది.

(శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— పట్టాలు రద్దుచేయాలనిచెప్పి కోరారన్నారు. అది ఎపుడు జరుగుతుంది. గనులు కాంట్రాక్టు తీసుకున్నవారు అక్రమమైన త్రవ్వకాలు చేసి అక్రమ రవాణా చేసారని ముఖ్యమంత్రిగారు ఒప్పుకున్నారు. అటువంటి కాంట్రాక్టలపైన తీసుకున్న నిర్దుష్టమైన చర్యలు ఏమిటి? దానివల్ల ప్రభుత్వానికి ఆదాయం ఎంత నష్టం వచ్చింది?

(శ్రీ ఎన్. టి. రామారావు :— పట్టాలు యిచ్చారని మనవిచేసాను. 12 మందికి క్వారీ లీజుకు యిచ్చారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి అవసరమైన యీ సున్నపురాయి ముడిసరుకుగా భావించడంవల్ల గుంటూరు జిల్లాలోనే యీ హైగ్రేడ్ లైమ్ స్టోక్ దొరకడంవల్ల డిప్యూటీ డైరెక్టరుకు జి.ఓ. 479 తేదీ 23-9-80 ప్రకారం ఆ లీజును రద్దు చేయవలసిందిగా ఉత్తర్వులు జారీచేసారు. డిప్యూటి డైరెక్టరు ఆ ప్రకారం లీజు కాన్సిల్ చేసారు. 12 మందితో 10 మంది క్వారీ దారులు దానిని పునర్‌విచారణ జరపవలసిందిగా అప్లికేషన్స్ యిచ్చి గవర్నమెంటు నుంచి ఆర్డర్సు పొందారు. మిగిలిన యిద్దరు కాంట్రాక్టర్సు కాన్సిలేషన్‌కు స్టే ఆర్డరు తెచ్చుకున్నారు. తరువాత ఆ 10 మందికి కూడా యీ ప్రభుత్వం వచ్చిన తరువాత స్టే ఆర్డరు ఎత్తివేసి రివిజన్ పిటిషన్‌ను కూడా తిరస్కరించింది. హైకోర్టులో పెండింగులో ఉన్న రెండు కేసుల విషయంలో డి.యమ్.జి.గారు కౌంటర్ 15-7-82న వేశారు కేసులు పెండింగులో ఉన్నాయి. కౌంటర్ తీర్మానానంతరం తగుచర్యలు తీసుకోబడతాయని మనవి చేస్తున్నాను. తరువాత 20,000 టన్నులు అక్రమంగా రవాణా అవుతున్న సున్నపురాయిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అందులో 428 టన్నులు వేలం వేసారు. దీనివల్ల 72,000 రూపాయలు రాబడి వచ్చింది. పర్మిషన్ ఉన్న బట్టీదారులకే తప్ప వేరే వారికి బొగ్గు యివ్వవద్దని ఆంధ్ర సింగరేణి కాలరీస్‌కు తెలియజేసాము.

(శ్రీ ఏ. విశ్వేశ్వరరావు (పెద్దకూరపాడు) :— పిడుగురాళ్ల గుంటూరు జిల్లాలో యీ సున్నపురాయికి చాలా ప్రాశస్త్యం ఆయినది. క్రిందటి ఆదివారం నాడు చిన్న తరహా పరిశ్రమల వారితో మాట్లాడాను. వారు ముఖ్యమంత్రిగారిని ఏమని కోరారంటే యీ సున్నపు రాయి యీ రాష్ట్రంలో చాలా ముఖ్యమైనది కాబట్టి యీ రాయి అక్రమ రవాణా జరగకుండా నిఘా సంఘాలు, చెక్ పోస్టులు పెడితే ప్రతి సంవత్సరం ప్రభుత్వానికి 40, 50 లక్షల రూపాయలు ఆదాయం వస్తుంది. ఈ సున్నపురాయిని సిమెంటు మిల్లులు వారు కూడా ఉపయోగిస్తారు. లోగడ ఖాదీ బోర్డు మినిష్టరుగా ఉన్న మాణిక్యరావుగారు యీ విషయంలో సర్వే చేయించి చిన్న పరిశ్రమలకు కూడా అవకాశం ఉంచే లైసెన్సులు యిస్తారా? అక్రమరవాణా జరుగుతున్నపుడు చెక్ పోస్టులు పెడతారా అని అడుగుతున్నాను.

(శ్రీ ఎన్. టి. రామారావు :— ఈ సున్నపురాయి అక్రమ రవాణా విధానాన్ని అరికట్టడం జరిగింది. ఇంకా కట్టుదిట్టమైన చర్యలు కూడా తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

Construction of Tunnel from Veligodu Balancing Reservoir to Supply Water to Sagileru Valley.

168—

*1430—Q–Sarvasri Y.S. Rajasekhara Reddy, (Pulivendla) K. Nagarjuna Reddy, (Cumbum) M. Narayan Rao, (Sompeta) and D.L. Ravindra Raddy (Mydukur) :—Will the Minister for Works be pleased to state :

(a) whether there is any proposal to construct a tunnel from Veligodu balancing reservoir through Nallamala forest to give water to Sagileru valley to irrigate 1.5 lakh acres; and

(b) if so, the proprosed cort of the tunnel and channel towards Kalsapadu?

నిర్మాణాల శాఖ మంత్రి (శ్రీ నల్ల పరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి):—

(ఎ), (బి) లేదండీ. అయితే కడప జిల్లా బద్వేలు, సిద్దవటం తాలూకాల లోని సుమారు 1.5 లక్షల ఎకరాలకు నీటి సరఫరా కలిగించేందుకు తెలుగు గంగ కాలువను సగిలేరు లోయలోనికి పొడిగించే ప్రతిపాదన ఉన్నది.

(శ్రీ బి. సమ్మయ్య (పరకాల) :— సగిలేరు లోయకు నీరు యిస్తే 1.5 లక్షల ఎకరాలంటే కూడా ఎక్కువ పాగుచేయడానికి వీలుంది. ఈ ప్రాంతం కరువు పాంతం కనుక ప్రత్యేకంగా యీ కాలన్సింగు రిజర్వాయరు యివ్వడం, తెలుగు గంగ ప్రాజెక్టు ద్వారా యిస్తామన్నారు కాబట్టి యిపుడైనా పునరాలోచన చేస్తారా?

(శ్రీ నల్ల పరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—ఎంతవరకూ యీ తెలుగు గంగ ప్రాజెక్టు ద్వారా నీరు యివ్వగలయో అంతవరకూ యిస్తున్నాము. ఈ బద్వేలు తాలూకాకు నీరు వస్తుంది. బ్రహ్మంగారి మఠం వద్ద రిజర్వాయరు నిర్మాణం కాలన్సింగు రిజర్వాయరు నిర్మాణం జరిగేటట్లు చూడడం జరుగుతుంది. తెలుగు గంగ కడప కర్నూలు జిల్లాలకు కూడా వెడుతుంది. మేము ఎంతవరకూ నీరు యివ్వగలిగితే అంతవరకూ నీరు అందజేస్తాము.

(శ్రీ ఎం. వెంకయ్యనాయుడు (ఉదయగిరి) :—ఇది కాలన్సింగు రిజర్వాయరు కాకుండా తెలుగుగంగ కాలువను కొండలు చాటించి కిందకు తీసుకువచ్చి ఉదయగిరి తాలూకా వారికి కూడా నీరు యిచ్చే అవకాశం ఉందేమో పరిశీలన చేస్తారా ?

(శ్రీ నల్ల పరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—ఈ ప్రశ్న సగిలేరు లోయకు నీరు యిచ్చేందుకు వేసినది. బద్వాలు తాలూకాకు సంబంధించి అయితే లేదండీ

అన్నాను. ఇక్కడ వెనుగోడునుంచి మినీ కెనాల్ తీసుకువచ్చే దానికి సంబంధం లేదు. 116వ కి.మీ నుంచి మినీ కెనాల్ సగిలేరు లోయ వరకూ తగ్గివ్వాలి. ఆ కాల్వకు 16 కిమీ. డీవ్ కట్ వస్తుంది. 8.6 కి.మీ. దగ్గర టన్నెల్ వస్తుంది. గౌరవసభ్యులు చెప్పింది వేరే విషయం కాబట్టి దానిని పరిశీలన చేస్తాము.

(శ్రీ సి.హెచ్. విజయరామరాజు (బాపట్ల) :—యీ నల్లమడ అడవులలో నుంచి సొరంగం నిర్మించి తెలుగుగంగను తీసుకుపోవలసి వచ్చినపుడు 10,000 ఎకరాల అడవులు నిర్మూలించాలి కాబట్టి ఆ నిర్మూలనకు కేంద్రప్రభుత్వం పర్మిషన్ తీసుకున్నారా ? అప్లయి చేసారా ? తరువాత తరిగి ఆ 10,000 ఎకరాల అడవులు పెంచడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఏమైనా చేస్తున్నారా ?

(శ్రీ నల్లపరెడ్డి (శ్రీనివాసుల్ రెడ్డి :—ఆ ఇన్‌ఫర్‌మేషన్ నా దగ్గరలేదు.

Payment of Compensation to The Lands Submerged Under Nallamada Drainage Scheme

169—

*417—(L) Q.— Sarvasri G. Butchaiah Chowdary (Rajahmundry) K. Krishna Murthy (Chilakaluripet) G. Muddu Krishnma Naidu, M. P. Rattaiah (Prathipadu) M. S. S. Koteswara Rao (Mangalagiri) D. Veeraiah Chowdary (Ponnnur) and Vijayarama Raju:—Will the Minister for Works be pleased to state:

(a) whether it is a fact that crop in thousands of acres of land is getting submerged in the floods of the Nallamada, causing lose of crop worth crores of rupees;

(b) if so, the steps proposed to be taken by the Government;

(c) when the drainage scheme will be completed;

(d) whether it is a faet that compensation at the rate of Rs. 18,000 per acre is paid for the lands under lower Nallamada drainage scheme where as Rs. 1,800 per acre is paid for the lands under upper Nallamada drainage scheme; and

(e) if so, whether it is justifiable?

(శ్రీ నల్లపురెడ్డి (శ్రీనివాసులురెడ్డి:— ఎ. నల్లమడ మురుగు పారుదల కాల్వ గరిష్ట వరద మట్టం పరిసర భూ మట్టాలకంటె కి అడుగుల ఎత్తున ఉంది. కనుక పారుదల కాల్వ ఈ వరద మట్టాన్ని మించినప్పుడు పరిసర భూములు ముంపుకు గురి అవుతాయి. 1982, అక్టోబరు నెల లో అనూహ్యమైన భారీ వర్షాలు కురిసినందువల్ల నల్లమడ మురుగు కాల్వకు

అధిక వరదలు వచ్చాయి గరిష్ట వరద మట్టం పైన 1 1/2 అడుగులనుండి 2 అడుగల ఎత్తువరకు నీరు ప్రవహించింది. తత్ఫలితంగా అనేక ఎకరాల భూములు ముంపుకు గురి అయ్యాయి.

(ఖ) నల్లమడ మురుగు పారుదల కాల్వకు, దాని ఫీడర్లకు అభివృద్ధి పనులు దాదాపు పూర్తి అయ్యాయి. పెదనందిపాడు రోడ్డు బ్రిడ్జికి దిగువన నల్లమడ కాల్వ గట్లకుగల గిండ్లను పూడ్చి గట్లను నిర్ణీత స్థాయికి పెంచడం ద్వారా వాటిని నిర్ణీత ప్రమాణాల మేరకు తేవడం జరిగింది. అంతేకాదు 1982, సెప్టెంబరులో సంభవించినంతటి వరదలకు తట్టుకొని నీటిని సురక్షితంగా విడుదల చేయడానికి వీలుగా గట్ల ఎత్తును నిర్ణీత స్థాయికి మించి 2 అడుగులు పెంచాలని కూడా సంకల్పించడమైంది.

(సి) నల్లమడ మురుగు పారుదల కాల్వకు దాని ఫీడరు కాలువలకు రు. 4.48 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులను అమలు జరపడానికి 1979 ఫిబ్రవరిలో ప్రభుత్వం మంజూరు ఇచ్చింది. అది దాదాపు పూర్తి అయ్యాయి. అయితే 7.40 కి.మీ. వద్ద 9.70 కి.మీ. వద్దవున్న వంతెనలకు, కి.మీ. 8.40 వద్ద అక్విడెక్టుకు అభివృద్ధి పనులు ఇంకా పూర్తి కాలేదు. పైన పేర్కొన్న వంతెన అభివృద్ధి పనులను రోడ్లు, భవనాల శాఖ నిర్వహించాల్సి వుంది. ఇందుకు అవసరమయిన చర్యలను వారు గైకొంటున్నారు.

గట్ల ఎత్తును నిర్ణీత స్థాయికి మించి 2 పెంచడానికి అవసరమైన చర్యలు గైకొంటున్నారు.

(డి)(ఇ.) దిగువ నల్లమడ కాల్వ క్రింద వున్న భూములను సాధారణ భూసేకరణ చట్టంలోని నిబంధనల క్రింద సేకరించారు, దీనికి నష్ట పరిహారం కూడ ప్రస్తుత మార్కెటు రేటు ప్రకారం చెల్లించాలి. అంటే దిగువ నల్లమడ క్రింద వున్న భూములను 1958 నాగార్జున సాగర్ ప్రాజెక్టు (భూసేకరణ) చట్టం నిబంధనల క్రింద సేకరిస్తున్నారు. ప్రాజెక్టు కోసం సేకరించే భూమిలో భాగంగా ఈ భూములకు 1-7-1958 నాటి మార్కెటు రేటు ప్రకారం నష్ట పరిహారం చెల్లించడం జరుగుతుంది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— ఎగువ నల్లమడ క్రింద ఉన్న భూమిని నాగార్జునసాగర్ ప్రాజక్టు (భూసేకరణ) చట్టం నిబంధనల క్రింద ఎక్వైర్ చేస్తున్నామనే పేరుతో దీనికి ఎకరానికి రూ. 1800 యిస్తున్నారు. దిగువ నల్లమడ క్రిందఉన్న భూమిని ఎక్వైర్ చేస్తే దీనికి రూ. 18,000లు యిస్తున్నారు. యీ వేరియేషన్ యింత అన్యాయంగా ఉన్నప్పుడు, 1956, 1957 సంవత్సరం రేట్ల ప్రకారం యిప్పుడు తీసుకొనేటటువంటి భూమికి నష్టపరిహారం చెల్లించడం చాలా అన్యాయం. దీనిపైన చాలా అన్యాయం జరిగింది. గత పర్యాయం ఎస్టిమేట్ కమిటీ వెళ్ళి సందర్శించినప్పుడు అక్కడ రైతుల గోడు ఆలోచించి ఎస్టిమేట్ కమిటీ ప్రభుత్వానికి సిఫార్సు చేసినట్లు కూడా నాకు గుర్తు ఉంది. అప్పుడు నేను ఎస్టిమేటు కమిటీలో ఉన్నాను. ఇప్పటికయినా సరే ప్రభుత్వం యిప్పుడయినా ఆలోచించి మానవతా దృష్టితో కనీసం న్యాయం సమకూర్చే

విషయం పైన వీటిని కూడా మామూలుగా ఉన్న భూ సేకరణ చట్టం క్రింద ఆ భూములకు యీనాటి రేటు యిప్పించేందుకు ప్రభుత్వం పరిశీలించి నిర్ణయిస్తుందా?

(శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి:—వెంకయ్యవాయిదా గారు న్యాయమే చెప్పినారు. ఎందుచేతనంటే లోయరు నల్లమడ క్రింద ఎకరాకు రూ. 18,000 లు వచ్చి ఉంటే, ఎగువ నల్లమడ క్రింద ఎకరాకు ఏవరేజ్‌గా రూ. 1,800 వస్తున్నది. ఎందుచేతనంటే ప్రస్తుత మార్కెట్టు విలువ ప్రకారం మామూలు లాండ్ ఎక్విజిషన్ యాక్టు ప్రకారం లోయరు నల్లమడ ఎక్విజిషన్ జరుగుతోంది. ఇప్పుడు 1933 లో నాగార్జునసాగర్ లాండ్ ఎక్విజిషన్ యాక్టు ప్రకారం అప్పర్ నల్లమడ ఎక్విజిషన్ జరుగుతోంది. ఈ విషయం క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. నిన్న కేబినెట్‌లో చర్చించినాము. ముఖ్యమంత్రిగారి, ఆర్థికమంత్రిగారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ప్రభుత్వం త్వరలో ఒక నిర్ణయానికి వస్తుందని మనవి చేస్తున్నాను.

(శ్రీ సిహెచ్. విజయరామరాజు:—ఈ నల్లమడ డ్రెయిన్ విషయంలో ముఖ్యమంత్రిగారు, ఆర్థికశాఖామంత్రిగారు చాలా ఇంట్రెస్ట్ తీసుకున్న విషయం వాస్తవమే. కాని కొండర్లు యే జూలై ఆఖరులోనో పిలవడం, కొండర్లు ఎవరూ రాకపోవడం డిపార్టుమెంటు వారే ఆ గండ్లు పూడ్పించడానికి ప్రయత్నం చేయడం జరిగింది. అక్కడ రైతుల అందోళన యేమిటంటే 4 అడుగులు ఎత్తు వరకు పెంచాలని కోరితే వారు 2½ అడుగులు వరకు పెంచుతామని అంటున్నారు. ఆ రెండు అడుగులు పెంచడం విషయం అట్లా ఉంచండి, బ్రీచెస్ కనీసం సరిగా పూడ్చబడి ఉన్నారు. రేపు బాగా వర్షాలు వస్తే 30 గ్రామాలు దెబ్బతింటాయి. కనుక యిప్పుడెవరినైనా నిపుణులయిన ఇంజనీర్లను పంపించి చర్యలు తీసుకుంటారా అని ముఖ్యమంత్రిగారిని, యిరిగేషను శాఖామాత్యులుగారిని అడుగుతున్నాను.

(శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి:—అధ్యక్షా, 28 బ్రీచెస్ పడినాయి. 20 బ్రీచెస్ క్లోజ్ చేయడం జరిగింది. ఇంకా 8 బ్రీచెస్ వర్కు ప్రోగ్రెస్‌లో ఉంది.

(శ్రీ జి. ముచ్చయ్య చౌదరి (రాజమండ్రి):—గతంలో 1933 వేల్యూస్‌ను బట్టి కాంపెన్‌సేషను యిచ్చే విషయంలో కొంతమంది రైతులు కోర్టులకు వెళ్లినారు. ఆ యిచ్చిన కాంపెన్‌సేషను ఛాలెంజ్ చేస్తూ ఎక్సెస్ కాంపెన్‌సేషను కోరి ఉన్నారు. రైతులు గెలవడం జరిగింది. దీని పైన గవర్నమెంటు సుప్రీం కోర్టు పైన అపీలు చేసి ఉన్నారు. సుప్రీం కోర్టులోని అపీలును ఎత్‌డ్రా చేసే ఆలోచన గవర్నమెంటుకు ఉందా? ఆ విధంగా రిలీఫ్ పొందిన రైతుల విషయంలో యితర లిటికెంట్స్ విషయంలో గవర్నమెంటు జనరల్‌గా తీసుకుంటున్న స్టేండ్ యేమిటంటే యెవరయితే లిటిగ్ కోర్టు ద్వారా పొందుతున్నారో వారికే రిలీఫ్ అందచేయడం జరుగుతోంది. ఆ విధంగా కాకుండా అది జనరలైజ్ చేసి మొత్తం భూమి దెబ్బతిన్న రైతాంగానికి జడ్జిమెంటు ద్వారా వచ్చిన రిలీఫ్ అందచేస్తారా?

(శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— 1958 లో నాగార్జున సాగర్ భూసేకరణ చట్టం ఉండే ప్రొవిజన్స్ మీద కొంతమంది హైకోర్టుకు పోవడం జరిగింది. ఆ ప్రొవిజన్స్‌ను స్ట్రయిక్ డౌన్ చేయడం జరిగింది. దీనిమీద గత ప్రభుత్వం సుప్రీం కోర్టుకు పోయింది. సుప్రీం కోర్టులో అపీలు పెండింగులో ఉంది ఇప్పుడేమి చేయాలనేది లా డిపార్టుమెంటుతో సలహా పడాలి. అవ రం అయితే అడ్వకేట్ జనరల్‌తో సలహా పడాలి. ఏమి చేయాలనేది ఆర్థికంగా కూడా ఆలోచించాలి. దీనికి అదనపు కమిట్‌మెంటు రూ. 172 లక్షలు అంటున్నాము. దీనికి ముఖ్యమంత్రిగారు, ఆర్థికమం త్రిగారు దృష్టికి తీసుక రావడం జరిగింది; చర్చించడం జరిగింది. పీలైనంతవరకు రైతులకు సహాయం చేయాలనేది రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశ్యం, పీలైనంత తొందరగా ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

(శ్రీ డి. చౌదరి(పరచూరు): — అక్కడ కాంపెన్‌సేషను రాని కారణంగా ఎక్విజీషన్ పొసీడింగ్స్ నిలిచిపోయిన కారణంగా ఎన్‌కైర్ స్కీము వర్క్ ఆగిపోతుంది. Because the people are contesting there. Unless the land acquisition problem is solved, this Nallamada Drainage scheme cannot be cleared.

(శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:-అందుకనే తొందరగానే ఒక నిర్ణయం తీసుకుంటాము.

(శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—మంత్రిగారు యీ కోరిక సమంజసమైన దని, యీ విషయం ముఖ్యమంత్రిగారి దృష్టికి, కేబినెట్ దృష్టికి తీసుకొనిపోయినా మంటున్నారు. ఇప్పటికే చాలా కాలయాపన జరిగింది. దీనిమీద గత ప్రభుత్వం హైకోర్టు ఉత్తర్వులు మన్నించకుండా సుప్రీంకోర్టులో ఉన్న అపీలును రాష్ట్ర ప్రభుత్వం బేషరతుగా విత్‌డ్రా చేసుకోవలసిన అవసరం వుంది. దీనికన్నా ప్రధానంగా ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు కాబట్టి యీ విషయంపైన ఫర్‌దర్‌గా చర్చించే అవకాశం లేదు. It is only a question of additional financial burden to the tune of Rs. 1.72 crores. అదనపు భారం రూ. 1.72 కోట్లు పడుతుందని చెప్పినారు. దీనిని గురించి భయపడుతున్నారు. రైతులు పూర్తి భూమిని యీ ప్రాజక్టు కోసం యిస్తే వారి భూమికి యిచ్చే నష్టపరిహారం విషయంలో ప్రభుత్వం యిత ఆలస్యం చేయడం మంచిది కాదు. ముఖ్యమంత్రిగారు యిక్కడున్నారు కాబట్టి చెబుతున్నాను. ఈ నాగార్జునసాగర్ యొక్క 1957 చట్టం ప్రకారంగా కాంపెన్‌సేషన్ చెల్లించేవారికి ప్రస్తుతం ఉన్న మార్కెట్ రేటు ప్రకారం కాంపెన్‌సేషను చెల్లించవలసినదిగా ప్రభుత్వం స్పష్టమైన హామీని యివ్వవలసిందిగా కోరుతున్నాను. దీనిపైన నిర్ణయం తీసుకో వలసిన అవసరం వుంది. ముఖ్యమంత్రిగారు దీనిని అంగీకరిస్తారా?

(శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— అప్పర్ నల్లమడవచ్చి నాగార్జున సాగర్‌లో భాగం అవునా, కాదా అనే అంశాన్ని పరిశీలించాలన్నారు. భూసేకరణ చట్టం నిమిత్తం మొత్తం ఉపసంహరించుకొనే ప్రశ్న ప్రస్తుతం లేదు. సుప్రీంకోర్టులో ప్రొవిజన్స్‌ను హైకోర్టు స్ట్రయిక్ డౌన్ చేసినప్పుడు, గత ప్రభుత్వం

సుప్రీంకోర్టుకు పోయింది. ఇప్పుడున్నటువంటిది ఉపసంహరించుకోవాలనే ప్రశ్న అడిగేదానికన్నా యిది ఆ చట్టానికి అన్వయించకుండా ఆ అవ్వర్ నల్లమడ అంశం వరకు పరిమితం చేసి నిర్ణయించడం అతి త్వరలోనే నిర్ణయిస్తాము.

9-20 a. m. శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— మంత్రిగారు చెప్పారు. అట్లాగే చేయమనండి. మామూలు భూసేకరణ చట్టం క్రింద, ఈ భూములు కూడా తీసుకోమని ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. దీనిమీద పెద్ద ఆందోళన, బంద్ కూడా జరిగింది. ఒప్పుకున్నారు. తొందరలోనే పరిశీలిస్తామంటే ఎప్పుడు ? రావణాసురుడి కాష్టంలా కాలుతోంది. ఇస్యూ వచ్చింది. పరిశీలన జరిపారు. అంతా అయినతరువాత ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడానికి ఆలస్యం ఎందుకు ? ఎప్పుడు నిర్ణయం తీసుకుంటారు ? ఈ సంవత్సరం కూడా జరిగిపోతోంది. ఈ ఆక్విజిషన్ యిబ్బందివల్లనే, మిగతా పనికి ఆటంకం కలుగుతోంది. ముఖ్యమంత్రిగారు ఈ సమావేశాలలోనే నిర్ణయం తీసుకుని, తెలియచేస్తారా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ఫైల్ సర్క్యులేట్ చేస్తున్నాము, ముఖ్యమంత్రిగారికి పంపుతాము. త్వరగా నిర్ణయం తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. రామకృష్ణా రావు (ఖమ్మం) :—ఖమ్మంలో కూడా ప్రతి సంవత్సరం లీక్ అవుతోంది. ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారా ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :—ఎక్కడ రిపేర్స్ అవసరమయితే అక్కడ తప్పకుండా చేస్తాము.

Completion of Singur Project

170—

*1107 Q.–Sri D. Sambasiva Rao Chowdary (Bodhan) :— Will the Minister for works be pleased to state:

(a) whether it is a fact that foundation stone was laid on 5–12–76 at Singur, Andole Taluk, Medak district for Singur reservoir on Manjira River;

(b) whether it is also a fact that the Project was to be completed before March, 1982 as per the original estimates;

(c) whether the Government are aware that an amount of Rs. 60 lakhs only has been spent so far out of the estimated amount of Rs. 3,219 lakhs; and

(d) the reasons for the delay in completing the said project?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—

(ఎ) మెదక్ జిల్లా,ఆందోలు తాలూకా సింగూరు గ్రామంలో వాస్తవంగా 15–2–1978వ సింగూరు ప్రాజెక్టు శంకుస్థాపన జరిగింది.

(బి) ప్రాజెక్టు నివేదిక ప్రకారంగా ఇది 5 సంవత్సరాలలో నిర్మించ తల పెట్టడమైనది.

(సి) మొట్టమొదటి ప్రాజెక్టు నివేదిక ప్రకారంగా ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 4,284 లక్షలు. 1983 మార్చి ఆకరు నాటికి రూ. 1552 లక్షలు ఖర్చు చేయడమైనది.

(డి) ద్రవ్యం కేటాయింపులో ఇబ్బందుల మూలంగా ప్రాజెక్టు పూర్తి చేయడంలో ఆలస్యం జరుగుతున్నది. అయినప్పటికి 1983-84 సంవత్సరంలో ఈ ప్రాజెక్టుకు కేటాయింపులో రూ. 3 కోట్ల నుండి 7½ కోట్లకు పెంచడమైనది.

శ్రీ ఎం. కిషన్ రావు:—ఈ సింగూరు ప్రాజెక్టు మెదక్ జిల్లాకు అత్యవసరమైనది. దాని నీరు కూడా మని జంట నగరాలకు అవసరమున్న సంగతి తెలిసినదే. రాబోయే వేసవి కాలంలో నీటి ఎద్దడి ఎక్కువగా ఉంటుంది కనుక ఈ సంవత్సరం పూర్తి చేయడానికి ప్రభుత్విస్తారా? సత్వర చర్యలు తీసుకుని, ఎక్కువ ఫండ్స్ ఇచ్చి, ఈ వేసవి కాలానికి పూర్తి చేసి, జంట నగరాలకు నీరు రప్పించే ప్రతిపాదన ఉందా?

శ్రీ నల్లపు రెడ్డి శ్రీనివాసులు రెడ్డి:—రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన శద్ధ తీసుకుంటోంది. ఎందుకంటే ఇది మల్టిపర్పస్ ప్రాజెక్టు. జంటనగరాలకు నీరు రావడమే కాకుండా, వ్యవసాయం, విద్యుచ్ఛక్తికి కూడా పనికి వస్తుంది. అందువల ఈ సంవత్సరం రూ. 3 కోట్లు మొత్తమును రూ. 7.5 కోట్లకు పెంచాము. ఈ ప్రాజెక్టు రూ. 42.84 కోట్లు అయితే సుమారు రూ. 15 కోట్లు ఖర్చు చేశారు. ఇది దాదాపు 4,5 సంవత్సరాలుగా ఖర్చు పెడితె, ఈ ఒక్క సంవత్సరమే రూ. 7.5 కోట్లు ఇచ్చాము. దాదాపు ఇంకా రూ. 20 కోట్లు కావాలి. ఆ మొత్తాన్ని కూడా 1986 జూన్‌లో ఖర్చు చేసి ప్రాజెక్టును పూర్తి చేయాలని ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ ఎం. కిషన్ రావు:—ఈ వేసవి కాలానికి జంట నగరాలకు మంచి నీరు అందించే ప్రతిపాదన ఉందా? మునిసిపల్ కార్పొరేషన్ మంత్రిగారు హామీ ఇచ్చారు. సాధ్యం అవుతుందా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:—ఈ సంవత్సరం చేయడం కష్టం. అందుకే 1986 జూన్ అని అన్నాను.

శ్రీ కె. లక్ష్మా రెడ్డి (చేవెళ్ళ):—సింగూరు ప్రాజెక్టుకు శంకరపల్లి మొదలైన చోట్ల లాండ్ ఎక్వయిర్ చేశారు. రైతులకు కాంపెన్‌సేషన్ ఇస్తారా? సాగుబడికి అవకాశం ఇస్తారా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:—కాంపెన్‌సేషన్ ఇస్తాము.

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి (గద్వాల):—మంత్రిగారు 86 జూలై వరకూ పూర్తి చేస్తామని అన్నారు. కానీ ఈ రోజు మనముందున్న డిమాండ్సులో మార్చి 84 వరకూ పూర్తి చేస్తామన్నారు. ఈ పీరియడ్‌లోనే ఒక సంవత్సరం పెరిగిందా: అసలు పూర్తి చేసే ఆలోచన లేదా? మొత్తం అంచనా రూ. 42.84

కోట్లయితే, ఇంతవరకూ రూ. 14.45 కోట్లు ఖర్చు పెట్టారు. ఇంకా దాదాపు రూ. 80 కోట్లు కావాలి. మార్చి 1985 వరకూ పూర్తి చేయలేరా? ఆ వద్ధతిలో ఎక్కువ డబ్బును ఖర్చు పెట్టి, పూర్తి చేయడానికి ఏమైనా చర్య తీసుకుంటారా?

(శ్రీ) నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:—గత ప్రభుత్వం 8 సంవత్సరాలు పోరాడితే, రూ. 14 కోట్లు ఖర్చు పెట్టింది. మా ప్రభుత్వం ఈ ఒక్క సంవత్సరమే రూ. 7.5 కోట్లు ఖర్చు పెట్టాము. సమరసింహా రెడ్డి గారికి కనికరం లేకపోతే ఎట్లా? ఇంకా రూ. 20 కోట్లు కావాలి. ఏ పరిస్థితిలోనూ, 86 జూన్ నాటికి, ఆ మొత్తాన్ని ఖర్చు పెట్టి, పూర్తి చేస్తామనీ, సభ్యులకు మనవి చేస్తున్నాను.

(శ్రీ) డి. కె. సమరసింహారెడ్డి:—శ్రీనివాసులురెడ్డి గారు నా మాదిరి గానే ఆఖరి బెంచీలో కూర్చున్నప్పుడు, ఎంత కనికరం చూపారో తెలిసినదే. ఆదే కనికరాన్ని నేను కూడా చూపాలి. 1985 జూన్ నాటికి పూర్తి చేస్తామన్నారు. కానీ రిపోర్టులో 85 మార్చి అన్నాయి? ఈ పొడిగింపు ఎందుకు జరిగింది?

(శ్రీ) నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:—పొరపాటున జరిగింది. మార్చి 86 సరి కాదు.

(శ్రీ) బి. సమ్మయ్య:—జాప్యానికి కారణం సరైన విధంగా డబ్బు కేటాయించకపోవడమని మంత్రిగారు సమాధానం చెప్పారు. జాప్యం వల్ల ప్రతి సంవత్సరమూ ఎస్టిమేట్ పెరుగుతుంది. నగరానికి మంచి నీటి ఎద్దడి ఉంది కనుక తప్పకుండా 86 జూన్ నాటికి దీనిని పూర్తిచేయడానికి చర్య తీసుకుంటారా?

(శ్రీ) నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి:—1985 నాటి, పార్షియల్ స్టోరేజ్ వస్తుంది. 86 జూన్‌కు పూర్తి అవుతుందికి

L. A. Q. Postponed from 26-8-1983.

STEPS TO UTILISE DRAIN WATER FLOWING WASTEFULLY INTO SEA THROUGH RIVULETS UNDER NAGARJUNA-SAGAR RIGHT CANAL

105—

*1143-Q.—Sri G. Muddukrishnama Naidu:—Will the Minister for Works be pleased to state:

(a) whether it is a fact that a huge quantity of water is flowing wastefully into the sea, through the rivulets, under the Nagarjunasagar Right Canal ayacut;

(b) if so, whether the Government are taking any steps to utilise the drain water going waste; and

(c) if so, whether the Government will permit the ryots to construct drops on small rivulets at convenient places at their own cost ?

(శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:—(ఎ) నాగార్జున సాగరు కుడికాలువల క్రింద మాగాణీ ఆయకట్టుకు సాధారణంగా వదిలిన నీటిలో ఉపయోగించని భాగం దగ్గరున్న కాలువలలోం మురుగు నీరుగా ప్రవహిస్తుంది. ఇది వర్షాకాలంలో ఎక్కువగా జరుగుతుంది. నీటి పారుదల వ్యవస్థలన్నిటిలోను ఇది సర్వ సాధారణమైన విషయమే.

(బి) అట్టి నీటిని సద్వినియోగ పరచాలనే దృష్టితో నాగార్జునసాగరు కుడికాలువల పరిధిలో ప్రస్తుతం ఉన్న చిట్ట చివరి ఆయకట్టు ప్రాంతంలోని నీటి నాణ్యతను పరిష్కరించడానికి కాలువలలో పారేనీటిని మళ్ళింపు పథకాల ద్వారా ఎత్తిపోతల పథకాల ద్వారా వినియోగించాలని ప్రతిపాదించడమైంది. ఈ విషయంలో చిట్టచివరి ఆయకట్టు వ్యవహారాల సంఘం చేసిన సిఫారసును ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తున్నది.

(సి) నిధులు లభించినప్పుడల్లా, పథకాల సాధ్యతను బట్టి చిట్టచివరి ఆయకట్టుకు నీటిని మళ్ళించడానికి కాలువలకు అడ్డంగా ఆనకట్టలను కట్టాలని ప్రభుత్వమే ఆలోచిస్తున్నది. అట్టి పథకాలకు సహాయం చేయడానికి ప్రజలు ముందుకు వచ్చేట్లయితే మంచిదే. దీనివల్ల త్వరితగతిన పనులను అమలు చేయడానికి వీలవుతుంది.

(శ్రీ డి. చౌదరి —మురుగు నీరు ప్రవహించే డ్రైన్లను మెయిన్ లెయిన్ చేయని కారణంగా, గట్లు దెబ్బతిన్న మాట వాస్తవమా ?

(శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:— సహజంగా సర్ప్లస్ వాటర్ డ్రైన్స్‌లోకి పోతుంది. చేలెంజ్ కమిటీ రిపోర్టు ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఇదేకాకుండా, ఈ నీటిని సద్వినియోగం చేయడానికి వృధాగా సముద్రానికి పోకుండా, వ్యవసాయానికి మళ్లించడానికి. 86 డైవర్షన్ స్కీములు ఐడెంటిఫై చేసి ఇన్ వేస్టిగేషన్‌లో ఉన్నాయి. 21 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు ఐడెంటిఫై చేసి, ఎ. పి. ఐ. డి. సి. కి డీటైల్డ్ ఇన్ వెస్టిగేషన్ చేయమని రెఫర్ చేయడం జరిగింది.

(శ్రీ డి. చౌదరి :—సాగర్ అథారిటీస్ డ్రెయిన్స్‌తో మాకు సంబంధము లేదు. మేము త్రవ్వము అని చెబుతున్నారు. ఇది వాస్తవమా? దీనికి ఏమైనా సమగ్ర పథకము అమలు చేయడం జరిగినదా? 9-30 a. m.

(శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:— ఎక్కడ అవసరమైతే అక్కడ డ్రెయిన్స్ వర్క్స్ తీసుకోవడం జరుగుతుంది. ప్రత్యేకముగా ఎక్కడ అవసరము వున్నదీ గౌరవ సభ్యులు వ్రాస్తే చర్య తీసుకొంటాము.

(శ్రీ కె. నారాయణస్వామి (దర్శి) :—డ్రెయినేజి వాటర్ వృధాగా పోనివ్వకుండా ఆ నీటిని లిఫ్ట్ ద్వారా సొంతముగా మోటార్స్ పెట్టుకొని సాగు చేసుకొంటూ వుంటే పెనాల్టీలు వేస్తున్న విషయం వాస్తవమా? వాస్తవమైతే పెనాల్టీలు లేకుండా చూస్తారా ?

(శ్రీ) నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—పెనాల్టీలు వేస్తున్నట్లు ప్రభుత్వ దృష్టికి రాలేదు. అటువంటివి ఏమైనా వుంటే వారు తెలియచేస్తే నీరు సముద్రములోకి వృధాగా పోతుంది కాబట్టి ప్రభుత్వము సానుభూతితో పరిశీలిస్తుంది.

(శ్రీ) పి. లక్ష్మీనారాయణరావు (కోదాడ) :—కెయిల్ ఎండ్ పరియాస్ గురించి ఒక కమిటీని వేశారు. ఆ కమిటీరిపోర్టు వచ్చి ఎన్ని సంవత్సరాలైనది? దాని మీద ఏమైనా నిర్ణయం తీసుకోనబోతున్నారా? తీసుకొంటే ఎప్పుడు తీసుకొంటారు?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—ఆ కమిటీ రిపోర్టు ప్రభుత్వ పరిశీలనలో వుంది. అతి త్వరలో వాటిపైన నిర్ణయం తీసుకొని అమలు చేయటానికి ప్రయత్నం చేస్తాం.

(శ్రీ) ఎ. విశ్వేశ్వరరావు :—8, 10 బ్లాక్స్‌లో పాత నత్తెనవల్లి తాలూకా కొత్త తాలూకాలుగా 8 అయినవి. దానిలో దాదాపు 14 మైనర్ ఇరిగేషన్ స్కీములు వున్నాయి. దానిలో ఒకటైనా తీసుకొంటారా?

(శ్రీ) నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—ప్రశ్నకు మైనర్ యిరిగేషన్‌కు సంబంధం లేదు.

SHORT NOTICE QUESTIONS AND ANSWERS

Appointment of Enquiry Commission to go into the Alleged Attrocities on Harijans at Padirikuppam

170—A

S.N.Q.No. 2584-C : Sarvasri M. Venkaiah Naidu, N. Raghava-Reddy, M. Yerraiah Reddy, M. Omkar (Narsampet), Smt. M. Swarajyam, Sri M. Ramkishan Rao :—Will the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that the Government have appointed an Enquiry Commission to enquire into the alleged attrocities on Harijans at Padirikuppam;

(b) whether it is also a fact that the Chief Minister have assured in the Assembly that the enquiry will be completed by March, 1983; and

(c) whether the report will be placed on the table of the House?

(శ్రీ) ఎన్. టి. రామారావు :—(ఎ) అవునండీ.

(బి) మొదట 8—8—1983న లేక ఆ లోగా నివేదికను సమర్పించవలసిందని సంఘాన్ని కోరడం జరిగింది. కాని సంఘం చేసిన అభ్యర్థనపై

1988, మే నెల, 15వ తేదీ వరకు వ్యవధి పొడిగించటమైంది. ఆ తేదీన సంఘం తన నివేదికను సమర్పించింది.

(సి) నివేదిక ముద్రణలో వుంది. దానిని త్వరలోనే సభాసమక్షంలో వుంచడం జరుగుతుంది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—నివేదిక ముద్రణలో వుంది. ముద్రణ అయి వచ్చిన తరువాత సభా సమక్షములో వుంచుతామన్నారు. పదిరికుప్పం సంఘటనపై విచారణ చేసిన న్యాయమూర్తి తుది తీర్పులోని ప్రధానాంశాలు సభకు తెలియచేస్తారా ?

శ్రీ ఎన్. టి. రామారావు :—వివరణ సభాసమక్షములో వుంచేవరకు తెలియచేయకూడదని నేనని చేస్తున్నాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—సభాసమక్షములో వుంచేవరకు తెలియ చేయకూడదని ఎక్కడ వుంది ? ఎంక్వయిరీ జరుగుతున్నప్పుడు వివరాలు తెలియ చేయకూడదనే అర్థము వుంది. ఎంక్వయిరీ అంతా అయిపోయింది. గవర్నమెంటు చూసిన తరువాత ప్రింటింగుకి వెళ్ళినది. ప్రజలను వేధిస్తున్న సమస్య యిది. డీలెయిల్డు రెకార్డు కోరము సభాసమక్షములో వుంచుతారు. సభా సమక్షములో పెట్టేవరకు చెప్పడం మంచిది కాదనడం న్యాయము కాదు. ఆ రిపోర్టులోని అంశాలు తెలుసుకొనవలసిన రైట్ ఈ హౌసుకి వుంది. దాన్ని గురించి చెప్పవలసిన అవసరంవారికి వుంది.

శ్రీ ఎన్.టి. రామారావు :—కమీషన్ ఆఫ్ ఎంక్వయిరీ ఆక్టు ప్రకారం ఆ ఎంక్వయిరీ, చర్య పొందుపరచి ఆ రిపోర్టు యిచ్చిన 6 నెలల లోపల సభకు తెలియచేయాలి. ఆ పరిధిలో తప్పకుండా వ్యవహరిస్తాము. దురదృష్టవశాత్తు ఉద్యోగుల సమ్మెల ఈ ఆలస్యము జరిగింది. రిపోర్టు 15—5—83న వచ్చినప్పటికి కొంతవరకు సమ్మె కారణముగా వెంటనే ముద్రించలేకపోయాము, ముద్రణ అయి వచ్చిన తరువాత సభా సమక్షములో వుంచుతాను.

Sri A. Madan Mohan (Siddipet) :—Sir, the Chief Minister, initially, has promised in this House that he would cause an enquiry and then ultimately submit a report before this august House before the end of March. Now, even if he has to take refuse under the NGO's strike, that is over long back. We are getting so many things printed from the Government Printing Press. I am only presuming that this has been sent to Government Printing Press. So, such false execused will have no barings. First of all, the Government should know its responsibility. It has committed itself that it would place the report within three months. Now it is more than six months and now for them to say that it will take further time and also making a very ambiguous answer that "as soon as possible" will not satisfy the entiments and emotions of this House. Not only this House but the

people outside the House within the State are emotionally agitated about the whole issue. So, he should be very specific as to by what time he is going to place the eutire Report on the Table of the House.

(శ్రీ) ఎన్.టి. రామారావు:—3-9-83 తేదీన నివేదికను సమర్పించాలన్నాము కాని ఈ కాలాన్ని పొడిగించాలని సంఘము అభ్యర్థించిన మీదట మే 15 వరకు ఆ వ్యవధిని పొడగించడం జరిగింది.

Sri A. Madan Mohan:—Sir, we have heard this. Let him not repeat it. I made a very very specific question to the Chief Minister. He should be able to tell this House, inview of the agitated minds about this Particulas proposition, as to by what time or by what date he be will able to place the Report of enquiry onthe table of this House?

Sri N.T. Rama Rao:—Sir, immediately, as it is printed, it shall be put before this august House.

Sri A Madan Mohan:—Sir. "immediately" is not a correct word. I am asking him to specify the date or to say within a week, or within ten days.

(Interruptions)

(Bell)

(శ్రీ) ఎన్.టి. రామారావు:—ముద్రణ జరగాలి. ఎప్పుడు జరుగుతుందో నేను ఎట్లా చెప్పగలను. ముద్రణ జరిగిన తరువాత తప్పకుండా సభా సమక్షం ముందుపుంచుతాను.

Sri A. Madan Mohan :— Sir, this is not how the Government functions and much less the Chief Minister to function. He is Head of the State. He is the Chief Minister. He can certainly order the Government Printing Press to take it on priority basis and supply within a week days or 5 days. He cannot just take refuse under this ambiguity. It certainly does not enhance his prestige. He has got to be very specific about the date - and as to by what time he is going to place it on the Table of the House.

Sri S. Jaipal Reddy (Kalwakurthy) :— Sir, the Chief Minister was referring to the Commission of Enquiry. True. He said under the act that within six months the report should be placed on the Table of the House along with a note about the action taken there of. The Government can take six months time. That is the maximum period. That is not the minimum period. Secondly, if the Government has not made up its mind about the action to be taken on the Report, that is a different matter. This Report, according to the Chief minister was submitted more than 3 1/2 months back. Therefore this house has a right to know as to what are the decisions taken by the Government on the Report, what actions followed after the submission of the Report Sir, the only abjection of the Chief Minister is with regard to the printing. He has no objection with regard to the revelation of the Report. Suppose, if the Chief Minister were to say that

since the Government has not yet considered the Report; has not yet made up its mind; it would like to take more time, etc., I could have understood. The ground on which the Chief Minister took the stand was - the delay occurred in receipt of publication. Therefore the Chief Minister has no hesitation whatsoever, in revealing the Report. Therefore let the printing take its own course of time. If only the Government have the will, as Mr Madan Mohan rightly pointed out, it could be printed if only the Government have the will. I am not going into that, but the Government has no hesitation whatsoever in revealing the Report and in disclosing the Report. Since that is the case, the C. M. should have no hesitation in telling the House as to what are the basic recommendations of the Committee and as to what basic discussions were taken on the report and as to what specific actions followed the submission of the report.

9-40 a. m.

(శ్రీ ఎన్.టి. రామారావు :—జ్యుడిషియల్ ఎంక్వయిరి రిపోర్టు ప్రకారం తగిన చర్య ప్రభుత్వం తీసుకుంటుంది. ఆ విషయంలో సభ్యులకు ఏ విధమైన అనుమానం అక్కర లేదు. అ వివరాలు సభా సమక్షంలో వుంచేవరకూ ఏ విషయమూ తెలియకూడదు. సభా సమక్షంలో నివేదిక అందిన తరువాత గౌరవ సభ్యులకు నేను తెలియచేస్తాను.

Sri A. Madan Mohan :—Sir, I would like to be enlightened as to under what rules and regulations, the Chief Minister can boldly come before the August House and say that "he will not disclose and he is not suppose to disclose"....let him enlighten us. He should be able to quote the rules and regulations under which he is trying to take refuse.

(శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :— ముద్రణలో ఆలస్యం అవుతున్నదని చెప్పడం వేరు. కాని ఆ నివేదికను సభ్యులకు తెలియచెప్పటానికి సూత్రప్రాయంగా ప్రభుత్వానికి ఎలాటి అభ్యంతరం లేదు. ముద్రణలో ఆలస్యం అయితే దానిలో ప్రధాన అంశాలు ఏమిటి, సిఫార్సులు ఏమిటి, తీసుకున్న చర్యలు ఏమిటి, తీసుకున్న నిర్ణయాలు ఏమిటి అనేవి తెలుపవచ్చు కదా.

(శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—ఆ రోజు విచారణ జరగకుండా ఎట్లా చర్య తీసుకుంటాము. ఎవరిది తప్పో తెలియకుండా ఎట్లా చర్య తీసుకుంటాము అని ముఖ్యమంత్రిగారు చెబుతూ విచారణ సంఘం రిపోర్టు రాగానే వెంటనే చర్య తీసుకుంటాము అని చెప్పారు. రిపోర్టు మే 15 తేదీ సబ్‌మిట్ చేయబడింది. మూడున్నర నెలలు అయింది. ఇంత సీరియస్ విషయం మీద ప్రభుత్వం చేస్తున్న కాలయాపనవల ప్రభుత్వ శీలాన్ని శంకించవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. వారు నిబంధన కోట్ చేశారు. సభా సమక్షంలో పెట్టేలోపు సభలో చెప్పకూడదు అని ఎక్కడ వున్నది ? ఇంతకుముందు అనేక రిపోర్టులలోని విషయాలు ముందు చెప్పి తరువాత ప్రింట్ చేసి అందచేసిన సంఘటనలు చాలా వున్నాయి. అందువల్ల అటువంటి సాకును చెప్పి ఈ విషయాన్ని వాయిదా వేయవద్దు. ఇది పొలిటికల్ ఇస్యూ. సెన్సిటివ్ ఇస్యూ. ఇటువంటి ఇస్యూను కాలయాపన చేసి దాట వేయడం మంచిది కాదు. ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటో చెప్పాలి అండ్లు కట్టలేదనే విమర్శవుంది. అందువల్ల సభకు ఆ విషయాలు తెలియ చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది.

If you are convinced that it should not be disclosed, please let him enlighten us.

Mr. Speaker :- Under what rule I will direct the Government ?

(శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :-మిమ్ములను డైరెక్షన్ ఇవ్వమని నేను చెప్పడం లేదు, సభాధ్యక్షులుగా మీరు కన్వీన్ అయితే మేము కన్వీన్స్ అవుతాము.

(శ్రీ రామకృష్ణారావు :—మే 15వ తేదీ నివేదిక వాటికి అందింది. నివేదిక అందిన తరువాత ఏమి చర్యతీసుకున్నది తెలియచెయ్యాలి. ప్రింట్ చేయడానికి చర్య తీసుకోడానికి ఎంత కాలం పడుతుంది. ఎన్.జి.వో.ల స్ట్రయిక్ 15 రోజులు జరిగింది. కనుక ఆ కారణం సరైనదని అనిపించదు. మీకు ప్రెస్ మీద కంట్రోల్ లేదు. ప్రెస్‌వారికి ఇష్టం వచ్చినప్పుడు ప్రింట్ చేస్తారని చెప్పడం ఆందోళన కలిగిస్తున్నది.

(శ్రీ ఎ. జి. కృష్ణ (ఇబ్రహీంపట్నం) :—ఎన్. జి. వోల స్ట్రయిక్ వల్ల ప్రింటింగ్‌లో ఆలస్యం అయినదంటున్నారు స్ట్రయిక్‌కు వ్యతిరేకంగా వారి పోస్టర్లు ప్రింట్ చేయించటానికి....

(ఇంటరప్షన్స్)

Mr. Speaker : —Please do not deviate the isaue. I am going to the next question Mr. Madan Mohan, you made your demand for which the Chief Minister may reply.

Sri A Madan Mohan:—Sir, than you ask the Chief Minister to reply. Let him reply.

Mr. Speaker : —Will the Chief Minister add any thing?

(శ్రీ ఎన్.టి. రామారావు:—ఎప్పాయింట్‌మెంట్ ఆఫ్ కమిషన్ సెక్షన్ 4 ప్రకారం "..appropriate Government shall cause to be laid before the House of the people or as the case may be the Legislative Assembly of the State, the report if any of the Commission on the Enquiry made by the Commission under Section I together with a memorandum on the action taken there on within six months of the submission of the Report by the Commission to the appropriate Government" ఆరు నెలల వ్యవధి ఉంది. ఆ వ్యవధిలో ఏ చర్య తీసుకున్నదీ తెలుపుతానని మనవి చేస్తున్నాను.

Sri A. Madan Mohan : —Sir, this is nothing but tail-twisstng. First of all he said-"the delay was because of the N.G.Os' strike'. Secondly he said "It is under print and only after print, he would be able to place it on the Tabje of the House". Now when it was pointed out by various Hon'ble Members here, including my self that nothing prevents the Chief Minister or the Government to tell the

operative portion of the recommendations of the Commission's report, irrespective of the Government's intentions to take a decision or make a recommendation. That is a different thing.

We have not even insisted as to what the Government is going to do basing on the recommendations of the Commission, what we have asked is as to what are the recommendations and the operative portions of the Report. Then he said "No, No, it is not possible, because under the Commission of Enquiries Act, he is not suppose to disclose it". Then we have questioned and asked him to try and quote the rules and regulations under which he is trying to take refuse. Then, he has miserably failed in quoting that. Now he is only trying to say that he can have some more time. This is the delaying tacktics. We suspect the intention of the Government. That is what I am tryiny to tell you. Why I am saying this is- because immediately when this Government came into power, such things started eappening. No oniy here but this was followed up immediately in my Constituency in Ibrahimpur, where we have gone and in number of other places in the State, through out the length and breadth of the State. Sir, you would appreciate that I was on record even recently when some murder took place of a women in a particular village in Prakasam District, I said this speaks to the trend after the advent of this Government where the neo-rich, neo-feudal plus unsocial elements have joined and colluded together to take the whole society into cransom and this is what we are agitating. Not only that,we are only reflecting the people who are living andwho wouldlike to like as peaceful citizens in this State and this Government has deliberately, willfully and intentionally giving refuse to such type of people by delay ng these tackties, We will protest we will agitate not only here in this House and if it comes even outside the House, we willnot leave that point. We will mobilise the people. We have been trying to adopt respect and norms of tradition of this democracy but he is forcing us not to. It is not such a simple way to be taken in a lighter manner, not in a casual manner and not in such an indifferent attitude of the Chief Minister, He has got to say that. After all nothing prevents him to say as to what are the operative portions of the recommendations of the Commission.

Mr. Speaker:— Nothing compells him and nothing prevents him also.

Sri A. Madan Mohan:— No, Sir. It is exactly what we have questioned. It is exactly the questioning of the bonafides of the Chief Minister. It is exactly where we suspect the bonafides of this Government.

Sri M. Venkaiah Naidu:— Sir, it would be better to arrive at some conclusion and take action also. వారు చెప్పినట్లు ఉండేటట్లు

ప్రకారం యీ సభలో ఆ సిఫారసులతోపాటు వారు తీసుకున్న చర్యలగురించి చెప్పడానికి 6 నెలల టైము వుంది. చట్టం గురించి మాట్లడడం లేదు. 6 నెలలు గాకుంటే 6 సంవత్సరాల టైము వుంది.

9-50 a m. Even if you do not lay it before the House, the House cannot do anything. But after five years, the report will have to be laid on the Table of the People instead of the House. ఆ విధమైనటువంటి పాలసీ తీసుకొని మాకు టైము వుందని ముఖ్యమంత్రిగారు అనడం విచారకరం. I never expected the Chief Minister to take such a stand. If he is having any difficulty or any problem, he could have explained stating that this is the difficulty, I am having. One excuse he has given is that the report under print. సెప్టెంబరులో అదే మాట చెబుతున్నారు. ఆరు నెలల టైము వుంది, అప్పటిదాకా వేచి వుండుమని ముఖ్యమంత్రిగారు చెప్పడం మంచిది కాదు.

What is preventing the Chief Minister from disclosing the important recommondations of the Committee or findings of the Committee? What is the difficulty the Chief Minister is having? ప్రెస్‌లో లేటు అయిందని ఏదో చెబుతున్నారు. ప్రభుత్వానికి చెప్పడానికి వున్నటువంటి యిబ్బంది ఏమిటి? లేని యిబ్బందులను సృష్టించుకొని ముఖ్యమంత్రిగారు ఎందుకు యిబ్బంది పడుతున్నారు.

శ్రీ యం. కిషన్ రావు:— ఈ ప్రభుత్వానికి యీ విషయాన్ని ఎంతో శీఘ్రముగా ఆలోచించాలనే ఆవేదన వుంది. ఆ ఆవేదనతో మాత్రం చెబుతున్నాము.

(ఇంటరప్షన్స్)

ఎవైతే ఆరు నెలల్లో ప్రవేశపెడుతామని చెప్పామో, ఆ విధంగా పెట్టడం జరుగుతుంది.

(ఇంటరప్షన్స్)

మిస్టరు స్పీకరు:— వారి అభిప్రాయం వారు చెబుతారు, చెప్పనివ్వండి.

Sri M. Venkaiah Naidu:—Sir, he is not the Chief Minister. You must come to our rescue. He has no business to say that.

Mr. Speaker :—He is not replying. He is telling

(Interruptions)

శ్రీ యం. కిషన్ రావు:—ఆరు నెలల్లో పెడుతామన్నాము, ఆరు నెలలు దాటిన తరువాత పెట్టకపోతే అడగండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎస్. ఉయపాల్ రెడ్డి:—ఆన్ పాయింటు ఆఫ్ ఆర్డరు సర్. కిషన్‌రావు గారు మేము అంటున్నారు. వారు ప్రభుత్వ ప్రతినిధి ఎప్పుడు అయినారో మీకు తెలియదు ప్రశ్నోత్తరాల సమయములో ముఖ్యమంత్రిగారు, సంబంధిత మంత్రి గారు గాని ప్రశ్నలకు జవాబు యివ్వాలి, మంత్రి తరపున, ముఖ్యమంత్రిగారి తరపున, ప్రభుత్వం తరపున సమాధానం గాని సంజాయిషీ గాని చెప్పే అధికారం ఏ సభ్యుడికైనా వుందా?

(ఇంటరప్షన్స్)

మిస్టరు స్పీకరు:—సమాధానం కాదు.

శ్రీ ఎన్.టి. రామారావు:—అధ్యక్షా, మీరు అనుమతి యిచ్చిన తరువాత మా సభ్యులు మాట్లాడుతున్నారు. నిందారోపణ చేయడం మంచిది కాదు.

Sri. M. Venkaiah Naidu:–Sir, we want a reply from the Chief Minister. He has not replied.

మిస్టరు స్పీకరు:—వారు రెండుసార్లు చెప్పారుగదా.

శ్రీ ఎ. మదన్ మోహన్:—ఏమి చెప్పారు?

శ్రీ ఎన్.టి. రామారావు:—ఆరునెలల లోపల సభా సమక్షమునందు వుంచుతామని మనవి చేస్తున్నాను.

Sri A. Madan Mohan:–No, no. We will protest against this.

Mr. Speaker :- We shall now go to the next question please.

(Interruptios)

You cannot compel the Government to do a particular thing.

Sri A. Madan Mohan:–We have tried to be very pursuasive we have tried to enlighten the Chif Minister as to the functions of the Chief Minister and his duties and responsibilities. It is very unfortunate....

(Interruptions)

Iam not yielding. I have not used any derogatory word, I have not employed any unparliamentary thing. I have said again and again that we have tried to persuade the Cheif Minister about his responsibility as the Chief Minister of the State and trying to bring to his notice and attention that this issue is very sencitive issue. On this issue a wi'h the advent of the Government the Chief Minister was very emotionally saying that he is very much concerned about the welfare of the hari'ans. He said that he will cause a judicial enquiry and place it before the end of March, Now he has failed in that. I say that the Government as a whole has failed in this point. And again now he saved

the delay was because of the N. G. G.Os strike. We have persuaded him make us know the operative portion of the commission's reoprt which he has refused. Now he says that since he has six months to do so he could present within six months. Our protest is that the Government and also the Chief Minister has no sincere intention to protect the interests of weaker sections particularly Harijans

(No, no)

I am saying this, this my right to say.

(No, No)

This is my right. I still protest. Not only are they shedding crocodile tears, the Chief Minister has been very pretentive in trying to sympathise with this section. He was concerned only with the vote catching than protecting the interest of the weaker sections. As a protest against this hypocratic attitude and insincere approach and willfully trying to delay the matter, my party lodges a protest against this and we are staging a walk-out.

(The Members belonging to Congress-I Party staged a walk-out)

Sri S. Jaipal Reddy:— I am very sorry to note that the Chief Minister has not appreciated the sensitive nature of the explosive issue nor has he appreciated the gravity of the situation. Sir when the Chief Minister order judicial enquiry, he gave an impression that he had experienced the sense of urgency on the matter. The report was submitted three and a half months back and he was obliged to tell the House as to what action he had taken. The report it self his taken four months for submission. After the report is submitted another 3 1/2 months have elapsed. Since the Cheif Minister has not initiated action and disclosed the operative portion of the report and has not taken any decision or action on report submitted on this very tragic and impartant issue, it only shows that the Government is not really concened about the sense of insecurity that evidenced Harijans. As a protest agaist the failure of the Government in this very vital aspect, I stage a walk out.

(At this stage Sri S. Jaipal Reddy of the Janata Party staged a walk-out)

(Some Members were seen raising their hands to put some supplementaries)

10-00 a.m. Sri M. Venkaiah Naidu:—There cannot be any relavant question or supplementary on a walk-out. I only submit to the House that whenever a Member wants to stage a walk-out, he got a right to do so,

Let them appreciated the sentiments of the Hon. Members and hear what they have got to say. If they want to refuse anything or have got some criticism. If they feel that their stand is correct, we cannot help it. But they have got other opportunity to raise like discussion during Budget and by raising through some motions. Let them help the House to function innormalcy.

(శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ :— అధ్యక్షా, ఆ నివేదిక వ్యవహారాన్ని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఇందులో విచారణ జరిగింది. కొన్ని అనివార్య కారణాలవల్ల అది పింటు కాలేదని అన్నారు. దాని కంక్లూజన్స్ చెప్పమని మేము కోరాము. అవి చెప్పడానికి నిబంధనలు ఏమీ అడ్డు రావడంలేదు. మేము వారిని కన్విన్స్ చేయడానికి ప్రయత్నం చేసాము. అది చెప్పడంలో తటపటాయింపులు జరుగుతున్నాయి. అది అనుమానానికి తావు ఇచ్చే ధోరణిగా ఉంది. అందరం కేకలు వేసుకుంటే అపోజిషను వారు 10 మందే ఉన్నారు, తగ్గిపోతారు అనుకుంటే న్యాయం మరుగున పడిపోయి హరిజనులమీద జరిగిన అన్యాయాలను సమర్థిస్తున్నారనేదానికి తావు వస్తుంది కనుక దీనిని అర్థం చేసుకోండి. దానిని నివృత్తి చేయడానికి ఇక్కడ మేము మా శక్తివంచనలేకుండా కృషి చేస్తున్నాము, అంతకన్నా ఏమీ లేదు. ముఖ్యమంత్రిగారు దానిని గమనించడంలో, దానిని కాంచ్ కావడంలో తటపటాయింపులు జరగడం మంచిది కాదని మేము అభిప్రాయ పడుతున్నాము. ఆ వైఖరిని మీరు మానడం లేదు కనుక మా పార్టీ తరపున మేము వాకవుట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ. సభ్యులందరూ సభనుంచి వాకవుట్ చేసిరి)

(శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :— అధ్యక్షా, పదిరికుప్పం సంఘటనకు ఎవరు బాధ్యులు, ఎవరు ఈ సంఘటన చేసారు అనే విషయంపైన ఆనాడు చర్చ జరిగింది ఈనాడు మళ్లీ దానిని గురించి చెప్పవలసిన అవసరం లేదు. హరిజనుల మీద తరతరాలుగా జరుగుతున్నటువంటి అన్యాయాలకు, అక్రమాలకు, అత్యాచారాలకు బాధ్యులు ఎవరు అనే విషయం లోకానికి తెలుసు. ఈనాడున్న ఇస్యూయొక్క సీరియస్‌నెస్‌ను ఈ సభ దృష్టికి తీసుకొని వచ్చి ఆనాడు కొత్తగా ముఖ్యమంత్రిగా వచ్చిన (శ్రీ ఎన్. టి. రామారావుగారిని వెంటనే న్యాయ విచారణ చేయించండి అంటే, నేమ మార్చిన తేదీ లోపల దానిని పూర్తి చేయాలని కోరితే వారు అంగీకరించారు. జుడిషియల్ ఎంక్వయిరీకి వారు కొంత సమయం కావాలని అంటే ఇచ్చామని అన్నారు. దానిని నేను కూడా అంగీక

రిస్తున్నాను. వారు సమయం ఇచ్చిన తరువాత, రిపోర్టు ఇచ్చిన తరువాత—మే 10వ తేదీన మీకు రిపోర్టు వచ్చిన తరువాత ఇంతవరకు నిర్దిష్టమైన చర్య తీసుకోక పోవడం విచారకరం. మాకు 6 మాసాల వ్యవధి ఉందని అప్పటివరకు వెయిట్ చేస్తామని చెప్పడం మంచిది కాదు. అది ఏమాత్రం హరిజనుల మీద జరిగేటటువంటి అత్యాచారాలను నివారించడంలో ఈ ప్రభుత్వం శీఘ్రంగా ఆలోచిస్తుందనే భావాన్ని కలిగించడానికి సహకరించే విధంగా లేనే లేదు. ఎవరో ఒకరిపైన అభాండాలువేసి రాజకీయంగా దుమ్మెత్తిపో యాలని మాకు కాని మా పార్టీకి కాని లేనేలేదు. మా ఉద్దేశం అది కాదు. Our stand has been very clearly put forth and it will be clear when once the report comes from the Government. మీరు ఎందుకు అందోళన చెందుతున్నారో నాకు అర్థం కావడం లేదు. ఎందుకు మాట్లాడనీయకుండా చేస్తున్నారో అర్థం కావడం లేదు. దీనివల్ల వచ్చే ఉపయోగం ఎమిటి? దీనివల్ల మీమీద వచ్చే అభిప్రాయం ఎమిటో అర్థం చేసుకోండి. హరిజనులపై జరిగిన సంఘటన గురించి, జరిపిన న్యాయ విచారణ గురించి సభకు తెలియజేయడం విషయంలో, దానిమీద సత్వర చర్య తీసుకునే విషయంలో ప్రభుత్వం చూపిస్తున్న తటపట వైఖరికి నిరసనగా భారతీయ జనతా పార్టీ తరపున మా పార్టీ సభ్యులందరం వాక్ అవుట్ చేస్తున్నాను.

(భారతీయ జనతా పార్టీ సభ్యులు సభనుంచి వాకవుట్ చేసిరి)

శ్రీ ఎమ్. రామకృష్ణారావు:—ఇదివరకు ఈ సంఘటన గురించి చర్చించి నప్పుడు పరిహారాలన్నీ జుడీషియల్ ఎంక్వయిరీ వేయాలని చెబితే దానికి ముఖ్యమంత్రిగారు అంగీకరించారు. తరువాత మే 10 వ తేదీకి ఆ నివేదిక వచ్చిందని చెబుతున్నారు. ఇప్పుడు ఈ హౌసులో ఆ నివేదిక వివరాలు తెలపడానికి అది పిన్‌టు కాలేదని, అది తెలపడానికి మాకు ఇంకా 6 మాసాల వ్యవధి ఉందని అంటున్నారు. ఈ హౌసుకు తెలపడానికి వైము తీసుకుంటామని చెప్పడం మంచిది కాదు. దానికి మా సి.పి ఎమ్ పార్టీ తరపున అనమ్మతి తెలియజేస్తు మా పార్టీ సభ్యులందరం వాకవుట్ చేస్తున్నాము.

(సి.పి.ఎమ్. పార్టీ సభ్యులందరూ సభనుంచి వాకవుట్ చేసిరి)

శ్రీ ఎన్.టి. రామారావు:—అధ్యక్షా, గౌరవసభ్యులు ఇప్పుడే చెప్పారు. ఎవరో చెబితే జుడీషియల్ ఎంక్వయిరీ వేసామని చెప్పారు. అనాడు ఎవరూ చెప్పకుండానే ఆ సంఘటన జరిగిందని తెలిసిన వెంటనే నా అంతట నేనే హెలికాప్టరు

మీద వెళ్లాను. ఆ స్థానంలోనే జుడీషియల్ ఎంక్వయిరీ వేసాను. ఇది ఎవరో చెబితే వేసారు, ఎవరో చెబితే జరిగిందని చెప్పడం అసత్యమని మనవిచేస్తున్నాను. ఆ విషయాలు చాచామని చెప్పడం, హరిజనులకు సంక్షేమం జరుగదని మనవి చేయడం మంచిది కాదు. అది మా పార్టీ విధానాన్ని విమర్శించడం అని మనవి చేస్తున్నాను. ఎప్పటికి ఈ సమాజంలో బలహీన వర్గాలకు కాని హరిజన, గిరిజనులకు కాని దోర్హిం జరుగదు. వేదవారి కోసం, బడుగు వర్గాలవారి కోసం మా కార్యక్రమాలు జరుగుతున్నాయని మనవి చేస్తున్నాను. ఈ విధంగా ఆరోపణలు చేయవద్దని, ప్రభుత్వం యొక్క ఆత్మశుద్ధి, మానసిక పరిశుద్ధిని గుర్తించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. గోపాల్ (పుంగనూరు):—అధ్యక్షా, పదిరికుప్పంలో జరిగినటువంటి అవాంఛనీయ సంఘటనకు సంబంధించిన నివేదికను ప్రభుత్వం సభకు సమర్పించడంలో జరిగినటువంటి అవ్యాయానికి, లోపానికి, ఆలస్యానికి నిరసనగా మా అభ్యుదయ తెలుగు దేశం పార్టీ తరపున నేను వాకవుట్ చేస్తున్నాను.

(అభ్యుదయ తెలుగు దేశం పార్టీ తరపున ఆయన సభనుంచి వాకవుట్ చేసిరి)

శ్రీ టి. ఎన్. శ్రీనివాస రెడ్డి:—అధ్యక్షా, ఈ పదిరికుప్ప సంఘటనలో జరిగిన జుడీషియల్ ఎంక్వయిరీ రిపోర్టును సభకు సమర్పించని కారణంగా దానికి నిరసనగా మా పి.డి.ఎఫ్. పార్టీ తరపున వాకవుట్ చేస్తున్నాము.

(పి.డి.ఎఫ్. పార్టీ సభ్యులు సభనుంచి వాకవుట్ చేసిరి)

Plying of Non-Stop A.P.S.R.T.C. Buses between Srikakulam and Visakhapatnam

170–B

S. N. Q. No. 2584–(D). Kum. Tripurana Venkataratnam (Cheepurupalli):—Will the Minister for Transport be pleased to state:

(a) whether it is a fact that the non-stop buses of the A.P.S.R.T.C. plying between Srikakulam and Visakhapatnam have been cancelled ;

(b) so, if the circumstances that led to this situation ;

c) whether it is a fact that new bus services from Anakapalli to Srikakulam have been introduced ; and

(d) if so, the reasons therefor ?

రవాణాశాఖా మంత్రి (శ్రీ ఎన్. సత్యనారాయణ):— (ఎ. బి.) :కాదండీ. నిబ్బంది శక్తి సామర్థ్యాలను మరింత ఉత్తమంగా వినియోగించుకొంటూ వాహనాల వినియోగాన్ని మెరుగుపరచే నిమిత్తం శ్రీకాకుళం, విశాఖపట్టణం మధ్య నడుపుతున్న నాన్ స్టాప్ బస్సులను, అనకాపల్లి వరకు పొడిగించడం జరిగింది. ఈ బస్సులు విశాఖపట్టణంలో మాత్రమే ఆగుతాయి. అయినప్పటికి, ప్రజాభిప్రాయాన్ని గమనించిన మీదట 1988 ఆగస్టు 22 నుండి శ్రీకాకుళం, విశాఖపట్టణం మధ్య కొన్ని నాన్ స్టాప్ సర్వీసులను తిరిగి ప్రవేశ పెట్టారు ప్రస్తుత సర్వీసుల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి :

1. విశాఖపట్టణం, శ్రీకాకుళం మధ్య నాన్ స్టాప్ సర్వీసులుగా 24 సింగిల్ ట్రిప్పులు.

2. విశాఖపట్టణంలో ఆగే ఏర్పాటుతో అనకాపల్లి, శ్రీకాకుళం మధ్యన 16 సింగిల్ ట్రిప్పులు. దీని ఫలితంగా విశాఖపట్టణం, శ్రీకాకుళం మధ్యన లోగడ 80 ట్రిప్పులు వుండగా ప్రస్తుతం 40 ట్రిప్పులు నడుపుతున్నారు.

(సి) కాదండీ.

(డి) ఈ ప్రశ్నకు తావు లేదు.

కుమారి టి. వెంకటరత్నం :—అధ్యక్షా, శ్రీకాకుళం, విశాఖపట్టం మధ్య ప్రతి గంటకు ఒక నాన్‌స్టాప్ బస్ నడిచేది. అదేవిధంగా విశాఖపట్టణం, శ్రీకాకుళం మధ్య ప్రతి గంటకు ఒక నాన్‌స్టాప్ బస్ నడిచేది. ఏ కారణాలవల్ల వాటిని అనకాపల్లి వరకు పొడిగించారు ? ఏ కారణాలవల్ల ఆ నాన్‌స్టాప్ బస్‌లు రద్దు చేశారు ?

10-10 a. m. శ్రీ ఎన్. సత్యనారాయణ :— శ్రీకాకుళం, విశాఖపట్టణం మధ్య ఒక రౌండు ట్రిప్ చేయడానికి 4 గంటలు అయ్యేది. యాక్టు ప్రకారంగా వారు 8 గంటలు చేయవలసిన అవసరం ఉంది. 8 సింగిల్ ట్రిప్స్ చేయాలని మాట్లాడితే వారు ఒప్పుకోలేదు. అందుచేత అనకాపల్లివరకు పొడిగించి 8 గంటలు సర్వీసు

ఉండేట్లు చేసారు కాని దానిని రద్దు చేయలేదు. అటువంటి దానిని అనాకాపల్లి నుంచి పొడిగించి సర్వీస్ ఉండేటట్లుగా వారు చేసినారు. కాని దీనిని రద్దు చేయలేదు. ఆ తరువాత కార్మిక సంఘాలు ఒప్పుకున్నాయి. కనుక శ్రీకాకుళం నుంచి అనకాపల్లి వరకు 16 ట్రిప్పులు నడుస్తున్నాయి. ఇదివరకు 80 సింగిలు ట్రిప్పులు ఉన్నచోట 40 సింగిలు ట్రిప్పులు విశాఖపట్టణం శ్రీకాకుళం మధ్యలో ఉన్నాయి తరువాత 24 నాన్ స్టాపు శ్రీకాకుళం నుంచి విశాఖపట్టణం వరకు పొడిగించారు.

కుమారి టి. వెంకటరత్నం :— పూర్వం ప్రతి గంటకి శ్రీకాకుళంనుంచి విశాఖపట్టణం నాన్ స్టాప్ లేకపోతే విశాఖపట్టణం నుంచి శ్రీకాకుళం నాన్‌స్టాప్ అయితే మాకు ఏమీ ఇబ్బంది ఉండేది కాదు. ఇక్కడ 8 గంటలకు నాన్ స్టాప్ వైజాగు బయలుదేరితే అక్కడ 9 గంటలకు విశాఖపట్టణం శ్రీకాకుళం నాన్‌స్టాప్ బయలు దేరేది. మరి ఒక విధంగా చెప్పాలి అంటే విశాఖపట్టణం నుంచి శ్రీకాకుళంకి మధ్య ప్రయాణీకులు ఎక్కువగా తిరుగుతూ ఉంటారుగాని అనకాపల్లి నుంచి శ్రీకాకుళానికి ఏ విధంగాను చెప్పద కనెక్షన్ ఉండదు. ఒక వేళ ఈ అనకాపల్లి నుంచి ఒక్కొక్కసారి ఎక్కువ మంది ఫిలప్ అయిపోయి మేము వైజాగులో చెయిటు చేసినా సరే మాకు బస్సులో టికెట్ దొరకని ఇష్యూ ఒకటి ఉంది. ఇంకొక మెయిన్ ఇష్యూ మీ దృష్టికి తీసుకువస్తున్నాను. శ్రీకాకుళం బయలు దేరేటప్పుడు కొన్ని బస్సులకు రిజర్వేషన్ ఆఫ్ టికెట్సు అని మేము వెళ్లితే ఇస్తున్నారు. కొన్నిబస్సులకు రిజర్వేషను ముందు లేదండి మీకు బస్సులోనే ఇస్తాము అంటారు. ఆ పోలసీ సరిగా లేదు. ఏ బస్సులో రిజర్వేషను చెడుతున్నారు కొన్ని బస్సులలో రిజర్వేషనులు ఎందుకు పెట్టడంలేదు ? ఆ పోలసీ ఏమిటో తెలియడంలేదు. అదే విధంగా గోదావరి లింకు ఎక్స్‌ప్రెస్ అనేది చాల పెద్ద సమస్యగా ఉంది. గోదావరి ఒక రోజు తొమ్మిదిన్నరకు వెళ్లుతుంది ఒక రోజు పది గంటలకు వెళుతుంది విశాఖపట్టణం. మరి గోదావరి లింకు అని పెట్టి బస్సు గోదావరి ఎక్స్‌ప్రెస్ ఒక అరగంట లేటు అయినా ఆ బస్సు ఆ ట్రిప్పును వచ్చేవరకు పోకుండా ఆగాలి. రోజు ముందు అయినా వెళ్లుతుంది లేకపోతే ఒక్కొక్క రోజు రాదు. ఇంతకుముందు కూడా ఈ సభలో చాల తంప్లయింట్సు చేశాము. ముఖ్యంగా మంత్రిగారిని కోరేది ఏమిటంటే 16 బస్సులు అనకాపల్లినుంచి అక్కరలేదు మరి మీ యూనియన్ వారితో వర్కర్సుతో ఏమీ మాట్లాడుతారోగాని ముందు వున్న ప్రకారం ప్రతి గంటకి విశాఖపట్టణంనుంచి—శ్రీకాకుళం, శ్రీకాకుళం నుంచి—విశాఖపట్టణం నాన్ స్టాప్ బస్సులు ఇవ్వమని కోరుతున్నాను. దీనికి మంత్రిగారు ఒక హామీ ఇవ్వాలి.

శ్రీ యస్. సత్యనారాయణ:—అధ్యక్షా, ఇప్పుడు సరిపోకుంటే 80 ట్రిప్పులు ఉన్నచోట ఇప్పుడు 40 చేశాము. శ్రీకాకుళం మధ్య విశాఖమధ్య 24 ట్రిప్పులు ఉన్నాయి. అయినా అని సరిపోకుంటే ఒకవేళ సౌకర్యవంతంగా లేకుంటే వాటిని తప్పకుండా చూస్తాము. గోదావరి ఎక్స్‌ప్రెస్‌కి లింకు విషయం కూడా పరిశీలిస్తాము.

కుమారి టి. వెంకటరత్నం:—ఇంతకుముందు కూడా సభలో చాలాసార్లు వచ్చింది. ఇంకా పరిశీలించడం ఏమిటి?

శ్రీ ఎస్. సత్యనారాయణ:—ఇంతవరకు సరిగా లేకుంటే మరల పరిశీలిస్తాము.

శ్రీమతి టి. వెంకటరత్నం:—వారిష్టమువచ్చినట్లు మార్చేస్తారు. ఒక పేపరు ప్రకటన కూడా ఉండదు. ఇది ఏమీ బాగాలేదు.

శ్రీ ఎస్. సత్యనారాయణ:—ఏవిధంగా అయినా గోదావరి ఎక్స్‌ప్రెస్ దిగినటువంటి ప్రయాణికులకు సౌకర్యం కలిగించే విధంగా తప్పకుండా పరిశీలిస్తాము.

శ్రీ టి. శీతారాం (అముదాలవలస):—ఇప్పుడు వైజాగుకి నెనిసిటీ ఉంది. వైజాగునుంచి వచ్చినటువంటి వారు అనకాపల్లివరకు పోవచ్చు. డైరెక్టుగా శ్రీకాకుళంనుంచి అనకాపల్లికి అంత అవసరం లేదనినేను భావిస్తున్నాను. అంతేగాని శ్రీకాకుళంనుంచి అనకాపల్లికి అవసరం లేదని కాదు. ఇప్పుడు మంత్రిగారు నాన్ స్టాప్ సర్వీసెస్ 24 అని చెప్పారు. సింగిల్ స్టాప్ సర్వీసెస్ 80 నుంచి 40 కి పెంచాము. అని అంటున్నారు. అది వాస్తవం కాదు. ఒకవేళ కేవలం అవి తిరిగితే రిపోర్టు మేరకు వస్తున్నాయి గాని అవి అసలు రావడంలేదు అని నేను సభాముఖంగా సవాలు చేసి చెబుతున్నాను. ఈ రోజు లైనులో క్యూలో నిలబడి శాసనసభ్యులము, మేము అడిగితే అక్కడ ఉన్న అథారిటీస్ అందరూ కూడా సరిఅయినటువంటి సమాధానం చెప్పనటువంటి స్థాయిలో ఉన్నారు. మరి ఇక్కడ ప్రజానీకం ఎంత బాధ పడుతున్నారు అనేటటువంటిది కూడా మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను.

శ్రీ ఎస్. సత్యనారాయణ:—సభ్యుల అభిప్రాయమే వాస్తవమయి ఒకవేళ నాకు ఇచ్చిన రిపోర్టు సరికాకపోతే ఒకవేళ అక్కడ ఆ విధంగా లేనట్లయితే నేను చర్య తీసుకుంటాను.

MATTERS UNDER RULE 329.

re: Harassment of Sri Narasimuloo, Assistant Wireman in Nakrekal Police Station, Nalgonda District.

శ్రీ ఎన్. టి. రామారావు :—అధ్యక్షా, విప్పర్తిలో రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డుకి చెందిన అసిస్టెంటు వైర్‌మెన్ మాదరి నర్సింహాను నకరికల్ పోలీసు స్టేషను వారు ఐ.పి.సి. 379 వ సెక్షను క్రింద క్రయిము నంబరు 114/83 కేసులో 29-8-19 83 న అరెస్టు చేశారు. ఆయనను 27-8-83 న అరెస్టు చేయలేదు. 4000 రూపాయలు విలువచేసే కండక్టరు వైరు చోరీ అయిందని రూరల్ యూనిట్ నల్లగొండకు చెందినటువంటి ఎడిషనల్ అసిస్టెంటు ఇంజనీరు ఫిర్యాదు చేయగా నకరికల్ పోలీసువారు ఐ.పి.సి. 379 సెక్షను క్రింద క్రయిము నంబరు 114/83 కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. 29-8-83 లో నకరికల్ సబ్ ఇన్స్‌పెక్టరు విప్పర్తిలో ఉంటున్నటువంటి అసిస్టెంటు వైర్‌మెన్ ఎం. నరశింహా మీద కటంగూరులో ఉంటున్నటువంటి ప్రయివేటు కేబులు లేబరు కామాటి వెంకయ్య మీద అనుమానం రాగా వారిని పిలిపించి ప్రశ్నించారు. తాము దొంగతనము చేసినట్టు ఒప్పుకుని చోరీ అయిన ఆస్థిని స్వాధీనం చేస్తాము అన్నారు. 29-8-83 న సాయంత్రం 7 గంటలప్పుడు వారిని అరెస్టు చేసి పండగబల్లారు సమక్షంలో వారి ఒప్పుదల వాగ్మూలాన్ని రికార్డు చేశారు. చోరీ అస్థులను స్వాధీనం చేసుకోడానికి గాను అదే రోజు రాత్రి 8-15 గంటలప్పుడు విప్పర్తికి తీసుకువెళ్ళారు. మాదరి నరశింహా ఇంటిని సమీపిస్తూ ఉండగా ఆయన పరుగు తీయడం ప్రారంభించారు. పోలీసులు ఆయనను వంబడించగా ఆయన క్రింద పడ్డారు. దెబ్బలు తగిలాయి. పోలీసులు పట్టుకున్నారు. తరువాత వారు నరశింహం ఇంటికి తీసుకు వెళ్ళారు. ఆ ఇంటిలోనుండి వెయ్యి రూపాయలు విలువచేసే 35 కిలోల కండక్టరు వైరును స్వాధీనం చేసుకున్నారు. ఇంతకు ముందు డివిజినల్ ఇంజనీరు ఎడిషనల్ ఇంజనీరు కొంత మంది యూనియన్ లీడర్లు 29-8-83 న మధ్యాహ్నం 12 1/2 గంటలప్పుడు నకరకల్ పోలీసు స్టేషనుకి వచ్చి మాదరి నరశింహాను విడుదల చేయవలసిందిగా సర్కిల్ ఇన్స్‌పెక్టరుని కోరారు. వారికి ఈ నేరముతో సంబంధం ఉందో లేదో అనే విషయంలో పరిశీలన ఉంది వారు నిరోషులు అని తేలినట్లయితే వారిని విడిచిపెడతాము అని నకరికల్ సర్కిల్ ఇన్స్‌పెక్టరు వారితో వినయంగా చెప్పారు. 29—8—83 వ నల్గొండ పట్టణంలో మధ్యాహ్నం రెండు న్నర గంటలనుంచి రాత్రి 8 గంటలవరకు విద్యుత్ సరఫరా ఆగిపోయింది

ఉద్యోగుల విద్రోహ చర్యలవల్ల ఇలా జరిగిందని డివిజనల్ ఇంజనీరు పోలీసుల వాలీసువారికి 29-8-83 ఉదయం స్వయంగా చెప్పారు. ఆ మధ్యాహ్నం నల్గొండ జాయింటు కలెక్టరు కూడా ఆయన ఆ విషయం తెలియజేశారు. 30-8-83 న విద్యుచ్ఛక్తి ఉద్యోగులు పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేసుకుంటూ నల్లగొండలో ఊరేగింపుకి వెళ్లి జాయింటు కలెక్టరుకి ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు. మరి నరసింహను 30-8-83 న నల్గొండలోని హెడ్ క్వార్టర్సు హాస్పటలులో డ్యూటీ మెడికల్ ఆఫీసరు ముందు హాజరు పరిచారు. డి. ఎం. ఓ. గారు ఆయనకి చికిత్స చేశారు. తనకు తానుగా కిందపడగా ముఖముమీద వీపు మీద దెబ్బలు తగిలాయని ఆయన డాక్టరుతో చెప్పారు. మాదరి నరసింహను కామాటి వెంకటయ్యను 30-8-83 న నల్గొండ జిల్లాలోని జుడిషియల్ ఫస్టు క్లాసు మేజస్ట్రీటు సమక్షంలో హాజరు పరిచారు. 3-9-83 వరకు జుడిషియల్ కస్టడీకి రిమాండు చేయడం జరిగింది. తన పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించడంగాని తనను కొట్టడం గాని జరగలేదని మాదరి నరసింహ మేజస్ట్రీటుగారికి తనంతట తాను తెలియజేయగా మేజస్ట్రీటు దానిని రికార్డు చేశారు. 30-8-83 న నిందితులను జామీను మీద విడుదల చేశారు. జిల్లా అంతటా విద్యుచ్ఛక్తి సరఫరాను ఆపి వేస్తామని విద్యుత్ సిబ్బంది బెదిరించారని చెప్పడం సరి అయినది కాదు. పై సంఘటన వల్ల ఏ ఒకరుగాని భయభ్రాంతులు కాలేదు. మాదరి నరసింహ 30-8-83న జామీన్ మీద విడుదల అయిన తరువాత, యూనియన్ ఆఫీసుకు వెళ్ళి చెప్పిన తరువాత, సిబ్బంది ఏ గలాభాచేయకుండా, ప్రశాంతంగా అక్కడ నుండి వెళ్ళిపోయారు. ఇపుడు పరిస్థితి మామూలుగా ఉంది.

శ్రీ ఎం. రామకృష్ణారావు:—అధ్యక్షా, నరసింహులును 29న అరెస్ట్ చేశారని అన్నారు. అది కాదు. అతన్ని ఇక్కడ 27న అరెస్ట్ చేశారు. 30వ తేదీన రాఘవ రెడ్డి గారు స్పీకర్ దృష్టికి తీసుకొని వచ్చిన తరువాతనే, అతన్ని మేజిస్ట్రేట్ దగ్గర పోలీస్ దుర్యోధన్ చేయడం జరిగింది. 20-28 తేదిలలో అతన్ని విడుదల చేయలేదు. పోలీసులు యింకో కొత్త పద్ధతి మొదలు పెడుతున్నారు. మేజిస్ట్రేట్ ముందు తీసుకొని పోయే ముందు మర్చియా ఇంటెరోగేషన్ యిచ్చి, తెలియని పరిస్థితిలో ఆయన్ను తీసుకొని పోతారు. ఆ విధంగా చేసినందువల్ల, అతను చెప్పినవిధంగా మాజిస్ట్రేట్ ముందు చెబుతాడనే ఉద్దేశముతో పోలీసులు ఇపుడు కొత్తగా ఈ ఇంటెరోగేషన్ పద్ధతి ప్రారంభించారు. అతని వంటిమీద

వున్నవి దెబ్బలు గాని, పారిపోతె క్రింద పడి తగిలిన దెబ్బలు కావు. నిష్పాక్షికంగా ఒక ఎంక్వయిరీ ఆఫీసరును వేసి పరిశీలిస్తే ఇంటిమీద వున్నవి దెబ్బలు అనేది క్లియర్‌గా తెలుస్తుంది. కాబట్టి అర్ డి.ఒ. ద్వారా గాని కలెక్టరుతోగాని ఎంక్వయిరీ చేయించి, వాస్తవ పరిస్థితిని తెలుసుకోవలెనని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. సమ్మయ్య:—అధ్యక్షా, నరసింహులు గారిని 27వ తేదీన అరెస్టు చేసి, దాదాపు మూడు రోజులు అతన్ని హింసించారు. పోలీసుల కథనం ప్రకారం 29వ తేదీన అరెస్టు చేశారని ముఖ్యమంత్రి గారు అన్నారు. అతను పారిపోతూ వుంటే పడిపోతె దెబ్బలు తగిలాయన ముఖ్యమంత్రిగారు అన్నారు. మరొకచోట ఆసుపత్రికి తీసుకొని వెళ్ళేటప్పుడు, క్రింద: డి ముఖం మీద, వెన్ను మీద దెబ్బలు తగిలాయని అన్నారు. ముందుకు పడితె ముఖానికి దెబ్బలు తగులుతాయిగాని, వెన్ను మీద దెబ్బలు ఎట్లా తగులుతాయి? పోలీసులు తప్పించుకోడానికి ఈ తప్పుడు రిపోర్టు తయారు చేసినట్లు కనబడుతున్నది. దొంగతనం చేసినంత మాత్రాన, డిపార్టుమెంటులో పనిచేసే వారిమీద లేనిపోనివి కల్పించితె, మిగతా ఉద్యోగులు అక్కడ సరిగ్గా వారి విధులు నిర్వర్తించలేరు. నిష్పాక్షికంగా ఆర్.డి.ఒ తోగాని, మరొక అధికారితోగాని ఎంక్వయిరీ చేయించి, వాస్తవాన్ని కనుగొని, పోలీసులది తప్పయితె, అధికంగా వారిని శిక్షించవలెనని కోరుతున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు:—27వ తేదీన రిపోర్టు యిచ్చారు. 29వ తేదీన అరెస్టు చేశాడు. వారిని రాత్రి తీసుకొని పోవడంవల్ల క్రింద పడినాడు. క్రింద పడితె ముఖము మీద దెబ్బలు తగలాలి. వెన్నుమీద ఎట్లా తగిలాయి అనే విషయం అది సత్యం కాదేమోననిపిస్తున్నది. పైగా ఆయన ఇంటిని సోదా చేయగా వెయ్యి రూపాయల విలువచేసే తీగ దొరికింది. అంతకంటే నిర్ధారణ మనకేమి కావలెను. అతను స్వయంగా ఒప్పుకున్నారు కూడా. యూనియన్ ఆఫీసుకు వెళ్లి, అందరితో నమ్మ ఎవరూ ఎమీ కాదించలేదని అన్నారు. ఇపుడు పరిస్థితి ప్రశాంతంగా వుంది; [illegible] అనుమానం వుండవలసిన అవసరము లేదని; సవినయంగా వు[illegible]ము.

Re : FERRY TRAGEDY IN BUCKINGHAM CANAL AT VADDESWARAM NEAR VIJAYAWADA

శ్రీ యస్. టి. రామారావు:—అధ్యక్షా, బకింగ్‌హామ్ కాలువ సీతానగరములో ప్రారంభమయి, మద్రాసుకు వెళ్లుతుంది. గుంటూరు జిల్లా, వడ్డేశ్వరం సమీపంలో చాటడానికి ఒక రేవు ఉంది. పశ్చిమం వైపు వున్న గ్రామంలో వున్న వ్యవసాయ కూలీలు ప్రతిరోజు ఉదయం తూర్పు వైపునవున్న పొలాల్లో పనిచేయడానికి కాలువను దాటి వెళ్ళుతూ వుంటారు. 1-9-88వ ఉదయం 10 గంటలకు చాటడానికి సుమారు 50-60 మంది పశ్చిమవైపు బల్లకట్టు ఎక్కినారు. ఇందులో 15 మంది ఎక్కడానికే పరిమితి వుంది. పరిమితికి మించి ఎక్కడంతో నావికుడు నిరాకరించినా, ఎవరూ దిగలేదు. బల్లకట్టు రెండు వైపులా తాడుకట్టి, ఏవైపు లాగాలో ఆవైపు లాగుతూ వుంటారు. నావికుడు తెడ్డువేస్తూ నడుపుతూ వుంటాడు. బరువు ఎక్కువ అవడంవల్ల, పశ్చిమంవైపు వున్న ప్రాంతం తెగి, అది తూర్పువైపు వెళ్లడం ప్రారంభించింది. దీనితో తికమక చెందిన ప్రయాణికులు గుమిగూడడంతో అది కాలువ మధ్య భాగములో మునిగి పోయింది. కాలువ 80 గజాల వెడల్పు. 20 అడుగులు లోతు వుంది. కాలువ వేగంగా ప్రవహిస్తూ వుంటుంది. నావికుడితోసహా నలుగురు పురుషులు సురక్షితంగా ఒడ్డుకు వచ్చారు; ఈదుకుంటూ. ఇద్దరు బాలికలను స్థానిక విద్యార్థులు రక్షించారు. గట్టుకు చేరుకొన్న ఇద్దరు మహిళలను స్థానిక ఆసుపత్రిలో చేర్చారు. 80 మంది చనిపోయినట్లు భావిస్తున్నారు. 14 మృత దేహాలు దొరికాయి. బలకట్టు అడుగు భాగమున కూరుకొని పోయింది. ఈ బల్లకట్టును బయటకు తీయడానికి పి. డబ్ల్యు. డి. అధికారులు ప్రయత్నిస్తున్నారు. కాలువ ప్రవాహ వేగాన్ని తగ్గించి, కాలువను ముంచివేశారు. శవాలను బయటకు తీయుటకు, ఈతగాళ్లను తూముల వద్ద, లాకుల వద్ద ఉంచడం జరిగింది. అధికారులు సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. చనిపోయిన అర్హులైన వారి బంధువులకు వెయ్యి రూపాయలు, అంత్యక్రియలకు రూ.300లు ఇచ్చే ఏర్పాటు చేశారు. న్యాయవిచారణకు ప్రభుత్వము ఉత్తర్వు చేసింది. చనిపోయిన వారిలో ఎక్కువగా స్త్రీలు, శ్రమజీవులు వున్నట్లు తెలుస్తున్నది. దొరికిన శవాలు 49, ప్రతికి బయటపడిన వాళ్ళు 8, మొత్తం 57 మంది ప్రయాణం చేసినట్లు కనబడుతున్నది.

శ్రీ యస్. జయపాల్ రెడ్డి :—ఇదొక ప్రమాదం అనుకోండి. ఇలాంటి ప్రమాదాలను నివారించడానికి నిబంధనలు ఏమయినా వున్నాయా ? ఆ నిబంధ

నలను కాపాడజానికి యంత్రాంగమేమైనా వుందా ? 15 మంది ఎక్కే పడవ మీద ఇంతమంది ఎక్కువగా ఎక్కినపుడు, వారిని వారించడానికి ప్రభుత్వ యంత్రాంగము ఎందుకు ఏర్పాటు చేయలేదు ? లేనట్లయితే ప్రభుత్వ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

(శ్రీ ఎన్. టి. రామారావు :—వివిధమైన కట్టుదిట్టమైన చర్యలు తీసుకో 10-30 a.m.
వాలో వాటిని ప్రభుత్వము పరిశీలన చేస్తున్నది. వీలుంటే ఆ కాలువ మీద అక్కడే కాలి నడక వంతెన వేస్తే ఇటువంట గండాలు లేకుండా వుంటాయి. చాతలు విరాళాలు యివ్వడానికి వస్తున్నారు. తప్పకుండా ఆ వసతి కల్పించాలని ప్రభుత్వము పరిశీలన చేస్తున్నదని మనవి చేస్తున్నాను.

(శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :—ఇంతవరకు ఎలాంటి నిబంధనలు లేవా ? వుండివుంటే వాడిని పాటించడానికి....

(ఈ సందర్భములో వున్నట్లుండి, లేడీస్ గ్యాలరీ నుండి కరవత్రాలు క్రింద పడడం జరిగింది).

(శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—అధ్యక్షా, ఆ కరవత్రాలను ఎవరు ఎందుకు వేశారో చూడాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :—ఎవరు వేశారో కనుక్కుంటాను.

(శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :—వాటిని పాటించడానికి ప్రభుత్వము ఎలాంటి జాగ్రత్తలు తీసుకొన్నది ?

(శ్రీ ఎన్. టి. రామారావు :—బల్లకట్టు యొక్క కెపాసిటీ 15 మంది ఎక్కాలి దాన్ని పాటించకుండా కూలికి వెళ్ళాలనే ఆతురతతో, దగ్గర దగ్గరగా దానికి మించిన సంఖ్యలో సుమారు 50 పైచిలుకు ఎక్కారు. ఎక్కువ బరువువల్లనే ఈ దుస్సంఘటన జరిగిందని మనవి చేస్తున్నాను. ఎప్పటికప్పుడు ఎవరికి వారు త్వరలో వెళ్ళాలనే తాపత్రయంతో ఎక్కడంవల్ల ఈ దుర్ఘటన జరిగింది.

(శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:—విజయవాడ దగ్గర ఇదొక దుర్ఘటన. ఇటువంటిది జరగకుండా, కాలి నడక వంతెన వేస్తామని అన్నారు. మంచిదే. ఎనమదుర్రు డ్రెయిన్ దగ్గర ఇలాంటిదే పెద్ద ఎక్సిడెంట్ జరిగింది. అనాటి ప్రభుత్వము, వెంటనే కట్టిస్తామని అన్నారు. కాని ఏమీ జరగలేదు. ఈ కాలువ పొడవునా, చాటుటకుగాను, ఎక్కడయితే ప్రజలకు అవసరంగా వుంటుందో, అక్కడక్కడ కాలినడకన పోయేదానికి చిన్న చిన్న బ్రిడ్జిలు కట్టడం చాలా అవసరము. ఎనమదుర్రు డ్రెయిన్ వద్ద కూడా ఇలాంటి బ్రిడ్జినే కట్టవలెనని కోరుతున్నాను. దీనివల్ల ఇటువంటి ప్రమాదాలు అరికట్టవచ్చు. వర్షాకాలంలో నీరు ఎక్కువగా ఉన్న ప్పుడు, తాత్కాలికంగా పైనా, కొంతమంది విజిలెన్స్ వారిని అక్కడ నియమించి ఓవర్ లోడ్ లేకుండా చేయటానికి ఏర్పాట్లు చేయాలి. ఎందుకనగా వానికులపైన, కార్మికులుగాని, పెద్దవారుగాని, వత్తిడి చేస్తూ వుంటారు సహజమే. రెప్యూజ్ చేసినా ఒప్పుకోరు. అందువల్ల విజిలెన్స్ వాళ్ళతో గస్తీ ఏర్పాట్లు చేస్తారా?

(శ్రీ ఎన్. టి. రామారావు:—ఇపుడే మనవి చేశాను. 15 మంది ఎక్కవలసిన దానితో 55 మంది ఎక్కారు; 40గురు చనిపోయారు. ఎవరికి వారు వెళ్ళాలనుకొన్నప్పుడు ఆతురతతో ఇలాంటిది జరుగుతూ వుంటుంది. ఓవర్ లోడ్ లేకపోతే ఇది జరిగేది కాదు. ఏమయినా తగు జాగ్రత్తలు తీసుకుంటానని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(శ్రీ వి. నాగేశ్వరరావు:—ఈ బల్లకట్టు ప్రమాదాలు ప్రతి సంవత్సరము ఎక్కడో ఒకచోట జరుగుతూనే వున్నాయి. ఈ బల్లకట్టు పద్ధతి ఎవుడో ఇక్ష్వాకుల కాలం నాటి పద్ధతి. మనం సైంటిఫిక్ యుగంలో వున్నాము. జరిగిన సంఘటన చూస్తే 14 సంవత్సరాల కాలుడి చేతిలో 55 మంది ప్రాణాలు పెట్టడం జరిగింది. ఈ బల్లకట్టుకు లైసెన్సింగు అథారిటీ ఇరిగేషన్ డిపార్టుమెంటుది. లైసెన్సు యిచ్చేటప్పుడు ఎవరు నడపాలి, ఎంతమంది వుండాలి? నడిపే యోగ్యత వుందా? లేదా? అనేది చూడాలి. ఇందరి జీవితాలను ఆ కాలుడి చేతిలో పెట్టడం కాగాలేదు. ఈ కృష్ణా, గుంటూరు జిల్లాలలో ఇలాంటి సంఘటనలే జరిగాయి. ఎనమదుర్రు డ్రెయిన్ సంఘటన మరొకటి. వందల మంది బలి అవుతున్న ఈ సందర్భములో శాస్త్రి ప్రభుత్వము మెకనైజ్డ్ బోట్స్‌ని తన అధీ

నములో పెట్టుకొని, నడిపే వారికి ట్రెయినింగ్ యిచ్చి, వారిపై అజమాయిషీ చేయడంవల్ల, ఇటువంటి ప్రమాదాలను నివారించవచ్చు. కనుక ఒక బృహత్ పథకాన్ని ఈ విషయంలో ప్రభుత్వము చేపడుతుందా?

శ్రీ ఎన్. టి. రామారావు :— కాలువ వెడల్పు తక్కువగా వుంది. మెకనైజ్డ్ బోట్లకు పోవడానికి రావడానికి కంటిన్యూటీ వుండవలెను. అది లేక పోతే కష్టము. ఏమైనా దానిని ఆలోచన చేయవలసి వుంటుంది. నేనేమీ ఇప్పుడు చెప్పలేను; హామీ యివ్వలేను. యదార్థానికి కొన్ని విషయాలు మనకు కూడా తెలుసు. కొన్నిచోట్ల, కుర్రవాడు బల్లకట్టుకు తాడుకట్టి, భోజనము చేస్తూ వున్నప్పుడు, కొంతమంది వచ్చి, అవసరముకొద్దీ ఎక్కి, వాళ్ళే నడుపుకొని పోయే పరిస్థితులు కూడా ఉన్నాయి. ఇవన్నీ ఆతురతతో జరుగుతూ వుంటాయి. దానివల్ల వచ్చే ప్రమాదం వాళ్ళు గుర్తించడం లేదు. అందువల్లనే జరుగుచున్నాయి. ఇంకా ఏమైనా శ్రద్ధ తీసుకోవలసి వుంటే, ప్రభుత్వ పరంగా, తప్పక తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. పి. రెడ్డయ్య:— ఈ ట్రాజిడీ జరగడం దురదృష్టకరం. లైసెన్సింగ్ అథారిటి లైసెన్సింగ్ యిచ్చేటప్పుడు పడవను తనిఖీచేసి, లైసెన్సును యిస్తారు. ఆ పడవ ఎన్ని సంవత్సరాల ఓల్డు కలిగి వుంది? 16 మంది కెపాసిటీ గల పడవపై, 60 మంది ఎక్కితే మునిగిపోవడం అసందర్భం. అది ఎవరు తయారు చేశారు? కేర్ లెస్‌గా లైసెన్సు ఇస్తున్నారు. పాత పడవలు చాలా వున్నాయి. ఇంజినీర్లను ఇన్స్‌పెక్టు చేయమని చెప్పి పాతవి వుంటే రద్దు చేయిస్తారా?

శ్రీ ఎన్. టి. రామారావు:— ఈ ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకొని ఇటువంటివి జరుగకుండా పరిశీలన జరుపుతామని మనవి చేస్తున్నాను.

కుమారి టి. వెంకటరత్నం:—వడ్డేశ్వరం బల్లకట్టు ప్రమాదం జరగడం, దాని వల్ల చాలామంది చనిపోవడం చాలా విచారకరమైన విషయం. అక్కడ మృతదేహాలను పూర్తిగా తీసివేశారా? లేక ఇంకమా వున్నాయా? వుంటే త్వరలో వాటిని తీసివేసే కార్యక్రమం ప్రభుత్వము చేపడుతుందా? మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం చేస్తే బాగుంటుందని దానిని అమలు చేయాలని

ప్రభుత్వాన్ని కోరుతున్నాను. బల్లకట్టు ప్రయాణం చేయడానికి కట్టుదిట్టమైన చర్యలు ట్యూబ్స్ వగైరా వాటిని ఏర్పాటు చేయడం, ఎక్కువమంది ఎక్కకుండా సెక్యూరిటీ ఏర్పాటు చేయడం ప్రమాదాలను తగ్గిస్తాయి. కాబట్టి అటువంటి చర్యలు తీసుకుంటారా?

శ్రీ ఎన్. టి. రామారావు:—అలాగే చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

POINT OF INFORMATION

re : Printed Pamphlets thrown by a Lady, Smt. N. Arundhati From Ladies Gallery.

మిష్టర్ స్పీకర్:—ఎన్. అరుంధతి అనే ఆవిడ, స్త్రీల గ్యాలరీలోనుండి కరపత్రాలను హౌస్‌లోకి విసిరి వేశారు. ఇది సభా గౌరవానికి విరుద్ధమైనపని. సభా గౌరవాన్ని అతిక్రమించినందుకు గాను, ఆమెను అరెస్టు చేయడం జరిగింది.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి:—ఈ హౌస్ లేచేదాకా ఆమెను అరెస్టు చేస్తే బాగుంటుంది.

(ఇంటరప్షన్స్)

మిష్టర్ స్పీకర్:—ఇది సభా సాంప్రదాయం అంటారా? వెరీ సారీ.

శ్రీమతి ఉమా వెంకట్రామిరెడ్డి:—అధ్యక్షా, ఆమె స్త్రీ. తన ఆవేదనను బయట ఎవరు వినిపించుకున్నట్లు లేదు. ఆమెకు ఏమీ తెలియనట్లుంది. ఇక్కడ అందరికీ తెలియుటకు గాను ఆమె ఇక్కడ వేసినట్లుంది. ఆమెను క్షమించి, మొదటి నేరంగా ఆమెమీద ఎక్కువ చర్య తీసుకోవద్దని, ఆమె బాధ ఏమో తెలుసుకొని ఆమెకు రక్షణ కల్పిస్తారని మనవి చేస్తున్నాను.

10-40 a.m. శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—అధ్యక్షులవారు చెప్పినట్లు యీ సంఘటన యీ సభా గౌరవాన్ని పెంచడానికి తోడ్పడదు. అందుచేత దీనిని పూర్తిగా

ఉపేక్షిస్తే చెడు ఉదాహరణగా ఉంటుంది. మంత్రిగారు యీ సభ అయ్యేవరకూ ఆమెను నిర్బంధంలో ఉంచమన్నారు కాబట్టి ఫరవాలేదు. వారు తప్పు చేసారు కాబట్టి శిక్ష వేస్తున్నాము. కాని వారు యిచ్చిన అర్జీలోని వివరాలు తెలుసుకొని యీ శిక్షద్వారా అయినా ఆమెకు న్యాయం ప్రభుత్వం చేకూర్చాలి.

కుమారి టి. వెంకటరత్నం :—పై నుంచి చేవర్లు సభలో వేసిన కారణంగా సాయంత్రం వరకూ ఆ మహిళకు శిక్ష వేస్తామన్నారు. నిజంగా ఆమెకు ఏమైనా ప్రాణభయం ఉందేమో ముఖ్యమంత్రిగారు వెంటనే తెలుసుకొని తగు చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

(శ్రీ) నల్ల పరెడ్డి (శ్రీనివాసుల్ రెడ్డి :—ఈ సంఘటనను చర్చించడానికి యిది ఫోరమ్ కాదు. ఇక్కడ భిన్న ధోరణులు ప్రకటించకూడదు. ఈ రోజు ఎడ్జరన్ అయ్యేవరకూ ఆమెను ఇంప్రిజన్ చేయడం జాగుంటుంది.

మిష్టర్ స్పీకర్ :—అరుంధతిగారిని మధ్యాహ్నం 1-30 వరకూ ఇంప్రిజన్ చేస్తున్నాము.

(శ్రీ) ఎస్. జైపాల్ రెడ్డి :—ఆమెకు శిక్ష వేసారు. ఇంప్రిజన్ చేసారు. ఆమె మహిళ, తెలిసి చేసినది కాదు. She is an uneducated woman. That is we took a lenient view. Some punishment is necessary, otherwise it would become a bad precedent, but we cannot ignore the contents contained in the pamphlet. Let the Chief Minister give some kind of assurance.

Mr. Speaker :—Not now itself.

(శ్రీ) ఎం. వెంకయ్యనాయుడు :—ఆమె అమాయకురాలు కావచ్చును. ఇలా కరపత్రాలు వేయడంవల్లవల్ల పరిణామాలు ఆమెకు తెలియకపోవచ్చును. ముఖ్యమంత్రిగారు కూడా సానుభూతిగా మహిళ కాబట్టి వదలిపెడదామన్నారు. మనం ఈ విధంగా జరిగిన సంఘటనలు మూడు సార్లు చూసాము. ఇవ్వుడు అయినా స్పీకరుగారు దీనిమీద తీవ్రంగా ఆలోచించి ప్రెస్ వారి ద్వారా యీ విధంగా చేస్తే శిక్ష పడుతుంది అని ప్రచారంచేస్తే తప్ప లేకపోతే రేపు కట్టలుకట్టలు

కరపత్రాలు తెచ్చి నెత్తిన వేస్తారు In the particular case the punishment suggested by the Minister is sufficient and as suggested by Jaipal Reddy the Chief Minister can take a lenient view and get it enquired into and see that justice is done. I request the speaker to give a stern warning particularly to the visitors who come to the Assembly and if they indulge in this short of activity they will be severely be dealt with.

Mr. Speaker :—Certainly I agree with you.

శ్రీ ఎన్. టి. రామారావు :—ఈ సాంప్రదాయం మంచిది కాదు. సభ్యులు సూచించినట్లుగా ఏదైనా అవాంతరం జరగవచ్చు కాబట్టి దీనిని తీవ్రంగా ఖండించాలి. ఈ రోజున మంత్రివర్యులు శ్రీనివాసులురెడ్డిగారు చెప్పినదానితో నేను ఏకీభవిస్తున్నాను. ఎందుకంటే మనం యిటువంటి దుష్కార్యాలను సమర్థించకూడదు. కాని, చూస్తే ఆడబిడ్డ. యదార్థానికి నా దగ్గరకు వస్తే యిటువంటి విషయాలు ఏ విధంగా చేయాలో చూసి విచారణ జరిపిస్తాను. చర్యలు ఏమీ తీసుకోవడంలేదు అనడం హాస్యాస్పదంగా ఉంటుంది. వారికి ఏమైనా యిబ్బంది వుంటే నా గృహానికి వస్తే తగిన చర్యలు తీసుకునే వాడిని. ఏదైనా ఆడబిడ్డగా, సోదరిగా ఆమె చెప్పింది వినడానికి సిద్ధంగా ఉన్నాను. ఇటువంటిది ముందు జరగకుండా ఉండాలని అధ్యక్షులద్వారా సభకు తెలియ జేస్తున్నాను. ఈ వాడు ఆమెను దండించి విడిచిపెట్టాలి. ప్రభుత్వ పరంగా మాకు ఉన్న బాధను కూడా తెలియజేసుకుంటున్నాను.

మిష్టర్ స్పీకర్ :—ఇకముందు ఇటువంటి సంఘటనలు జరిగితే తీవ్రంగా పరిగణిస్తామని ప్రకటిస్తూ ఆమెను పదలుతున్నాము. ఆమెకు వార్నింగు ఇస్తూ పదలి పెడుతున్నాము.

శ్రీ బి. సమ్మయ్య:—మరల ఇటువంటి సంఘటన జరిగినపుడు మేము యీ సంఘటన మీద కాల్ ఎటెంషన్ యిచ్చినపుడు దానికి స్పీకరుగారు అనుమతి యివ్వాలని కోరుతున్నాము.

మిష్టర్ స్పీకర్ :—నోటీసు యివ్వండి చూస్తాను.

MATTERS UNDER RULE 329:

re: Destruction of Idols in Lakshmi Devi temple near Charminar.

శ్రీ ఎన్. టి. రామారావు:—అధ్యక్షా, యిది ఒక దురదృష్టకరమైన సంఘటన. అన్ని కులాలవాళ్ళకి అన్ని మతాలవాళ్ళకి అన్ని తెగల వాళ్ళకి మీ ద్వారా మనవిచేస్తున్నది ఏమిటంటే యిది ఒక డెలికేట్ సమస్య. ఎదో దురదృష్టకరమైన సంఘటన జరిగింది దీని పెద్ద భావంతో సోదర భావంతో పరిశీలించవలసిందిగా హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. లేకపోతే చినుకుగా ఉన్నది పెద్ద వానగా మారడానికి అవకాశం ఉంది. అది శాంతిభద్రతలకు మంచిదికాదు. ఈ విషయంలో చర్చలు జరిపినపుడు మన నిజ్ఞానానికి నిదర్శనంగా ఉండాలని నేను ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తూ నేను చదువుతున్నాను. ఈనాడు యీ పట్టణం ఆరోగ్యవంతంగా, ఆనందకరంగా ఉండాలి అనుకున్నవుడు మనం కులమతాలకు అతీతంగా, వైషమ్యాలకు అతీతంగా పురోగమనం చేయాలి కాబట్టి ఈ విషయాన్ని ఏమీ మనసులో పెట్టుకోరాదని సోదరులకు మరీ మరీ 10-50 a.m. మనవి చేస్తున్నాను. ఇదొక సున్నితమైన సమస్య. కనుక దీనిని సవాలాగా చేసుకుని, కొంచెం ఉదారత్వంగా వ్యవహరించాలని కోరుతూ, జరిగిన సంఘటనను తెలియజేస్తున్నాను. 2-9-83 మధ్యాహ్నం సుమారు గం. 1-20 లకు పంచ మహల్లాలో నివసిస్తున్న 22 సంవత్సరాల వయసు గల సిబతుల్లా కమాండు ఖలీల్ అనబడే సయ్యద్ ఇనయతుల్లా చార్‌మీనార్ ప్రక్కనే ఉన్న లక్ష్మీదేవి గుడిలోకి ప్రవేశించి. ఆ దేవి విగ్రహాన్ని పగులగొట్టి, చావులోవున్న విగ్రహాలను కొంత వరకు ధ్వంసం చేసాడు. ఆ దేవాలయానికి పహారా ఇస్తున్న చార్‌మీనార్ పోలీసులు, నిందితుడిని అక్కడికక్కడే అరెస్టుచేసి, పోలీసు స్టేషనుకు తీసుకు వెళ్లారు. ఈ సంఘటన ఫలితంగా స్థానికులైన హిందువులు కొందరు దేవాలయం మీద దాడి జరిగిందనే వార్తను వ్యాపింపజేశారు పత్తర్‌గట్టి, గుల్జార్ హౌస్‌కు చెందిన కొందరు చార్‌మీనార్ సమీపంలో గుమిగూడి ప్రదర్శన చేసారు. వారు పత్తర్‌గట్టి, గుల్జార్ హౌస్‌లలోని దుకాణాలను మూసివేయించారు కొంత మంది యువకులు లాడ్ బజార్‌లోని దుకాణాలను కూడా మూయించడానికి వెళ్లగా, కొంతమంది వారిని అడ్డుపెట్టారు. ఫలితంగా కొందరకు గాయాలు తగిలాయి. ఈ సంఘటల ఫలితంగా మరెట్టి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు వెంటనే అదుపులోకి తెచ్చి, జాగ్రత్త పడ్డారు. లాడ్‌బజార్‌లోని ఈ సంఘటనకు బాధ్యులైన ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. నగరంలో పరిస్థితి తీవ్రంగా ఉందనే వదంతిని అనవసరంగా వ్యాప్తి చేసారు.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:— పాయింట్ ఆఫ్ ఆర్డరు: ముఖ్యమంత్రిగారు బహుళా సభా సాంప్రదాయాలు తెలియకుండా మతాల పేర్లు చెప్పడం జరిగిందని నేను భావిస్తున్నాను. ఏదైనా మత వర్గాల మధ్య ఉద్రిక్తత ఉన్న వాతావరణంలో 'దేవాలయము, మసీదు, చర్చి అనకుండా ప్లేస్ ఆఫ్ వర్షిప్' అనడం మొదటినుంచి వస్తున్న సంప్రదాయం. ముఖ్యమంత్రిగారు వారికి అది నివేదిక ప్రకారం దేవాలయమనీ, హిందువులనీ అన్నారు. నిజం చెప్పవలసిందే కానీ దానివల్ల ఉద్రిక్తత మరింత పెరిగే ప్రమాదం ఉంది కనుక ఈ సాంప్రదాయాన్ని ముఖ్యమంత్రి గారు దయతో దృష్టిలో ఉంచుకోవాలనికోరుతున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు:—అధ్యక్షా, సభ్యుని సూచనను నేను పరిపూర్ణంగా గమనిస్తానని తమ ద్వారా వారికి మనవి చేస్తున్నాను. అ తరువాత ఆ సంఘటనను కొంత చలార్చడానికి, అక్కడున్న ఉద్రిక్తతను, ఆవేశాలను తగ్గించడానికి నేను ఏ విధంగా ప్రయత్నం చేసానన్నది చెప్పడం నా బాధ్యత, కర్తవ్యం. ఈ సంఘటన జరిగిన వెంటనే, కమిషనర్ ఆఫ్ పోలీస్‌కు జాగ్రత్త వహించమనీ, కట్టుదిట్టాలు చేయమనీ, ఏ విధంగానైనా సరే శాంతి భద్రతలను కాపాడాలనీ నా వరంగా నేను ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. నిన్న సాయంత్రం కొంత మంది యువకులు, అక్కడ పూజా స్థలంలో ఉన్న ఇద్దరు పూజారులు నా దగ్గరకు వచ్చి ఈ సంఘటన గురించి చెప్పారు. వారందరినూ నేను శాంత పరచాను. ఈ ప్రభుత్వం ఏ పరిస్థితులలోనూ ఇటువంటి విధానాన్ని ప్రోత్సహించదని, తగిన కట్టుదిట్టాలు తీసుకుంటుందని, ఏమైనా సహనంతో అందరం ఉండాలనీ, చెప్పి వారిని పంపివేశాను. ఉదయం వచ్చే ముందు నేను ఆ ప్రదేశాన్ని చూసాను. ఇటువంటి సమయంలో ఏ మాత్రం ప్రభుత్వ పరంగా నిర్లక్ష్యం జరగరాదని, వారి మనసులలో ఉన్న భక్తి భావాన్ని మనం కూడా గౌరవించాలనే ఉద్దేశంతో నేను, ఈ పవిత్ర సభకు వచ్చేముందే, ఆ ప్రదేశాన్ని చూసి, నా బాధ్యతను, భక్తి భావాన్ని ప్రదర్శించి, వారందరినూ కూడా శాంతియుతంగా వుండాలని చెప్పి, యిక మీద శాంతి భద్రతలకు భంగం రాని విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని, ఏ రకమైన భయాందోళనలూ ఎవరూ మనసులో పెట్టుకోరాదని నా పరంగా వారికి మనవిచేసాను. కట్టుదిట్టాలు చేయడం జరిగింది. పోలీసు బలగాన్ని పెంచడం జరిగింది. ఇక మీద ఏరకమైన దురదృష్ట సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లూ చేయడం జరిగాయని నేను గౌరవ సభ్యులకు మీ ద్వారా మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :—ఈ విషయం గురించి మాట్లాడకుండా వుంటేనే బాగుంటుందేమో ?

(శ్రీ) ఎ. నరేంద్ర (హిమాయత్‌నగర్) :—ఎందుకు మాట్లాడకూడదు? ముఖ్యమంత్రి గారి సమాధానంతోటే తృప్తి పడాలా ? విషయం ప్రస్తావనకు వచ్చినప్పుడు మాట్లాడే అవకాశం సభ్యులకు వుండదా ?

మిస్టర్ స్పీకర్ :—నా ఉద్దేశం అది కాదు. మాట్లాడకుండా వుంటే మంచిదేమో చూడండి.

(శ్రీ) ఎ. నరేంద్ర :—ఈ సంఘటన వెనకాల ఉన్న ఉద్దేశమేమిటో తెలియాలి కదా ? వెనకాల ఎవరున్నారు ? ఎందుకు జరిగింది అనేది ఆరా తీయనక్కర లేదా ? కేవలం శాంతి భద్రతలను కాపాడతామని హామీ యిస్తే సరిపోతుందా ? ఖలీల్ అనే వ్యక్తి ఏ వర్గానికి చెందిన వాడు ? ఈ రకంగా ఎందుకు చేయవలసి వచ్చింది ? దీని వెనకాల ఉన్న గూడుపుఠాణి ఏమిటి ? ఇవ్వన్నీ తెలియవలసిన అవసరం వుంది. ఇది చాలా శీఘ్రమైన సమస్య. మాట్లాడకుండా ఉంటే బాగుంటుందని మీరు అన్నారు. కానీ ఈ విషయాన్ని గురించి మాట్లాడవలసిన అవసరం వుంది. మత సామరస్యాన్ని కాపాడవలసిన, శాంతి భద్రతలను పరిరక్షించవలసిన బాధ్యత ఈ సభలో ఉన్న వారందరి మీద వుంది. హైదరాబాదు నగరంలో చారిత్రాత్మకమైన చార్‌మినార్ వద్ద అనాది కాలంనుంచి, సుమారు కొన్ని వేల సంవత్సరాల నుంచి అక్కడ పూజా పునస్కారాలు చేసుకుంటూ, భాగ్యలక్ష్మి దేవాలయం అని పెట్టుకున్నారు. చార్‌మినార్ వద్ద వుండే లక్ష్మి హైదరాబాద్ నగరానికే ప్రముఖస్థానం వహిస్తుంది. హైదరాబాదులో లక్ష్మి తాండవ మాడడానికి అదే కారణమనే అంధ విశ్వాసంతో, నమ్మకంతో పూజలు చేయడం జరుగుతోంది. ఈ రకమైన సంఘటన జరగడం అనేది యిది మొట్టమొదటిసారి కాదు. మూడవసారి. ఈ నాడేదో మనం సంతృప్తి పొంది ఏదో అధికారులకు చెప్పాము, ఇక ముందు యిటువంటి సంఘటనలు జరగకుండా చూస్తాము, అందరూ శాంతి భద్రతలను పరిరక్షించాలి అని ముఖ్యమంత్రిగారు హితబోధ చేయడం మంచిదే. అయినప్పటికీ దీనివల్లనే శాంతిభద్రతలు సరిగ్గా ఉంటాయా అనేది నాకు అనుమానం. పూజా మందిరం మీద ఎందుకు దాడులు జరిగాయి ? ఎవరు చేశారు ? ఎందువల్ల ఈ రకమైన

మనస్థత్వాన్ని పెట్టుకున్నారు ? ఈ సంఘటన ఉద్దేశపూర్వకంగా జరిగిందని నేను ఆరోపిస్తున్నాను హైదరాబాదులో కనీవినీ ఎరగని విధంగా గత 8 సంవత్సరాల నుంచీ ఒక వర్గం వారు ఉత్సవాల రూపంతో పెద్ద యెత్తున ఊరేగింపు జరపడం పరిపాటిగా వస్తోంది. దీనిని చూసిన కొంతమంది శాంతిని పరిరక్షించకుండా చేయాలనే దురుద్దేశంతో ఈ సంఘటనకు పాల్పడినారు. 21 వ తేదీన ఊరేగింపు జరగాలి. అది జరగకుండా చేసేందుకు ఈ పూజా మందిరంలో ఈ విధమైన సంఘటన జరిపితే కల్లోలం రేగుతుంది. శాంతి భద్రతలకు భంగం వాటిల్లుతుంది. దానితో ఒక విధమైన హంగామా జరుగుతుంది. తద్వారా కర్ఫ్యూ పెట్టడం. మతకల్లోలాలు జరగడం ప్రారంభమవుతుంది అనే దురుద్దేశంతో చేసారు! ఈ సంఘటన పెనకాల ఉన్న వ్యక్తి నేరుగా పూజా మందిరంలోకి వెళ్ళి అక్కడున్న పాలరాతి విగ్రహాన్ని తోడ్డు మీదకు విసిరేసారు. హైదరాబాదులో రెండవ కంట్రోల్ రూమ్ అనబడే చార్‌మినార్ కంట్రోల్‌రూమ్ ఎదురుగానే ఈ దుర్ఘటన జరిగింది. ఈ రకంగా జరగడం యిది మొదటిసారి కాదు, మూడవసారి. ఎక్కడో కాశ్మీరులో నో యింకొక చోటో ఒక మెట్రుక పోయింది అంటే హైదరాబాదులో తగలబడే పరిస్థితి వచ్చింది. అక్కడ మందిరంలో ఉన్న విగ్రహాన్ని విసిరేస్తే ఏమీ జరగలేదు. ఇది పెంటిమెంట్స్‌తో కూడుకున్న వ్యవహారం. అందరూ సహనం వహించాలని అనడం సబబు కాదు. దానివెనకాల ఉన్న రహస్యాన్ని బైటపెట్టాలి. పత్రికలలో చూసాను, ఆ ఖలీఫ్ పిచ్చివాడని చిత్రీకరించారు. అతడు పిచ్చివాడని ఎవరన్నారు ? ఎందుచేత అతడిని పిచ్చివాడిగా చిత్రీకరిస్తున్నారు ? అతడికి ఉన్న పిచ్చి ఏమిటి ? మత పిచ్చా మామూలు పిచ్చా ? అది మత పిచ్చే అని ఖచ్చితంగా నేను చెబుతున్నాను.

11-00 a.m.

ఇలాంటి మతపిచ్చి వున్నవారిని కంట్రోల్ చేయవలసిన అవసరం వుంది ఏ విధంగా చేయాలనేది గమనించాలి. దీనిని యింతటితో వదలడం కాదు. చార్మినార్ దగ్గర ఎ.సి.పి. గా వున్న వ్యక్తి వోటి దురుసుతనముతో ప్రవర్తించుట వల్ల ఈ సంఘటనలు జరుగుతున్నవి. నిన్న రాత్రి నేను కమీషనరుగారితో మాట్లాడినపుడు వారు కూడ నాతో ఏకీభవించారు. లాడ్ బజారులో దుకాణాలు ఓపెన్ సంఘటనపైన కూడ ముఖ్యమంత్రిగారు సభకు తెలియజేయాలి. లాఠీలతో కొట్టడంవల్ల కొంతమంది తలకు దెబ్బలుతగిలాయి. ఆ పరిస్థితిలో 10 మంది సహాయాన్ని ఆర్డించడం ఎలా వుంటుంది. శక్తిగా కావిస్తున్న విగ్రహాన్ని తీసి పారవేసినప్పటికి అ దరినీ గమ్మున కూర్చొనపెట్టవలసిన అవసరం ఏర్పడింది.

శాంతియుత వాతావరణము నెలకొనివున్న సమయములో ఈ విధమైన పాపానికి పా ్పడిన వ్యక్తికి ఏ విధమైన . శిక్ష వేస్తున్నారు? చర్య తీసుకొంటున్నారు? దీనివెనకవున్న వ్యక్తులను బయటపెట్టవలసిన అవసరం ఎంతైనా వుంది. దీనివెనుక దాగివున్న రహస్యాన్ని బయటపెట్టాలి. వ్యక్తులను తీసుకువచ్చి సభముందు పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఒక అధికార ప్రకటన చేశారు. నరేంద్రగారు స్థానికులు వారికి విస్తృతమైన సమాచారము వుంది. దానిని వారు సభకు అందించారు. తప్పలేదు. సభ తెలుసుకొనవలసిన అవసరం వుంది. వారికి వున్న అవగాహనను మనకు అందించారు. ముఖ్యమంత్రి గారు వారి అధికార ప్రకటనలో మతాల పేర్లు, పూజాస్థలాల పేర్లు పేర్కొన్నారు. వారికి తెలియకనో, లేక వారి అధికారులకు తెలియకనో పొరపాటున చెప్పడం జరిగింది. విషయం సభ తెలుసుకొనవచ్చు. ముఖ్యమంత్రి గారు చెప్పినవన్ని పత్రికలలోకి వెళ్ళకూడా ఏ భాగము పత్రికలలోకి వెళ్ళాలి. ఏ భాగము వెళ్ళకూడదో వివరముగా మీరు పరిశీలించి నిర్ణయించాలని కోరుతున్నాను. మనందరము ఆత్మనిగ్రహముతో అన్ని విషయాలు విని సమగ్రముగా పరిశీలించి నిదానముగా నిర్ణయానికి రావచ్చు కాని మనమనుకొనే విషయాలన్నీ పత్రికలలోవస్తే దాని ప్రభావము వేరే వుంటుంది. ఏదేనా చూస్తే చూసి వన్నీ వ్రాస్తే ప్రజల ఉద్రేకాలను పెంచే సందర్భముగా, వారికే ప్రమాదముగా వున్నపుడు వ్రాయకూడదనే కోడ్ వుంది. అలాంటి కోడ్‌ని శాసనసభలో కూడ పాటిస్తూ వచ్చాము. పాటించవలసిన అవసరం వుంది. ముఖ్యమంత్రిగారి ప్రకటనలో గాని, సభ్యులు చెప్పే మాటలలో గాని మీరు పరిశీలించి అవన్నీ పత్రికలలోవస్తే ఉద్రేకాలు పెరిగే అవకాశం వుంటుందనుకొంటే వాటిని తప్ప మిగతావాటికి మీరు అనుమతి యివ్వాలని సూచిస్తున్నాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:—అధ్యక్షా, ఇది నిజముగా దురదృష్టకర సంఘటన. వివరాలు ముఖ్యమంత్రిగారు, సభ్యులు చెప్పారు. ఇంతకు ముందు మన సభలో వచ్చిన అంగీకారానికి భంగకరముగా వుంటే స్టేట్‌మెంటులో వున్న వాటిని తొలగించడానికి నాకైతే అభ్యంతరం లేదు. ఈ నాడు ఎవరిని అరెస్టు చేశారు? పూర్వాపరాలు వివరముగా ఆరా తీయవలసిన అవసరం వుంది.

Action has to be taken against the culprits and even against this man who is said to be insane and unsound, if he is proved to be not, as has been said. An enquiry should be ordered for the same Then.. పోలీసులందరకు సంబంధం కలిగిస్తుంది. ఎంక్వయిరీకి ఆర్డర్ వేయమనండి. వినాయక చవతి కూడ వస్తోంది. పెద్ద ఎత్తున వినాయక ఉత్సవాలు జరుపుకోవడం ఆచారముగా వస్తోంది దానికి యిబ్బంది కలుగకుండా శాంతి భద్రతలను పరిరక్షించేవిధంగా ఇప్పటినుంచి కావలసిన చర్యలు తీసుకొని వినాయక ఉత్సవాలు సగౌరవముగా, సక్రమ పద్ధతిలో సంతోషపూర్వకముగా జరిగే పద్ధతిలో జరగడానికి ముఖ్య మంత్రి గారు ప్రయత్నం చేయాలి. ఈ విధమైన సామరస్యాన్ని కాపాడడానికి మాపార్టీ తరపున సహకారము వుంటుంది. ఈ విషయంమీద పూర్తి విచారణ చేయిస్తాను అని ముఖ్యమంత్రిగారు ఈ సభకు హామీ యిస్తూ దీనిని ఇంతటితో ముగించాలని కోరుతున్నాను.

(శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (చంద్రాయణ గుట్ట):—అధ్యక్ష, పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్.

మిస్టర్ స్పీకర్:—మీరు సిగ్నేటరీ కాదు. కూర్చోండి.

(శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:—సిగ్నేటరీ కాకపోలువా ఇదివరకు క్లారిఫికేషన్ అడిగేదానికి అవకాశం యిచ్చారు.

(శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:—అవకాశం యిచ్చిన మాట వాస్తవము. కాంట్రోవర్షియల్ యిస్యూస్ వచ్చినపుడు పక్షులంతా సహకరించడం అవసరం.

شری سلطان صلاح الدین اویسی :— مجھے اس پر اعتراض نہیں ہے جس طریقہ سے باتیں کی گئی ہیں وہ غلط ہے۔ اخبارات میں یہ آیا ہے کہ وہ آدمی دیوانہ ہے وہ غلط بات ہے جس طریقہ سے وہ باتیں کر رہے ہیں کیا وہ آدمی دیوانہ نہیں ہے یہ کہکر اس کو سٹیل ہاسپٹل لے جایا گیا۔ پھر یہ خواہ مخواہ یہ بیکار سی بات ہے۔

Sri A. Madan Mohan :—Sir, what he wants to say is that there was no intention behind it and in that case, he may be allowed to tell.

(Inrerruptions) (Bell)

(Sri Amanulla Khan was on his feet for seeking the permssion of the Chair to speak)

Sri Amanulla Khan :— Sir, a point of clarification.....

Mr. Speaker :— You will have to go away. You have no right to ask for clarification. Please resume your seat. I am not allowing you and you are not a signatory.

(శ్రీ ఎ. నరేందర్) :— దీనిపై ఒక గంట చర్చకు అవకాశం ఇవ్వండి. 11-10 a.m.
ఆ విషయం మాట్లాడకూడదంటే ఎలా ? హైదరాబాదులో ఎన్ని అన్యాయాలు జరుగుతున్నాయో చెప్పాలి.

(ఇంటరప్షన్స్)

(శ్రీ అమానుల్లాఖాన్) :— భాగ్యలక్ష్మి మందిరంలో జరిగిన దానిని కూడా మేము కండేమ్ చేస్తున్నాము.

(ఇంటరప్షన్స్)

(శ్రీ అమానుల్లాఖాన్) :— మాకు కూడా మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి.

(ఇంటరప్షన్స్)

Sri A. Madan Mohan :—Sir, the Hon. Member Sri Amanullah Khan would like to go on record that that the incident is being

condemned by his party. He says he is equally concerned with what has happened in Bhagyalakshmi temple.

Mr. Speaker :— He is not a signatory to the notice. How can he talk?

(Sri Amanullah Khan repeated rose to say something)

Mr. Speaker :— I am sorry. It will not from part of the proceedings. Please sit down.

(శ్రీ ఎన్. టి. రామారావు :—అధ్యక్షా, ఇది అతి సున్నితమైన సమస్య అని గౌరవ సభ్యులందరకూ మనవిచేస్తున్నాను. ఇటువంటి ఆవేశాలకు వెళ్ళడం మన అంతస్థుకు భంగకరం అని మనవిచేస్తున్నాను. ఒవేసిగారు గాని, అమానుల్లా ఖాన్‌గారు కాని శాంతి విషయంలో కృషి చేయాలని సవినయంగా మనవి చేస్తున్నాను.

(శ్రీ అమానుల్లాఖాన్ :—మేము కూడా వెళ్ళాము.....

(ఇంటరప్షన్స్)

Mr. Speaker :—No, no. I am sorry. Once again I am telling you....

Sri A. Madan Mohan :—Sir, there should be some sobriety for the Presiding Officer. He says that we have equally condemned and condemning from the floor of the House, we have also gone and responded to the appeal of the Chief Minister.

(శ్రీ ఎన్. టి రామారావు :— ఈ విషయంలో అందరం సహనంతో, ఓర్పుతో క్రమశిక్షణతో వర్తించాలి. ఎక్కడ పోట్లాడుకుని, ఘర్షణ పెంచుకొనే

చానికంటే చార్మినార్ దగ్గర అందరం సోదరభావంతో కూర్చుందాము. అప్పుడు ఎక్కువ బలం వస్తుంది. సోదరా, నరేంద్రా, మనం ఈ విషయంలో పెద్ద బుద్ధితో వ్యవహరిద్దాము.

Sri M. Venkaiah Naidu :—I only want that the Chief Minister should assure the House that the guilty will be booked and trace the source behind this. He should also assure that strict action will be taken to maintain law and order-nothing more or nothing less. Let the Chief Minister give this assurance.

శ్రీ మహమ్మద్ రఫీ ఖాన్ : —అధ్యక్షా, ఇటువంటివి హైదరాబాదు చరిత్రలో క్రొత్తవికావు. 1944 సంవత్సరం నుండి మనం చూస్తున్నాము. కమ్యూనల్ రైట్స్ అనేవి మనం చూస్తూనే వున్నాము. ఎవరు శాంతిభద్రతలను అతిక్రమించినా చర్య తీసుకోవలసివుంది. ముఖ్యమంత్రిగారు నరేంద్రా అని అన్నారు. అలా ఒక వ్యక్తిని పేరు పెట్టి పిలిచి చెప్పడంవల్ల శాంతిభద్రతలు కాపాడబడవు.

శ్రీ ఎన్.టి. రామారావు :—ఈ వార్త తెలిసిన వెంటనే చర్య తీసుకోవడం జరిగింది. ఏ అరాచకాన్ని సహించడం, తుమించడం జరగదు. సోదరభావంతో ఈ సమస్యను పరిష్కరించుకుందాము. అవసరమైతే చార్మినార్ వద్ద నేనే రాత్రింబళ్ళు కూర్చుంటాను. రాష్ట్రీముఖ్యమంత్రిగా శాంతిభద్రతలు కాపాడటం నా ధర్మం. నా బాధ్యతలో ప్రాణం వున్నంతవరకూ ఎలాంటి దుష్కృత్యం జరగకుండా చూస్తాను. ప్రజాప్రతినిధులుగా ఈ రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడవలసిన బాధ్యత మనందరిపై వుంది. ఆ భావనతో మీరంతా ముందుకు రండి. మీతోపాటు నేనూ నడుస్తాను. నా సేవలను పరిపూర్ణంగా మీరంతా ఉపయోగించుకోండి. రేపు 18 వ తేదీ బక్రీద్ పండగ, 21 వ తేదీ వినాయక నిమజ్జనం జరుగుతున్నాయి. వాటిని సక్రమంగా జరపించవలసిన బాధ్యత మనందరిపై వుంది. ప్రభుత్వం వేరు కాదు, మీరు వేరు కాదు, మనమందరం కలిస్తేనే ప్రభుత్వం అయినది. ఈ పవిత్రమైన కర్తవ్యనిర్వహణ భారం మనందరిపై వుంది. అశాంతికి బీజాలు వేసే ఏ శక్తిని అయినా సరే ప్రభుత్వం శీఘ్రంగా దండిస్తుంది. చర్య తీసుకుంటుంది. అందుకు

వెనుకాడదని మనవిచేస్తున్నాను. దోషులను అరెస్టు చేయడం జరిగింది. పరిశీలించడం జరుగుతున్నది. నేరాలలో ఎవరెవరు భాద్యులో, ఎవరెవరు ప్రోత్సహించారో అవన్నీ పరిపూర్ణంగా విచారణ జరిపించి తగు చర్యలు తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

11-20 a.m. శ్రీ ఎ. నరేందర్ :— అధ్యక్షా, ఇంతవరకు చెప్పి వున్నారు, మత సామరస్యాన్ని కాపాడే విషయం అంత తేలిగ్గా సభలో ప్రస్తావన చేస్తూ ఏదో మాటలతో సరిపుచ్చుకుందామనే అభిప్రాయం సభకు వుంటే, దానివల్ల మతసామరస్యం కాపాడబడదనే. విషయాన్ని అర్థం చేసుకొని యీ విషయాన్ని కూలంకుషంగా మాట్లాడుకోవ సిన అవసరం వుంది. ఎందుకంటే, అంసరం శాధ్యులము అంటున్నారు. ముఖ్యమంత్రి గారు నా పేరు తీసుకున్నారు, అసలు నా పేరు తీసుకోవడములో వుద్దేశం ఏమిటి ? వేనే కాదు మిగతా వారు కూడ సభలో వున్నారు. ప్రశాంతంగా యిక్కడ మాట్లాడుకోవాలని గొడవలు పడి లాభం లేదని ముఖ్యమంత్రిగారు సెలవిచ్చారు. ఇక్కడ గొడవ పడడం లేదు, బయట గొడవలు వున్నవి గాబట్టి వాటి పరిస్థితి ఆలోచించి శాంతిని పరిరక్షించడానికి యిక్కడ మాట్లాడుకుంటున్నాము. ఇక్కడ మాట్లాడుతున్నప్పుడు వేరే సభ్యులు ఎవరైతే లేచి నిలబడ్డారో, ఎవరివల్ల అయితే యీ సభలో గలాభా ఏర్పడిందో తమరు గమనించి వుంటారు. ఒక విషయం, నిన్న జరిగినటువంటి సంఘటనపై న్యాయవిచారణ జరిపి దీని వెనుకాల వున్న దోషులను శిక్షిస్తామని ముఖ్యమంత్రి గారు హామీ యివ్వాలి.

మిస్టరు స్పీకరు :— చెప్పారుగదా, విచారణ జరుపుతామన్నారు.

శ్రీ ఎ. నరేందర్ :—ఏమి విచారణ జరుపుతారు ?

మిస్టరు స్పీకరు:— మీకు కావలసిన విచారణ జరుపుతారా ? ఏమి మాటలండి ? యు కెన్ నాట్ డిమాండ్.

శ్రీ ఎ. నరేందర్ :— ఇది చాలా సెంటిమెంట్సుతో కూడిన విషయం. వాస్తవాలు సభ ముందుకు రాలేదు. ఈ విషయాన్ని యింతటితో వదిలివేయడానికి వీల్లు లేదు.

re : Destruction of Idols in Lakshmidevi Temple near Charminar.

మిస్టరు స్పీకరు:— వదిలిపెట్టడానికి వీలు లేదంటే బయట పెట్టుకోండి, యిక్కడ కాదు. ఇది బయటి వ్యవహారం, సాంప్రదాయం కాదు...

(ఇంటరప్షన్)

(శ్రీ ఎ. నరేందర్):— బయట జరుపాలని మీరు ఆదేశం చేస్తున్నారా ?

మిస్టరు స్పీకరు:—నేను చేయడం లేదు, మీరు చేస్తున్నారు...

(శ్రీ ఎ. నరేందర్) :—మీరు ఆ స్థానములో కూర్చుండి బయట జరుపుమని ఆదేశిస్తే...

మిస్టరు స్పీకరు:— నేను అనడం కాదు, మీరు చేస్తున్న పని..

(శ్రీ ఎ. నరేందర్):— మీరు బయట జరుపుకోండి అంటూరా అధ్యక్షా, ఆ స్థానములో కూర్చుని బయట జరుపుకోండి అంటే ఏమిటి ? దాని మీద న్యాయ విచారణ జరిపిస్తామని హామీ యివ్వాలి, దాని వెనుకాల కుట్ర వుంది. యిది చాలా చిన్న విషయం కాదు, దాని వల్ల ఆహుతి అయిపోతున్నారు, దానివల్ల అన్యాయం జరుగుతున్నది. యింత పెద్ద నగరములో శాంతిని పరిరక్షించవలసిన అవసరం వుంది, శాంతిభద్రతలు కాపాడవలసిన అవసరముంది. ఉద్రేకపూర్వికంగా వుపన్యాసాలు యిస్తే సరిపోదు. దానిమీద ముఖ్యమంత్రిగారు సరైన హామీ యివ్వాలి, హామీ యివ్వ లేదు. సభకువారు హామీ యివ్వాలని కోరుతున్నాను.

(శ్రీ సి జంగారెడ్డి:—నేను పొలిటికల్ చేసే మాటలను మాట్లాడను. మీరు అధ్యక్షా, మా నరేంద్రగారివి బయట చేయమన్నారు.

మిస్టరు స్పీకరు:—నేను చేయమనలేదు. యిక్కడ అల్లరిచేయవద్దు అన్నాను.

(శ్రీ సి. జంగారెడ్డి:— మా నరేంద్రగారికి సర్టిఫికేటు యిస్తున్నారు, చాలా సంతోషం— పోలీసువారు యిచ్చే సర్టిఫికేటుతోపాటు — మీ సర్టిఫికేటును దయచేసి విత్‌డ్రా చేసుకోవలసిందిగా మనవిచేస్తున్నాను.

Mr. Speaker:—I am very sorry. You go on speaking.....

I never asked you to do it.....

(Sri T. Jeevan Reddy, Minister for Excise was seen saying something which was no audible)

(ఇంటరప్షన్స్)

Sri S. Jaipal Reddy:— On a point of order, Sir. As I mentioned earlier whether the.....

(Interruptions)

(శ్రీ వసంత నాగేశ్వరరావు:— అధ్యక్షా, దీని మీద చర్చ వద్దు.

Sri A. Madan Mohan:—On innumerable occasions we have been appealing to the good sense of the treasury benches. Now the disease is sperading to the Ministers also. Unfortunately, this is the second or third time that the Minister for Excise is standing up to say, which is not correct. It shall not be allowed. It becomes increasingly difficult for any Member, more so to the Opposition.

Mr. Speaker:—Who is following the procedure ? Nobody is following.

Sri A. Madan Mohan:—Sir, we seek your protection.

Mr. Speaker:— I appeal to the Press not to publish things which are controversial in this aspect. Once again, I am appealing to the Press not to publish....

(శ్రీ సి. జంగారెడ్డి :— నేను వుద్యోగపరిచే విషయాలు చెప్పడం లేదు. పార్టిసిపేటరీగా యిచ్చిన స్టేటుమెంటు పేపర్లలో రావలసిందే. జయపాల్ రెడ్డి గారు యిక్కడ కూర్చుండి యిదేదో వుద్రేకపరుస్తుందంటే కాదు, ఒక వర్గం, రెండవవర్గం అన్నప్పుడు అందరికి తెలుస్తుంది, అది చిదంబర రహస్యం కాదు, బహిరంగ రహస్యం. ఒక వేళ మఖ్యమంత్రిగారు చెప్పిందంతా తప్పు అనుకుంటే you can expunge. But you cannot advise the Press not to publish.

Mr. Speaker :—I know what to do and what not to do.

(శ్రీ) సి. జంగారెడ్డి :—నాట్ టు డు అని అడగడం లేదు. వెస్టెడ్ కాన్సిల్ యాక్టు అని ఒకటి వుంది. ఏది పరిచురించాలో, ఏది పరిచురించకూడదో వారికి తెలుసు. ముఖ్యమంత్రిగారు సభలో స్టేటుమెంటు యిచ్చారు, అది అందరిది.

మిస్టరు స్పీకరు :—కాంట్రవర్షియల్ యిస్యూ వద్దు అన్నాను.

(శ్రీ) సి. జంగారెడ్డి :—ఏది కాంట్రవర్షియల్ యిస్యూ, ఏది కాదు అనేది వారికి తెలుస్తుంది. ముఖ్యమంత్రిగారు చదివి వినిపించింది పేపర్లలో రావలసిందే. దానిలో అన్ పార్లమెంటరీ వుంటే తీసివేయండి. పరిపూర్ణవరంగా యిచ్చిన స్టేటు మెంటును పబ్లిష్ చేయవద్దు అని చెప్పింది వినడం మా 16 ఏండ్ల శాసనసభ్యత్వ ములో యిదే మొదటి సారి. వెస్టెడ్ కాన్సిల్ యాక్టు వుంది. ఏది ప్రచురించాలో ఏది వద్దో వాంకి తెలుసు ఏది పబ్లిసిటీకేపను వుంటుందో వారికి తెలుసు. రోజూ రేప్‌ల గురించి వేస్తే పర్వాలేదా ? డికాయిట్స్ గురించి చెబితే పర్వా లేదా ! ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వుండి ఒక స్టేటుమెంటు యిచ్చిన తరువాత ఆ స్టేటుమెంటు వెస్టెడ్‌లోకి పోవద్దు అనడం మంచిది కాదు.

మిస్టరు స్పీకరు :—నేను అలా అనలేదు.

(శ్రీ) సి. జంగారెడ్డి :—మీరు అనలేదంటే సంతోషం.

(శ్రీ) ఎ. నరేందర్ :—ముఖ్యమంత్రిగారు చాలా ఆవేశపూరితంగా ఆందోళన పడుతూ చెప్పారు. అవసరమైతే చార్మినార్ వద్ద 24 గంటలు వుంటాను అన్నారు. ఈ సభాముఖంగా మనవి చేస్తున్నాను. వారి రెసిడెన్సును ట్విన్ సిటీలో ఏర్పాటు చేస్తే సంతోషించేవారిలో నేను ఒకడిని. అక్కడ వారి రెసిడెన్స్ ఏర్పాటు చేస్తే 24 గంటలు కావలా కాయవలసిన అవసరం లేదు. దానంతటదే మత సామరస్యం కుదురుతుందని నా విశ్వాసం. కాబట్టి ముఖ్యమంత్రిగారి నివాసం చార్మినార్ వద్ద ఏర్పాటు చేయుమని మనవి చేస్తున్నాను.

మిస్టరు స్పీకరు :—ఏమైనా చెబుతారా !

(శ్రీ) ఎన్. టి. రామారావు :—ఏమి చెప్పమంటారు? చార్మినారు వెళ్లడానికి నేను భయపడేవాడిని మాత్రము కాదు. అక్కడ వుండమని గౌరవసభ్యులు కోరితే అక్కడే వుంటాను.

(శ్రీ) ఎ. నరేందర్ :—సంతోషం. అయితే వ్యాయవిచారణ గురించి చెప్పలేదు. ఎవరి ద్వారా విచారణ జరుపుతారు ? అక్కడ ఒక ఎ.సి.పి. వున్నాడు, ఆ ఎ.సి.పి. నోటి దురుసుతనంవల్లనే యిది జరిగింది. కాబట్టి వ్యాయ విచారణ గురించి ఏమి చెప్పలేదు. దానికి సమాధానం రాలేదు.

(శ్రీ) ఎన్. టి. రామారావు :—ఇదివరకే చెప్పాను. ఈ సంఘటన గురించి విచారణ జరిపిస్తానని మనవిచేస్తున్నాను. ఏమి దాచకుండా విచారణ జరుపబడుతుంది.

CALLING ATTENTION MATTERS

re : Absorption of Retrenched Census Employees in the Census Directorate

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. టి. రామారావు) :— జనాభా లెక్కలు పనులు పూర్తి అయిన తర్వాత అందు నిమిత్తం నియమించిన తాత్కాలిక ఉద్యోగులను 1982 జనవరి, ఫిబ్రవరి మాసాల్లో తీసివేశారు. ఈ ఉద్యోగులను మళ్లీ పనిలోకి తీసుకునే విషయాన్ని పరిశీలించవలసినదిగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది. ఈ విషయానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలనీ వయోపరిమితి విషయంలో కూడా సాధ్యమయినంతమటుకు సడలింపు ఇవ్వాలని కేంద్ర హోంమంత్రి 1981 నవంబరు 2 వ తేదీ నాటి తమ లేఖలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వీరి రాయితీలు ఇచ్చే విషయాన్ని పరిశీలించింది. కేంద్ర ప్రభుత్వం సెన్సస్ ఆర్గనైజేషన్ తాలూకు రిట్రెంచ్డ్ ఉద్యోగులకు ఈ క్రింది రాయితీలను మంజూరు చేసింది:

1. రిట్రెంచ్డ్ ఉద్యోగులు తొలుత ఎంప్లాయిమెంటు ఎక్ఛేంజి ద్వారా నియమితులై ఉండినట్లయితే, వారిని మళ్లీ ఎంప్లాయిమెంట్ ఎక్ఛేంజి ద్వారా నియమించుకోవలసిన అవసరం లేదు.

2. ఆ ఉద్యోగులు తొలుత నియామకం అయినపుడు నిర్ణీత వయో పరిమితి కలిగి వున్నట్లయితే, వారికి వయసు విషయంలో రాయితీ ఇవ్వాలి.

వీరికి కేంద్ర ప్రభుత్వము, తమిళనాడు ప్రభుత్వము ఇచ్చిన రాయితీలను దృష్టిలో ఉంచుకుని, మన ప్రభుత్వం కూడా వీరికి ఈ క్రింది రాయితీలను ఇవ్వాలని 1-12-82 తేదీ ప్రధాన పరిపాలన (సర్వీసెస్-ఎ) శాఖ ఆర్టీ నెం. 4769 జి. ఓ. లో ఆదేశాలు జారీ చేసింది.

1. ఆ ఉద్యోగులకు ఆరు మాసాల సర్వీసు ఉన్నట్లయితే ఎంప్లాయిమెంటు ఎక్ఛేంజి ద్వారా ఉద్యోగులకుగాను వారిని 3 వ గ్రూపు క్రింద 3 వ ప్రాధాన్యతా జాబితాలో ఉంచడం జరుగుతుంది.

2. పల్లికు సర్వీసు కమీషను, ఎంప్లాయిమెంటు ఎక్ఛేంజీ ద్వారా నియామకాం కొరకు, వారి వయసును లెక్క కట్టేటప్పుడు మూడేళ్ల కాలాన్ని మినహాయించాలి. అయితే వారు రాష్ట్ర జనాభా లెక్కల శాఖలో (ఆర్గనైజేషన్) కనీసం ఆరునెలల కాలం పాటయినా తాత్కాలికంగా పనిచేసి ఉండాలి.

3. ఆ ఉద్యోగులను నియమించుకునేటప్పుడు రిజర్వేషను నియమాన్ని పాటించాలి.

4. ఆ ఉద్యోగులను నియమించుకొనేటప్పుడు రిజర్వేషను నియమాన్ని పాటించాలి. వయోపరిమితి విషయంలో ఇచ్చిన రాయితీని దృష్టిలో ఉంచుకుని ప్రాధాన్యత ఆధారంగా ఎంప్లాయిమెంటు ఎక్ఛేంజి నుంచిగాని, సర్వీసు

కమీషను వేరు నియామకం ద్వారా గాని అభ్యర్థులను పంపే విషయానికి మాత్రమే ఈ రాయితీలను పరిమితం చేయడం జరిగింది. తమతో సమానంగా లేదా తమకంటే ఎక్కువ అర్హతలున్న నిరుద్యోగులను కాదని, ప్రభుత్వం తప్పనిసరిగా తమకే ఉపాధి కల్పిస్తుందని పై ఉత్తర్వుల వల్ల ఈ ఉద్యోగులు భావించరాదు. ఎందుకంటే పనిలోకి మళ్లీ చేర్చుకోవడమనేది అప్పటికి ఉన్న ఖాళీ ను బట్టి అభ్యర్థుల అర్హతలను బట్టి ఉంటుంది.

శ్రేయో రాజ్యంలో, ప్రభుత్వం కొంత కాలం పనిచేసి రిట్రెంచి అయిన ఉద్యోగుల ప్రయోజనాలతోపాటు రాష్ట్రంలోని నిరుద్యోగులయిన యువకులందరి ప్రయోజనాలను కూడా కాపాడవలసి వుంది గనుక, రిట్రెంచి ఉద్యోగులకిచ్చే రాయితీలు మిగతా నిరుద్యోగ యువత ప్రయోజనాలకు భంగం కలిగించరాదు. జనాభా లెక్కల పనులకు ఉద్యోగులను తాత్కాలిక ప్రాతిపదిక మీద నిర్దిష్టమైన షరుల కోసం నియమించడం జరిగిందనే విషయాన్ని కూడా గుర్తుంచుకోవాలి. ఈ జనాభా లెక్కల పనులు పూర్తిఅయ్యాక వారిని తప్పని సరిగ తీసివేయాల్సి ఉంటుంది. వీరితో సమానంగా అర్హతలున్న వ్యక్తులు ఏళ్ళ తరబడి ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజి వద్ద పడిగాపులు పడుతూ వేచుకొని వుంటే వీరిని కాదని రిట్రెంచి వుద్యోగులను కళ్ళు మూసుకుని మళ్లీ పనిలోకి తీసుకోడానికి వీల్లేదు. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకుని రిట్రెంచి అయిన సెన్సస్ ఉద్యోగులకు కొన్ని రాయితీలను మంజూరుచేస్తూ ప్రభుత్వం 1-12-82 తేదీ ఆర్టీ నెం. 4769 జి.ఓ.లో ఉత్తరువులు జారీ చేసింది.

తామందరిని పనిలోకి తీసుకోవాలని ఈ ఉద్యోగులిచ్చిన విజ్ఞప్తులన్నిటిని ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలించింది. పై కారణాల దృష్ట్యా వీరికి పై జి.ఓ లో మంజూరు చేసిన రాయితీలు చాలినంతగా ఉన్నాయని ప్రభుత్వం భావిస్తున్నది.

(శ్రీ పి. నాగేశ్వరరావు :— గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు తమ 11-30 a. m.
ప్రకటనలో వారికి కొన్ని రాయితీలు ఇచ్చామని అన్నారు. 1-12-1982 ఇచ్చిన జి. ఓను చదివి వినిపించారు. ఆ నాడు హోం మంత్రిగా ఉన్న శ్రీ జైల్‌సింగుగారు 2-11-1981 న ఒక విషయం చెప్పారు. సెన్సెస్‌లో పని చేసిన వారికి తిరిగి ఉద్యోగాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాలకు చెప్పారు. కాని దురదృష్టవశాత్తు 18 మాసాలనుంచి 8 సంవత్సరాలవరకు ఉద్యోగం చేసి

నటువంటి వారు మన రాష్ట్రంలో సుమారు వెయ్యిమంది వరకు ఉన్నారు. వారందరూ ఈ వేళ బజారున పడ్డారు. మీరు జి. ఒ ఇచ్చిన మాట వాస్తవమే. కొంతమంది జిల్లా కలెక్టర్లు తిరిగి చీఫ్ సెక్రటరీకి ఒక ఉత్తరం వ్రాసారు. నల్గొండ జిల్లా కలెక్టరు ఒక ఉత్తరం వ్రాసారు. వీరిని ఎంప్లాయిమెంటు ఎక్సేంజీలవారు ప్సాన్సార్ చేయకపోతే మేము తిరిగి ఏ రకంగా ఉద్యోగాలలోకి తీసుకోవాలి. అందుచేత ఎంప్లాయిమెంటు ఆఫీసర్సుకు నిర్దిష్టమైన ఆదేశాలు ఇవ్వాలని వివిధ జిల్లాలనుంచి కలెక్టర్లు ఉత్తరాలు వ్రాస్తున్నారు దేశ జనాభాను, రాష్ట్ర జనాభాను తుణ్ణంగా లెక్కించడానికి వారికి ఉద్యోగం ఇస్తే చేశారు. ఆ పని అయిన తరువాత ఇప్పుడు వారు బజారులో తిరుగుతున్నారు. వారికి ఉద్యోగాలు ఇవ్వడం మన కనీస ధర్మం. మీరు ఒక జి. ఒ ఇష్యూ చేసారు. అందుచేత ఎంప్లాయిమెంటు ఎక్సేంజీలలో కొంత కోటా ఫిక్సు చేసి 20 పోస్టులు వస్తే కనీసం వాలుగు పోస్టులు అయినా వీరికి ఇచ్చి ఆడుకోవాలని మనవిచేస్తున్నాను. ఆ విధంగా వెంటనే ఎంప్లాయిమెంటు ఎక్సేంజి ఆఫీసర్సుకు తగిన ఆదేశాలు ఇప్పిస్తారా ?

శ్రీ ఎన్. వెంకటరత్నం ;— ఆ జి ఒలో ఒక కండిషను ఉంది. వారిని ప్రయారిటీ లిస్టులో పెట్టాలని ఉంది. ప్రయారిటీ లిస్టు ఏ లో ఎంప్లాయిమెంటు ఎక్సేంజ్ ఆఫీసులో పెట్టాలని వుంది. దానిప్రకారం వారి పేర్లు రావాలి. అది రాలేదు. ఆ విధంగా ఎంప్లాయిమెంటు నుంచి లిస్టు తెప్పించుకొని వారికి ఉద్యోగాలు ఇవ్వాలని అన్నారు. పబ్లిక్ సెక్టారువారికి కూడా ఇనస్ట్రక్షను ఇచ్చారు—ఎంప్లాయిమెంటు ఎక్సేంజీలనుంచి లిస్టులు తెప్పించుకొని ప్రయారిటీలో వారికి ఉద్యోగాలు ఇవ్వాలని. అసలు ఎంప్లాయిమెంటు ఎక్సేంజీలలో ఇంతవరకు ఆ ప్రయారిటీ లిస్టులే తయారు కాలేదు. మమ్ములను ప్రయారిటీ లిస్టులలో ఇన్‌క్లూడ్ చేయండి. దాని ప్రకారం పంపిస్తే కలెక్టర్సు కాని పబ్లిక్ అండర్ టేకింగ్సులో కాని తీసుకుంటారని చెబుతున్నారు. అందుచేత అది చేయండి. అందుచేత ముందు అది దయచేసి చేస్తారా ?

Sri M. Venkaiah Naidu :— I have nothing to add Sir. I only request to see that the G. O. is implemented in true spirit and give necessary directions to the Employment Exchanges.

11-40 a.m.

శ్రీ ఎన్. టి. రామారావు :— గౌరవ సభ్యులు సూచించిన సూచనతో యేకీభవిస్తున్నాను. ప్రయారిటీ లిస్టులో వారిని కూడా చేర్చమని వెంటనే ఆదేశాలు యిస్తామని తమ ద్వారా సభకు మనవి చేస్తున్నాను.

re : Highhandedness and unruly behaviour of Excise officials against Tribals in Yellammagudi Thanda, Pathikonda Taluk, Kurnool district.

శ్రీ టి. జీవనరెడ్డి:—అధ్యక్షా. 1988. జూన్ 14వ తేదీన "ఇండియన్ ఎక్స్‌ప్రెస్" వార్తా పత్రికలో ప్రచురితమైన వార్త ఆధారంగా కర్నూలులోని అబ్కారీ డెప్యూటీ కమీషనరు ఈ విషయమై దర్యాప్తు జరుపవలసిందని అబ్కారీ సూపరింటెండెంటును ఆదేశించారు. సూపరింటెండెంటు, తన ఇద్దరు ఆసిస్టెంటు సూపరింటెండెంట్లతో పాటుగా 1988, జూన్ 16న పత్తికొండ తాలూకాలోని ఎల్లమ్మగుట్ట తాండా గ్రామానికి వెళ్లి విచారణ జరిపారు. ఈ సంఘటన జరిగిన ఎల్లమ్మ గుట్ట తాండా దాదాపు 40 గుడిసెలు గల ఒక కుగ్రామం పూర్తిగా లంబాడా తెగల వారు మాత్రమే ఉంటున్నా గ్రామమది. 6-6-1988న ఉదయం 8 గంటల ప్రాంతంలో దొంగసారాలనికి చెందిన పీపల్లి హెడ్ కానిస్టేబులుతో అబ్కారీ సబ్ ఇన్‌స్పెక్టరు ఆకస్మికంగా సారా కాచే ప్రదేశాలపై దాడి జరిపే నిమిత్తం ఎల్లమ్మ గుట్ట తాండాకు వెళ్లారు. దాడి జరుపుతున్న బృందంలో దాదాపు 16 మంది ఉన్నారు. శ్రీ గోవింద నాయక్ అనే వ్యక్తిని కొట్టినట్లు చెప్పబడింది. ఈ సంఘటనతో ఉద్రిక్తులైన గ్రామస్థులు శ్రీ గోవిందనాయక్‌ను కొట్టకుండ అడ్డుపడ్డారు. ఆ మీదట బృందం అంతా వెనక్కి వెళ్లి మరల అదే రోజున మధ్యాహ్నం 1-00 ప్రాంతంలో వచ్చారు. ఈ సారి ఆ బృందంలో కంటాక్టర్లకు చెందిన ఎక్కువ మంది మనుషులు, యూనిఫారంలో ఉన్న వారు కొద్ది మంది ఉన్నారు. వాళ్లు అప్పుడు తాండాలో ఉన్న వారిని కొట్టినట్లు చెప్పుతున్నారు. అదే కాకుండా ఈ దాడి జరుపుతున్న బృందం, శ్రీ గోవింద నాయక్ బంధువులైనా మగ్గురు లంబాడా స్త్రీలను పట్టుకొని వారిని కూడా కొట్టినట్లు నివేదించడమైనది. ఆ మహిళల పేర్లు శ్రీమతి శంకరమ్మ, శ్రీమతి ఎల్లమ్మ, శ్రీమతి తులసమ్మ. ఆ మహిళలను కొడుతున్న సమయంలో వారి జాకెట్లు చినిగిపోయాయి.

అదనపు జిల్లా మేజిస్ట్రేటు — కర్నూలు జిల్లా కలెక్టరు వ్యక్తిగత సహాయకుడు విచారణ జరిపినపుడు, ఈ మహిళలు వారితోపాటు ఉన్న పురుషులు కూడా ఆడవాని దిగంబరంగా గ్రామంలో త్రిప్పారనే విషయాన్నే పచ్చి అబద్ధంగా పేర్కొన్నారు. 7-6-1988న శ్రీ జాల నాయక్ దాడి జరిపిన బృందంపైన జొన్నగిరి పోలీసు స్టేషనులో ఒక ఫిర్యాదును దాఖలు చేశారు. భారత శిక్షా స్మృతి 34తో పాటు 324 విభాగం క్రింద 7/88 నెం. నేరంగా పోలీసు వారు

ఒక కేసును కూడా రిజిస్టరు చేయడం జరిగింది, కేసును దర్యాప్తు జరుపుతున్నారు. అయినప్పటికి అబ్కారీ సూపరింటెండెంటు విచారణ నివేదిక ఆధారంగా డెప్యూటీ కమిషనరు 22-6-1983న ప్రజా సంక్షేమం దృష్ట్యా పీళ్లి అబ్కారీ స్టేషనుకు చెందిన హెడ్ కానిస్టేబులును సబ్ ఇన్స్పెక్టరును సస్పెన్షనులో ఉంచారు. శాఖపరమైన నియత విచారణ జరిపే నిమిత్తం అబ్కారీ సూపరింటెండెంటును విచారణ అధికారిగా కూడా అయన నియమించారు.

శ్రీ పి. రాంభూపాల్ చౌదరి (కర్నూలు) :— గౌరవనీయులైన మంత్రి గారు చెప్పినట్లుగా అక్కడ లంబాడీ తండాకు సంబంధించిన మగ్గురు స్త్రీలపై ఎఫ్ట్ బ్లోజన్ చించినారన్నారు. కాని అక్కడ చాలా దారుణమైన సంఘటన జరిగింది యాక్చువల్‌గా అది ఒక చిన్న కొండపై ఉన్న గ్రామము. అక్కడికి నేను పర్సనల్‌గా వెళ్లినాను. నేను అక్కడకు వెళ్లి తెలుసుకున్న తర్వాత ముఖ్యంగా తులసమ్మ అనే అన్‌మేరిడ్ గరల్, తిప్పమ్మ అనే ప్రెంగ్నెంట్ వుమెన్‌ను చాలా దారుణంగా యీ అసంబ్లీలో చెప్పడానికి వీలులేని భాషలో పదాలు ఉపయోగించి అవమానించారు. దీనిని బట్టి గౌరవ సభ్యులు అర్థం చేసుకోవచ్చును. అంతేకాకుండా వారిని యిల్లీగల్ కన్‌సైన్‌మెంటు 6 గంటలు పోలీసు స్టేషనులో పెట్టినారు. వారిని పోలీసు స్టేషన్‌లో 6 గంటలు పెట్టిన తర్వాత కనీసం కేసు కూడా రిజిష్టరు చేయలేదు. అంచే వారక్కడ పత్తికొండలో ఉండే ఒక అడ్వకేట్ ద్వారా ఒక రాజీ మార్గంగా కొంత డబ్బు యిచ్చి ఆ కేసు వాపస్ చేయాలని ప్రయత్నం చేశారు. వారి తప్పు ఉండడం వల్లనే ఆ కేసు వాపస్ చేయడానికి వారికి డబ్బులు యిచ్చి మాఫీ చేయడానికి ప్రయత్నం చేశారు. వారిని 6 గంటలు పోలీసు స్టేషన్‌లో నిర్భంధించినప్పుడు వారి మీద మీరెందుకు కేసు బుక్ చేయలేదు. తర్వాత డెప్యూటీ కమిషనరు ఎంక్వయిరికి వేశారన్నారు. కాని ఆదే డిపార్టుమెంటుకు చెందినటువంటి ఒక ఎక్సైజ్ అధికారి మీద డెప్యూటీ కమిషనరు ఎంక్వయిరీ యెంతవరకు పని చేస్తుంది దీనిలో నిజం యెట్లా బయటకు వస్తాయో మంత్రిగారు ఆలోచించాలి.

శ్రీ టి. జీవన్ రెడ్డి :— ఇందులో పి. ఎ. టు కలెక్టరుగారిని ఎంక్వయిరీ చేసి వారి రిపోర్టు సబ్‌మిట్ చేసిన తర్వాత యిందులో వాస్తవంగా కొంత జరిగిందని తెలిసిన వెంటనే అక్కడ సబ్ యిన్స్‌పెక్టరును, హెడ్ కానిస్టేబుల్‌ను

కూడా సస్పెండు చేయడం జరిగింది. ఇది జరిగిన తర్వాత ఆ ట్రెయినీ బాలా నాయక్‌గారు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన వెంటనే అది కూడా క్రైమ్ నంబరు 7188 గా దానిని రిజిష్టరు చేసి అది కూడా యిన్వెస్టిగేషన్‌లో ఉంది. పూర్తి ఎంక్వయిరీ అయిపోయిన తర్వాత నిందితులపై తగు చర్య తీసుకుంటారని మనవిచేస్తున్నాను.

STATEMENT BY THE CHIEF MINISTER

re: Decision taken on the damages due to heavy rains in August, 1983.

శ్రీ ఎన్. టి. రామారావు :— అధ్యక్షా, 1983 ఆగస్టు నెలలో కురిసిన భారీ వర్షాలు, తత్ఫలితంగా వీర్పడిన నష్టాలగురించి యీ ప్రభుత్వం ఈ క్రింది నిర్ణయాలను తీసికొన్నదని గౌరవనీయులయిన సభ్యులకి మనవిచేస్తున్నాను.

1. భారీ వర్షాల వల్ల, వరదల వల్ల పంటలు నష్టపడిన ప్రాంతాలలోను ఆలస్యంగానైనా ఖరీఫ్ పంటను గాని, రబీ పంటను గాని పెంచడానికి అవకాశం లేని ప్రాంతాలలోను, భూమిశిస్తు, బుణాలు మురుగునీటి సెస్సు, ప్రభుత్వానికి రావలసిన యితర బకాయిలను వసూలు చేయడం వాయిదా వేయడం జరిగిందని మనవిచేస్తున్నాను.

2. ఖరీఫ్ బుణాలు చెల్లింపు గురించి ఒత్తిడి చేయకుండా వ్యవసాయ శాఖ రాష్ట్ర సహకార బ్యాంకులద్వారా రబీ తరుణంలో, దెబ్బతిన్న ప్రాంతాల వారికి కొత్త బుణాలు మంజూరు చేయడం అంగీకరించింది.

3. నష్టపడిన ప్రాంతాల వారికి రెండవ పంట తరుణంలో నీటిని అందించ వానికి ప్రాధాన్యతను యివ్వడం గురించి ఒక నిర్ణయం తీసుకున్నది.

4. వరద ప్రభావం వల్ల పాడైపోయి నివాసయోగ్యం కాకుండా వున్న యిండ్ల స్థలాలకు బదులుగా కొత్త యిండ్ల స్థలాలను కేటాయించడం కూడా జరపాలని ఆదేశించి యివ్వడానికి నిర్ణయించుకున్నది.

5. సాధ్యమైనంత వరకు ప్రస్తుతం వున్న కేటాయింపుల పరిధిలో శాశ్వత గృహ నిర్మాణ పథకాలను చేపట్టడం, ఇందు నిమిత్తం భారత ప్రభుత్వానికి

సమర్పించిన విజ్ఞాపన పత్రంలో కోరిన అదనపు ఆర్థిక సహాయం అందేలోగా జిల్లాలకు చేయబోయే కేటాయింపులలో నష్టపోయిన ప్రాంతాలకు యివ్వడం జరుగుతుంది.

ఇంతేగాక ఇంతవరకు విడుదల చేసిన మొత్తం కాక, అదనంగా రూ. 500-00 లక్షల రూపాయలను పునరావాస కార్యక్రమాలకు నష్టపోయిన ప్రభుత్వ ఆస్తుల మరమ్మత్తు పనులను చేపట్టుటకు కూడా కేటాయించడమైనది.

PAPERS LAID ON THE TABLE

Annual Accounts of the A.P.S.R.T.C.

Sri S. Satyanarayana :— Sir, I beg to lay on the Table a copy of the Annual Accounts of the Andhra Pradesh State Road Transport Corporation for 1979–80 and the Audit Report thereon, under section 33 (4) of the Road Transport Corporations Act, 1950.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—గతసారి తమ దృష్టికి తీసుకువచ్చినాను, మరల యివ్వడు 1979–80 ది పెడుతున్నారు. ఇదివరకు మంత్రులు, ముఖ్య మంత్రిగారు లేచెప్పుగా హౌస్ ముందు పెట్టే దానికి ప్రయత్నం చేస్తామని మాటి యిచ్చారు. 1979–80 రిపోర్టు 1988లో పెడితే మేము నోటీసు యిచ్చేది చర్చించేది యేమి ఉంటుంది. అపుడున్న లోపాలు చెప్పే దానికి అవకాశం యెట్లా ఉంటుందో ఈ ప్రభుత్వం ఈ విషయం యెందుకు సీరియస్‌గా తీసుకోవడం లేదో అర్థం కావడం లేదు. దీనికి కొంత రెమిడీ ఉండాలి. తమరయినా ముఖ్యమంత్రిగారయినా చెప్పాలి. 1979 ఆర్. టి. సి. ఎకౌంట్స్ యిప్పుడు 1983 లో ఆడిట్ చేయించి పెడతామంటే ఆడేమిటంటే ఆడిటింగ్ అలస్యం పిరింటింగు అలస్యం యివన్నీ లేకుండా చూసుకోవలసిన బాధ్యత ఆ కార్పొరేషన్ మేనేజ్ చేసే వారి మీద ఉంది. లేదా ఆ కార్పొరేషన్ మేనేజ్ చేస్తున్నటువంటి వారిని మేనేజ్ చేస్తున్నటువంటి గవర్నమెంటు మీద ఉంది. వారి యాక్టు ప్రకారం ఈ హౌస్ ముందు పెట్టడం యేదయితే ఉందో అది చాలా ఖర్చుతో కూడినది 4 సంవత్సరముల తర్వాత దీనికి యెంత ఖర్చు అయి ఉంటుంది ? మనము సంతర్పణమాదిరి చేసినట్లుగా ప్రయత్నం చేస్తే ... I am not finding fault with the Minister. Let him understand the position. ఇక మీదట ముఖ్యమంత్రిగారు, మంత్రులు భవిష్యత్తులో ఈ టార్నిస్‌పోర్టుకు సంబంధించిన

కాకుండా జనరల్ గా అన్నీ ఏ సంవత్సరమునకి ఆ మరుపటి సంవత్సరం సభ ముందు పెట్టే దానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. సత్యనారాయణ :— తప్పకుండా.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు:—సి. ఎం. గారు ఏదో చెప్పబోతున్నారు.

శ్రీ కె. వెంకటేశ్వరరావు:—ఈ రిపోర్టుని కార్పొరేషన్స్ లేదా స్టాట్యూటరీ బోర్డ్స్ పైంలోగా అసెంబ్లీకి అందజేస్తే, హౌస్‌కు చర్చకు వస్తాయనే భయంతోనో లేక వారి సామర్థ్యం లోపంవల్లనో మాకు అర్థం కావడం లేదు. లాస్ట్ పైం నేను మెంబరుగా వున్నపుడు అటువంటిది జరుగాకుండా ఖచ్చితంగా చూచాము. ఈవిధంగా డిలే చేయకూడదని అందరికి జనరల్ ఇన్‌స్ట్రక్షన్స్ యివ్వండి. లేకపోతే హౌస్‌కు రానివ్వకుండానైనా చేయండి. ఈ రిపోర్ట్సుతో మాకు సంబంధము లేదు. దీనిమీద చర్చించుకోవడానికి కూడా వీలు లేదు.

శ్రీ ఎన్. టి. రామారావు:—గౌరవ సభ్యులు చేసిన సూచన చాలా బాగుగా వుంది. 1980-81 ఎకౌంట్స్ ఇవ్వడు పెడితే ఎంత హాస్యాస్పదంగా వుంటుందో ప్రభుత్వము గుర్తించింది. ఈనాడు అవకతకల విధానాన్ని తప్పకుండా సరిచేయడం జరుగుతోందని గౌరవ సభ్యులకు మీద్వారా మనవి చేస్తున్నాను.

Mr. Speaker:—Paper laid on the Table

re: Amendments to the A. P. Motor Vehicles Rules, 1964.

Sri S. Satyanarayana:—Sir, I beg to lay on the Table of the House, copies of the notifications issued in the following G.Os. containing amendments to the Andhra Pradesh Motor Vehicles Rules 1964, under sub-section (3) of section 133 of the Motor Vehicles Act. 1939.

1. G.O. Ms. No. 30, TR & B (Tr. VII) Dept., dt. 9-2.-1983
2. G.O. Ms. No. 91, TR & B (Tr. VII) Dept., dt. 8-3-1983
3. G.O. Ms. No. 100, TR & B (Tr. VII) Dept., dt. 21-3-1983
4. G.O, Ms. No. 101, TR & B (Tr. VII) Dept., dt. 21-3-1983
5. G.O. Ms. No. 123, TR & B (Tr. VII) Dept., dt. 5-4-1983

6. G.O. Ms. No. 147, TR & B (Tr. VII) Dept. , dt. 23-4-1983

7. G.O. Ms. No. 177, TR & B (Tr. VII) Dept. , dt. 17-5-1983

8. G.O. Ms, No. 255, TR & B (Tr. VII) Dept. dt. , 25-5-1983

9. G.O. Ms. No. 354, TR & B (Tr. VII) Dept. dt. 8-7-1983

10. G.O. Ms. No. 356, TR & B (Tr. VII) Dept. , dt. 8-7-1983

Mr. Speaker:—Paper laid.

Presentation of the Report of the Committee of Privileges

Sri A. Bheema Reddy :—Sir, I beg to present the First report of the Committee of Privileges on the matter regarding permission to furnish a certified copy of the Resolution pertaining to the abolition of the Legislative Council of the State of Andhra Pradesh to Chief (B.M.R.), Rajya Sabha and Sri B. Satyanarayana Reddy, member of Parliament (Rajya Sabha).

Mr. Speaker:—The Report presented.

GOVERNMENT BILLS.

The Andhra Pradesh State Handloom Weavers Co-operative Society Limited (Merger of Certain Co-operative Societes) Bill, 1983.

(శ్రీ ఎన్.టి. రామారావు:—1988వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ చేనేత పనివారల సహకార సంఘముల లిమిటెడ్ కొన్ని సహకార (సంఘముల సంలీనం) చిత్తు చట్టమును ప్రవేశపెట్టడానికి అనుమతి కోరుకు ప్రతిపాదిస్తున్నాను.

Mr. Speaker:—Motion moved.

The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh State Handloom Weavers Cooperative Society Limited (Merger of certain Cooperative Societies) Bill, 1983.

(Pause)

The motion was adopted, and the Bill was introduced.

The Andhra Pradesh Cooperative Spinning Mills (Regulation) Bill, 1983.

(శ్రీ ఎన్.టి. రామారావు:— 1988 సంవ్సరపు ఆంధ్రప్రదేశ్ సహకార మూలు మిల్లుల (క్రమబద్దీకరణ) చిత్తు చట్టమును ప్రవేశ పెట్టడానికి అనుమతి కోరకు ప్రతిపాదిస్తున్నాను.

Mr. Speaker :—Motion moved.

The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Cooperative Spinning Mills (Regulation) Bill, 1983."

(Pause)

The Motion was adopted and the Bill was introduced.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1983-84. DEMANDS FOR GRANTS

Power Development
Minor Irrigation
Multi Purpose River Projects
Irrigation

(శ్రీ కె. పాపయ్య (రామన్నపేట):— అధ్యక్షా, ప్రభుత్వము మైనరు ఇరిగేషన్ సెక్టార్‌ను అభివృద్ధి చేయడంలో ఎంతో అశ్రద్ధ చూపుతున్నదని వీరద్వారా మనవి చేస్తున్నాను. వాళ్లు యిచ్చివటువంటి జీ.ఓ. ఇంతవరకు అమలు జరుపలేదు. ఎకరానికి రు 20 లు మెయింటెనెన్స్ క్రింద యిస్తామని చెప్పి ఒక జీ.ఓ యిచ్చి, దాన్ని ఇంతవరకు అమలు చేయలేదు. సర్వేచేసి, మైనర్ ఇరిగేషన్ సోర్సెస్‌ని అభివృద్ధి చేయడానికి నిధులులేక మూలబడిపోతున్నాయి.

నా నియోజక వర్గములో మోత్కూరు తాలూకాలో బృందావన్ మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఒకటుంది. అక్కడ ఐదు చెరువులు నింపవలసిన ప్రోగ్రాం వుంది. అక్కడ ఆ కాలువలు సరిగ్గా వెడల్పు చేయలేదు. ఎందుకు చేయలేదని అధికారులను అడిగితే ఫండ్సు లేవని అంటున్నారు. వెడల్పు చేయక పోవడంవల్ల, కేవలం మోత్కూరు చెరువు మాత్రమే నిండుతున్నది. మిగతా చెరువులు నిండడం లేదు. భీమలింగం ప్రాజెక్టు రామన్నపేట తాలూకాలో వుంది. దాని క్రింద 8 కాలువలు నిండవలసి వుంది. ఫీడరు చానెల్స్ సిల్ట్‌తో నిండి పోయాయి. సిల్ట్‌ని రిమువ్ చేయలేదు. అఫీమునగర్ మెజార్ ప్రాజెక్టు వాటి క్రింద 10–15 చెరువులు నిండే కార్యక్రమం వుంది. ఆ కాలువలకు కూడా లైనింగ్ లేనందున సిల్ట్ తీసివేయనందున చెరువులు నిండడం లేదు. ఈ సంవత్సరం కొంచెము వర్షాలు వచ్చాయి. గత సంవత్సరము పూర్తిగా వర్షాలు లేవు. నా నా నియోజక వర్గంలో 5–6 చెరవులు తెగిపోయాయి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరును అడిగితే కొత్తగా వర్షాలు పడ్డాయి కదా, మెయింటెనెన్స్ ఫండ్సు లేకపోవడం వల్ల, జంగిల్ కటింగ్ చేయలేదని ఉన్నారు. వర్షాకాలంలో గండ్లు పడ్డాయని అన్నారు. ఇకనైనా నీటిపారుదల శాఖామాత్యులు చిన్న నీటిపారుదల మీద కాస్త శ్రద్ధ చూపి, ఎకరానికి రు. 50 లు యిచ్చే జి.ఓ. ను అమలు చేస్తే మైనరు ఇరిగేషన్ సోర్సెస్ అభివృద్ధి చెందుతాయి. ఈ రాష్ట్రములో 27 వేల గ్రామాలున్నాయి. ఇప్పటి వరకు 20 వేల గ్రామాలకు విద్యుత్ను యిచ్చారు. 15 వేల గ్రామాలకు వీధి లైట్లు వేశారు. ఇంకనూ పది వేల గ్రామాలకు వీధి లైట్లు వేయాలి. ప్రభుత్వము బడ్జెటు అలోకేషన్ చేయడంలో గాని, గ్రామాలను విద్యుద్దీకరణ చేయడంలోగాని, నత్తనడక నడుస్తున్నది. 1982–83 సంవత్సరానికి 1471 గ్రామాలు కంప్లీటు చేశారు. 512 హాంలెట్స్‌ను కంప్లీటు చేశారు 58 వేల అగ్రికల్చరల్ పంపుసెట్లను కంప్లీటు చేశారు. ఈ సంవత్సరం వారి టార్గెట్ వెయ్యి గ్రామాలు. ఆ తరువాత హాంలెట్స్ గురించి మాటే లేదు. కేవలము "యాజ్ మచ్ యాజ్ పాజిబుల్" అనే మాట చెప్పారు గత సంవత్సరము 58 వేల పంపుసెట్లకు యిస్తే ఈ సంవత్సరం 45 వేల వ్యవసాయ పంపుసెట్లకు కరెంటు యిస్తామని అన్నారు. దినివల్ల 7 వేల గ్రామాలకు విద్యుత్ ఇస్తారు. 10 వేల గ్రామాలకు వీధి లైట్లు వేస్తారు. హరిజన కాలనీలు కొత్తగా ఏర్పడుతున్నాయి. అందువల్ల ఈ ప్రభుత్వము ఎపుడు పూర్తి చేస్తుంది? గత సంవత్సరములో యిచ్చిన టార్గెట్‌కన్నా, తక్కువ టార్గెట్ చేయడానికి ప్రయత్నిస్తే, వెనుకంజ వేశారని చెప్పక తప్పదు హరిజనులకోసము ప్రత్యేక కార్యక్రమం యిచ్చారు. ఆ ప్రత్యేకమైన కార్యక్రమంలో, అది

కూడా గత సంవత్సరము టార్గెట్ కన్నా తక్కువ టార్గెట్ చూపించారు. ఈ సంవత్సరం రు. 100 లక్షలు యిచ్చారు. గత సంవత్సరం రు. 145 లక్షలు యిచ్చారు. గత సంవత్సరమేమో, 1400 గ్రామాలు కంప్లీటు చేయాలని టార్గెట్ వుంటే, ఒక వెయ్యి గ్రామాలు మాత్రమే విద్యుద్దీకరణ చేస్తామని అన్నారు. మంత్రి గారు ఈ టార్గెట్‌ను పెంచి, గత సంవత్సరము కంటే ముందుకు తీసుకొని పోవాలని అంటున్నాను.

(Mr. Deputy Speaker in the the Chair).

విద్యుచ్ఛక్తి శాఖామాత్యులు ఒక ఎడ్వయిజరీ కమిటీని వేసినారు. ఒక 12-00 noon మంచి కార్యక్రమాన్ని తలపెట్టినారు. అక్కడ ఆ నియోజక వర్గం ఎం.ఎల్.ఎను దానికి చైర్మన్‌గా పెట్టినారు. కాని వారొక లిస్ట్‌ను తయారు చేసినారు. స్కీమ్స్ యిన్ వాల్వ్‌డ్ టార్గెన్స్‌ఫార్మర్, స్కీమ్స్ నాట్ యిన్‌వాల్వ్‌డ్ టార్గెన్స్ ఫార్మర్ అదే విధంగా మైనర్ ఎక్స్‌టెన్షన్ వర్క్స్ అని తర్వాత హరిజన వాడలు కార్యక్రమం అని 3,4 లిస్ట్‌లు తయారు చేసినారు. కాని వారు మైనర్ ఎక్స్‌టెన్షన్ వర్క్ కాక మిగిలిన సర్క్స్ తీసుకోవడం లేదు. మా చైర్మన్ గారు మెటీరియల్ లేదు కనుక తీసుకోవడం లేదని చెప్పినారు. అటువంటప్పుడు యిటువంటి కమిటీని వేసి లాభం యేమిటి? జిల్లాలలో అందరి చైర్మన్‌లను కలిపి ఒక ఆడ్వయిజరీ కమిటీని వేస్తే యెవరికి సంబంధించిన సాధక బాధకాలు వారు ఆ చైర్మన్‌గారికి చెప్పుకుంటామని మనవి చేస్తున్నాను. ఇంకొక సమస్య యేమిటంటే స్పెషల్ గ్యారంటి అని ఒకటి పెట్టినారు. ఇదివరకు ఉన్నటువంటి గ్యారంటీ ప్రకారం పి.ఎస్.పి.కి రూ. 18 లు రెవెన్యూ వసూలు చేస్తే యిప్పుడది స్పెషల్ గ్యారంటీ క్రింద రూ. 49-50లు వసూలు చేస్తున్నారు; యెందుకని అంటే 1980 తర్వాత కాస్ట్ డేటా యెక్కువ అయిందని అన్నారు. కాస్ట్ డాటా యెక్కువ అయితేనేమి మీరేమీ అమ్మడం లేదు. మేము కొనడం లేదు. మీరు సరఫరా చేసే విద్యుచ్ఛక్తి డాటా రేటు అందరికి ఒకటే తీసుకోవాలి. ఈ రేటు యెక్కువ అయిందని చాలామంది రైతులు మొత్తుకుంటున్నారు. కనుక అందరికి ఒకే రేటు ఉంచాలని యీ విధంగా సరిదిద్దాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ వి. వాగేశ్వరరావు:—ఇరిగేషన్ మరియు పవర్ డిమాండ్స్‌ను బలపరుస్తూ తమ ద్వారా యిరువురు మంత్రులకు కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. ఈనాడు మన రాష్ట్రంలో ఉన్నటువంటి పరిస్థితిలో 800 టి.ఎం.సి.

వాటర్ ను వాడుకంటున్నాం యింకా సరప్లస్ వాటర్ ను కూడా వాడుకుంటున్నాము. మొట్టమొదట నేను మనవి చేసేదేమిటంటే క్రీస్తు శకం 2,000 సంవత్సరములు నాటికి మన రాష్ట్ర అవసరాలను బచావత్ తీర్పును దృష్టిలో పెట్టుకొని మన రాష్ట్రంలో ఉన్నటువంటి యీ 800 టి ఎం.సి. వాటర్ కాకుండా అధికంగా వాడుకొనే నీరును మనము వాడుకొనే దానికి మన అవసరాలను తీర్చుకోవడానికి దృష్టిలో పెట్టుకొని పని చేయాలని కోరుతున్నాను. అందువల్లనే యీనాడు కృష్ణా, గోదావరి నదుల మీద అనేకమైన ప్రాజక్టులను కంప్లీట్ చేయడానికి మన ప్రభుత్వం ముందుకు రావాలి. ఈ నాడు పెట్టిన రూ. 210 కోట్లలో అందులో రూ. 60 కోట్లు తమిళనాడు ప్రభుత్వం యిచ్చింది మినహాయిస్తే కేవలం రూ. 160 కోట్లు యీ సంవత్సరం మన ఇరిగేషన్ పద్దుల మీద పెడితే ఈ నాడు మన రాష్ట్ర అవసరాలు ఏ విధంగా తీర్చుకుంటా మనేది ఆలోచించాలి. కనుక రాష్ట్రప్రభుత్వానికి తమద్వారా మనవిచేస్తున్నాను. కృష్ణా గోదావరి నదుల మీద అనేక ప్రాజక్టులు తీసుకురావలసిన అవసరం వుంది. ఈ నాడు గోదావరి నది మీద ఉన్న పోలవరం ప్రాజక్టు అయితేనేమి, అక్కడ ఉన్నటువంటి ఇచ్చంపల్లి ప్రాజక్టు, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ సహకారంతో మూడు రాష్ట్ర ప్రభుత్వాలు ఏ నాడో ఇచ్చంపల్లి మీద పెట్టుకుంటే అటు యిరిగేషన్ కాకుండా హైడ్రో ఎలక్ట్రికల్ పవర్ జనరేషన్ యీ రాష్ట్రానికి వెరిగే అవకాశం వుంది. కనుక మన పోలవరం ప్రాజక్టు, ఇచ్చంపల్లి ప్రాజక్టు అదేవిధంగా గోదావరి మీద అనేక ప్రాజక్టులకు, ఏలేశ్వరం మీద ఉన్నటువంటి ప్రాజక్టుకు మనం కేటాయింపులు చాలా తక్కువ. 1985 నాటికి మన అవసరాలు తీర్చుకోవడానికి నీరు యివ్వాలని ఆలోచన చేస్తే యీ నాడు ఏలేశ్వరం ప్రాజక్టుకు మనము కేటాయించిన నిధులు యెంత? ఇవి సరిపోతాయా? ఈ శకంగా మనము భారీ ప్రాజక్టులన్నిటినీ తెలుగు గంగ ప్రాజక్టుతో పాటు కృష్ణా నది మీద ఉన్నటువంటి నాగార్జునసాగర్ ప్రాజక్టుకు కావలసిన అవసరాలు కాని, గోదావరి నది మీద ప్రాజక్టులు కాని వీటన్నిటినీ త్వరగా నిర్మాణం చేయడానికి తొందరపడకపోతే మన రాష్ట్రానికి వెనుకబడే పరిస్థితి వుంటుంది. కనుక క్రీస్తు శకం 2000 సంవత్సరముల నాటికి బచావత్ తీర్పు యిచ్చిన ప్రకారం మనము వీటిని సద్వినియోగం చేసుకోడానికి సత్వరం మన కార్యక్రమాలకు నిధులను కేటాయించాలని కోరుతున్నాను. ఈ కృష్ణా డెల్టాలో ఉన్నటువంటి యీ నాడు ఉన్న పరిస్థితులలో ఎఫ్యూర్డు వాటర్ సప్లయి చేయాలంటే పులిచింతల దగ్గర బేలన్సింగ్ రిజర్వాయరు కట్టాలి. దానిని గురించి

మీరు గమనించకపోతే ప్రమాదం వుంది. అక్కడున్నటువంటి 5 లక్షల ఎకరములకు ఎస్యూర్డ్ వాటర్ కోసం పులిచింతల వద్ద రిజర్వాయరు కట్టాలి. అదేవిధంగా దీనికి కావలసిన నీరు సప్లయి చేయాలంటే పోలవరం దగ్గర ప్రాజక్టును కట్టిన తర్వాత, గోదావరి నదీ జలాలను పులిచింతలకు మరలించేదానికి బృహత్ పథకాన్ని చేపట్టండని మనవిచేస్తున్నాను. ఇచ్ఛంపల్లి ప్రాజక్టును ఆర్థిక్ చేయవద్దు. అది మూడు రాష్ట్రాలకు సంబంధించిన ప్రాజక్టు. దీనిని మీరు మరచిపోవద్దు. ఈ రకంగా భారీ ప్రాజక్టులను గురించి ఆలోచించండి. మన మధ్యన సమస్యలు అనేకం ఉన్నాయి. ఈ నాడు మైనర్ ఇరిగేషన్ క్రింద కాని మేజర్ ఇరిగేషన్‌కు కాని ఎన్.హెచ్. కెనాల్స్‌కు కాని మెయిన్‌టెనెన్స్ క్రింద యిస్తున్నది యెంత అని అడుగుతున్నాను. మైనరు యిరిగేషన్‌కు క్రింద ఎకరానికి మెయిన్‌టెనెన్సు క్రింద రూ. 8 లు యిస్తున్నారు. అది యెప్పుడో యిఱ్ఱాకుల నాడు నిర్ణయించింది. ఆ రూ. 8 ల చేత యీనాడు అది సాధ్యం అవుతుందా? ఈ నాడు రేట్స్ పెరిగిన దృష్ట్యా మీరు యిచ్చింది మార్చుకోవాలి. మీరు జి.ఓ. యిస్యూ చేశారు మైనర్ యిరిగేషన్ క్రింద పర్ ఏకర్‌కు రూ. 20 లు యివ్వాలని అన్నారు. అట్లాగే మేజరు యిరిగేషన్‌కు రూ. 80 లకు పెంచాలని, అయితే మీరిచ్చిన జి.ఓ. అమలుపరచడం లేదు. కనుక మీరు మెయిన్‌టెనెన్స్ క్రింద యిచ్చింది అమలుపరచాలని కోరుతున్నాను. ఇకపోతే నాగార్జునసాగర్‌కు సంబంధించిన విషయాలు ఉన్నాయి. ఈ నాడు నాగార్జునసాగర్ ప్రాజక్టుకు ప్రపంచ బ్యాంకు ఎయిడ్ యిచ్చింది. ప్రపంచ బ్యాంకు ఎయిడ్ యిచ్చిన వారికి మీరు ఏమలు చేస్తున్నారు. బాగానే ఉంది. నాన్ బాంక్ వర్క్సుకు మీరు ఎలోకేషన్ యేమి యిచ్చినారు? ఈ కైయిలెండ్ ఏరియాలో వున్నటువంటి ఏరియాలో నాన్ బాంక్ యేరియాలు ఉన్నాయి. ఈ నాడు నాగార్జునసాగర్ లెఫ్ట్ కేనాల్ కాని రైట్ కెనాల్ కాని బాంకు సహాయం ఉన్నది కాకుండా నాన్ బాంకు వర్క్సు మీరు కేకవ్ చేయకపోతే ఎలోనేషన్స్ యివ్వకపోతే కైలెండ్ యేరియాలో ఉన్న వాటికి యీ నాడు కూడా అమలు జరగదు. లెఫ్ట్ కేనాల్ క్రింద యీ సంవత్సరం 8 లక్షల ఎకరములు సాగుచేయాలని చెబితే, 4000 ఎకరములు కూడా సాగు కానటువంటి పరిస్థితి యీ నాడు లెఫ్ట్ కెనాల్ క్రింద రైట్ కెనాల్ క్రింద ఉంది. కనుక మీరు యెక్కడయితే కలపలేదో వాటికి నాన్ బేంక్ యేరియాకు ఎలోకేషన్స్ యెక్కువ చేయండి. ఆ విధంగా చేయకపోతే యీ కైయిలెండ్ యేరియాలకు నీరు రావడం లేదు. కైయిలెండ్ యేరియాను మీరు రీఆర్గనైజ్ చేయాలి, ఎలోకేషన్స్ చేయాలి, మార్పు తీసుకొని రావాలి. వారు వేసిన

కమిటీ ఫైలెండ్ యేరియాను రీలొకలైజేషన్ చేయాలని తీర్మానం చేసి ఒక రిపోర్టు యిచ్చింది. ఆ నివేదిక యెక్కడ ఉంది? అది పరిశీలనలో ఉందా? ఆ కమిటీ నివేదికను-మీరు అమలుపరచడానికి ప్రయత్నం చేస్తున్నారా? ఆక్కడు న్నటువంటి బ్రాంచి కెనాల్స్‌ను కాని అక్కడ ఉన్నటువంటి భూములను కాని మార్చాలనేటటువంటి ఆలోచన యీ ప్రభుత్వంలో ఉందా? లోకలైజేషన్ జరగకపోతే చెయిలెండ్ క్రింద భూములు ఉన్నవారు ఆటు నాగార్జునసాగర్ మేజర్ ప్రాజక్టు వస్తుందనే ఆశలు ఉన్న వారికి ఆ నీరు రాక వారి కలలు అన్నీ కలలుగానే మిగిలే పరిస్థితి ఉంది. కనుక వెంటనే రీలోకలైజేషన్ జరగాలని కోరుతున్నాను. ఇకపోతే వెటర్ వాటర్ మేనేజ్‌మెంట్ అన్నది పెట్టినారు. అది అక్కడక్కడ శాంపిల్‌గా పెడుతున్నారు. చెయిలెండ్ యేరియాలో యీ వెటర్ వాటర్ మేనేజ్‌మెంటు అన్నది పెట్టండి. ఇక ఎన్.ఎస్, కెనాల్స్‌లో నందిగామ బ్రాంచి కెనాల్ క్రింద వచ్చేటటువంటి చెరువు మాధవరం ప్రాజక్టు క్రింద 800 క్యూసెక్స్ వాటర్ రావలసి ఉంది. కాని 600 క్యూసెక్స్ వాటర్ మాత్రమే వస్తోంది. అసలు లెఫ్ట్ కెనాల్ క్రింద మీరు తీసుకున్న కార్యక్రమం యేమిటి? మీరు యెన్ని మైళ్లు లైనింగు చేసినారు? చెరువు మాధవరం నుంచి యెన్ని కిలోమీటర్స్ లైనింగు చేశారు? ఇక్కడ సీవేజ్‌ను ఆ నీరులో పోయేటటువంటి దానిని కంట్రోలు చేయకపోతే నాగార్జునసాగర్ నదీ జలాలను చెయిలెండు ఏరియాలో మేము అనుభవించే అవకాశం మాకు కాదుకదా మా పిల్లలకు కూడా వస్తుందా అనే ధర్మ సందేహం వుంది. ఈ నాడు మీరు బేంకు క్రింద 115 మైళ్ళు వరకు లైనింగు చేశారు. అది వేల్పాడు వరకు 200 మైళ్ళు వుంది. దానియొక్క లైనింగు పూర్తి చేయక పోతే ఎన్.ఎస్. కెనాల్ క్రింద పూర్తి కాదు. చెయిలెండ్ ఏరియాలో ఉన్నటువంటి రైతులు యొక్క ఆశలు అడియాశలవు తాయి.

